




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 11 సంచిక : 209 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు శనివారం 5 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 209 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE SAT 5 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada,Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


# పోలవరంపై కేంద్రంతో రాజీపడ్డ చంద్రబాబు

- పోలవరం ఎత్తు 41.15 మీటర్లకే పరిమితం
- ఈ మేరకు జలశక్తిశాఖ వార్షిక నివేదికలో స్పష్టం చేసింది
- దీనిపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నోరుమెదపడటం లేదు
- లోకేష్‌ను భవిష్యత్ సీఎంను చేయడానికి కేంద్రం ముందు సాగిలపడ్డ చంద్రబాబు
- మండిపడ్డ మాజీ మంత్రి అంబటి రాంబాబు
- చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్‌లో షర్మిలమ్మ పావు
- ఎప్పుడు కష్టాల్లో ఉన్న చంద్రబాబుకు కాపాడేందుకు షర్మిలమ్మ యత్నం
- కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కాకుండా.. వైయస్ జగన్ పై కక్షసాధింపు లక్ష్యం
- షర్మిలమ్మ నైతికత ప్రశ్నార్థకం
- గుంటూరు క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి అంబటి రాంబాబు



**పెన్ పవర్ డెస్క్:**లోకేష్‌ను భవిష్యత్ సీఎంగా చేసుకునేం దుకు బీజేపీ అండకోసం పోలవరం ఎత్తుపై కేంద్రంతో చంద్రబాబు రాజీపడ్డారని మాజీ మంత్రి, గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు అంబటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా కేంద్ర జలశక్తిశాఖ విడుదల చేసిన వార్షిక నివేదికలో పోలవరం ఎత్తును 41.15 మీటర్లకే పరిమితం చేస్తున్నామని స్పష్టం చేసినా సీఎం చంద్రబాబు నోరు మెదపడం లేదని అన్నారు. రాష్ట్ర జీవనాడి పోలవరంను తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం చంద్రబాబు తాకట్టు పెడుతున్నారని మండిప డ్డారు. ఇంకా ఆయనేమన్నారంటే...ఎన్డీఏ కూటమి వల్ల రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతోంది. చంద్రబాబు విభజిత ఏపీకి సీఎం అయిన తరువాత విభజన చట్టంలో ప్రత్యేక హోదా ఇస్తామని చెబితే దానికి బదులుగా ప్రత్యేక ప్యాకేజీ అడగటం వల్ల రాష్ట్రం నష్టపోయింది. ప్రత్యేక హోదాను మంటగలిపిన వ్యక్తి చంద్రబాబు. అంతకన్నా మరో ప్రమాదకరమైన నిర్ణయాన్ని చంద్రబాబు తీసుకున్నారు. పోలవరం ప్రాజెక్ట్‌ను సర్వ నాశనం చేసే విధంగా చంద్రబాబు వ్యవహరిస్తున్నారు. పోలవరంకు రెండు లెవల్స్ ఉన్నాయి. మొదటి లెవల్ 41.15 మీటర్లు కాగా, రెండో లెవల్ 45.72 మీటర్లు. ఈ రెండో లెవల్ వరకు రిజర్వాయర్‌లో నీటిని నిలపగలిగితేనే పూర్తిస్థాయి

వివరాలు 2లో..

## ఈ-కేవైసీ నమోదు కాలేదని ధాన్యం కొనుగోళ్లు ఆపేది లేదు



**పెన్ పవర్ డెస్క్:**ధాన్యం కొనుగోళ్లలో ఎక్కడా దళారులకు చోటు లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. తిరుపతి వెంకటగిరి మండలం యాతలూరులో రైతులతో మంత్రి ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "తీసుకున్న ధాన్యానికి 24 గంటల్లోనే నగదు చెల్లిస్తున్నాం. రైతుల నుంచి 36లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. వారి ఖాతాల్లో రూ.8,300 కోట్లు జమ చేశాం. తిరుపతి జిల్లాల్లోనే 74వేల టన్నులు సేకరించాం. ఖరీఫ్‌లోనూ మరో 56 వేల టన్నులు కొనుగోలు చేస్తాం. ఈ-కేవైసీ నమోదు కాలేదని ధాన్యం కొనుగోళ్లు ఆపేది లేదు"అని అన్నారు.

## రాజ్యాంగ విరుద్ధ వక్ఫ్ బిల్లుకు చంద్రబాబు మద్దతిచ్చారు



- మొత్తం ముస్లిం సమాజం దీనిపై రగిలిపోతోంది
- దీని నుంచి దృష్టి మళ్ళించేందుకు చంద్రబాబు తాజా డైవర్షన్ పాలిటిక్స్
- మాజీ మంత్రి మేరుగు నాగార్జున ఆగ్రహం
- వక్ఫ్ బిల్లుపై రాజ్యసభలో వైయస్ఆర్‌సీపీ విప్ జారీ చేయలేదంటూ తప్పుడు ప్రచారం
- పచ్చమూకతో సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విష ప్రచారం
- పార్లమెంట్‌లో వైయస్ఆర్‌సీపీ ఆ బిల్లును ఎలా వ్యతిరేకించిందో దేశం మొత్తం చూసింది
- తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన వైయస్ఆర్‌సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి మేరుగు నాగార్జున

**పెన్ పవర్ డెస్క్:** వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతివ్వడం పై ముస్లిం సమాజం ఆగ్రహంగా ఉందని గ్రహించిన చంద్రబాబు దాని నుంచి దృష్టి మళ్ళించేందుకు తాజాగా డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడు తున్నారని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మేరుగు నాగార్జున మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ

వివరాలు 2లో..

## నూతన మైనింగ్ పాలసీతో సమస్యల పరిష్కారం



**పెన్ పవర్ డెస్క్:** ఏపీలో మైనింగ్ రంగంలో ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మైనింగ్‌లో సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలన్నారు. నూతన పాలసీతో మైనింగ్ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ప్రకాశం జిల్లా గొల్లాపల్లిలో బిల్డింగ్ మెటీరియల్ సెజ్‌లో రవీంద్ర పర్యటించారు. గ్రానైట్ కటింగ్, క్వార్ట్జ్ నుంచి భవన సామగ్రి తయారీ యూనిట్లను పరిశీలించారు. ప్రకాశం జిల్లాలో 1,500కి పైగా మైనింగ్ సంస్థలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఒంగోలు సెజ్‌లో వందకుపైగా

వివరాలు 2లో..

## కాంగ్రెస్ నేతకు గుండెపోటు.. సీపీఆర్ చేసి కాపాడిన ఎమ్మెల్యే

- భద్రాచలంలో గుండెపోటుతో ఆపస్మారక స్థితిలోకి వెళ్లిన కాంగ్రెస్ నేత
- ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సీపీఆర్ చేయడంతో తప్పిన ప్రాణాపాయం
- మంత్రి తుమ్మల నాగేశ్వరావు పర్యటన సందర్భంగా భద్రాచలానికి కాంగ్రెస్ నేతలు

వివరాలు 2లో..



## ఏపీలో 38 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల ప్రకటన

**పెన్ పవర్ డెస్క్:** సీఎం చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరోసారి సంచలన నిర్ణయం తీసుకున్నారు. టీడీపీ , జనసేన , బీజేపీ( కోసం కష్టపడి పని చేసి పదవులు కోసం ఆశలు పెట్టుకున్నవారికి గుడ్ న్యూస్ తెలిపారు. గత ఎన్నికల్లో సీట్లు రాకపోయినా ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపు కోసం చాలా మంది కీలక నేతలు తీవ్రంగా కృషి

వివరాలు 2లో..




## సచివాలయంలో అగ్ని ప్రమాదం... ప్రమాదస్థలాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు

- సచివాలయంలోని రెండో బ్లాక్‌లో అగ్ని ప్రమాదం
- బ్యాటరీలు ఉంచే ప్రాంతంలో చెలరేగిన మంటలు
- ప్రమాదంపై అధికారులను అడిగి తెలుసుకున్న సీఎం




**పెన్ పవర్ డెస్క్:**ఏపీ సచివాలయంలోని రెండో బ్లాక్‌లో శుక్రవారం ఉదయం అగ్నిప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రెండో బ్లాక్‌లో బ్యాటరీలు ఉంచే ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ప్రమాదస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. అయితే, ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని సీఎం చంద్రబాబు నాయుడు పరిశీలించారు. అగ్ని ప్రమాదం ఎలా జరిగిందనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదానికి గల కారణాలను ముఖ్యమంత్రికి సీఎస్ విజయానంద్, డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా, జీఏడీ సెక్రటరీ ముఖేశ్ కుమార్

వివరాలు 2లో..

## ఎమ్మెల్సీగా నాగబాబు తొలి అధికారిక కార్యక్రమం... పోటాపోటీగా నినాదాలు చేసిన టీడీపీ, జనసేన కార్యకర్తలు

- గొల్లప్రోలులో అన్న క్యాంటీన్ ప్రారంభించిన నాగబాబు
- ఫ్లెక్సీలో టీడీపీ నేత వర్మ ఫొటో లేకపోవడంతో టీడీపీ శ్రేణుల రచ్చ
- జై వర్మ, వర్మ నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలు

**పెన్ పవర్ డెస్క్:**జనసేన ఎమ్మెల్సీ నాగబా బు తన తొలి అధికారిక కార్యక్ర మంలో పాల్గొన్నా రు. పిఠాపు రం నియోజక వర్గంలోని గొల్లప్రోలు మండలంలో ఈరోజు ఆయన పర్యటించారు.

వివరాలు 2లో..



## ఏపీ హైకోర్టులో టీటీడీకి రిలీఫ్


- తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో ప్రధాన అర్చకుడిగా ఉన్న శ్రీనివాస దీక్షితులు
- తనను తిరుమల శ్రీవారి ఆలయం ప్రధాన అర్చకుడిగా బదిలీ చేయాలంటూ హైకోర్టులో పిటిషన్
- టీటీడీ పాలనాపరమైన అంశాల్లో జోక్యం చేసుకోలేమన్న హైకోర్టు



వివరాలు 2లో..

## ఫైర్ సేఫ్టీ అలారం ఎందుకు పని చేయలేదో దర్యాప్తు చేస్తున్నాం

- ఏపీ సచివాలయంలో అగ్నిప్రమాదం
- అగ్నిప్రమాదంపై శాఖాపరమైన విచారణ జరుగుతుందన్న అనిత
- అన్ని కోణాల్లో విచారణ జరుగుతుందన్న హోం మంత్రి



**పెన్ పవర్ డెస్క్:**ఏపీ సచివాలయంలోని 2వ బ్లాక్ లో ఈ ఉదయం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఘటన జరిగిన ప్రదేశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు చీఫ్ సెక్రటరీ విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, హోం మంత్రి అనిత, జీఏడీ పొలిటికల్ సెక్రటరీ ముఖేశ్ కుమార్ మీనా ఉన్నారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ...

వివరాలు 2లో..

## చైనా కూడా తగ్గేదే లేదు: అమెరికాపై 34శాతం సుంకాలు



**పెన్ పవర్ డెస్క్:** అమెరికా మొదలుపెట్టిన వాణిజ్య యుద్ధంలో తాము ఏమాత్రం తగ్గేదే లేదని చైనా బలమైన సంకేతాలు పంపింది. తాజాగా వాషింగ్టన్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34శాతం టారిఫ్‌లను విధిస్తున్నట్లు ప్రకటించింది. అమెరికా నుంచి దిగుమతి అయ్యే అన్ని రకాల వస్తువులపై ఇది వర్తిస్తుందని ది స్టేట్ కౌన్సిల్ ఆఫ్ టారిఫ్ కమిషన్ వెల్లడించింది. ఏప్రిల్ 10వ తేదీ ఇది అమల్లోకి రానున్నట్లు చెప్పింది. వాషింగ్టన్ చర్యలు అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలకు విరుద్ధమని ఆరోపించింది. ఏకపక్షంగా ఆర్థిక బెదిరింపులకు పాల్పడుతోందని వెల్లడించింది."చైనాలోని టారిఫ్ చట్టం, కస్టమ్స్ చట్టం, విదేశీ వ్యాపార చట్టం, అంతర్జాతీయ వాణిజ్య నిబంధనల ప్రకారం స్టేట్ కౌన్సిల్ ఆమోదంతో అమెరికా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై ఏప్రిల్ 10 మొదలు అదనపు సుంకాలు విధిస్తున్నాం" అని ది స్టేట్ కౌన్సిల్ ఆఫ్ టారిఫ్ కమిషన్ వెల్లడించింది. ఈ కొత్త నిర్ణయంతో ప్రస్తుతం అమెరికా

వివరాలు 2లో..

ఎడిటర్ వ్యూ

# వక్ఫ్ సవరణలకు మోక్షం

వివాదాస్పద వక్ఫ్ బిల్లుకు పార్లమెంట్ లో ఆమోదం లభించింది. సుధీర్ఘ చర్చలు, వాదనల తర్వాత కేంద్రం ప్రవేశపెట్టిన ఈ బిల్లున బుధవారం దిగువసభ ఆమోదించగా ఎగువ సభ గురువారం ఆమోదించింది. బిల్లుకు అనుకూలంగా 128 మంది, వ్యతిరేకంగా 95 మంది సభ్యులు ఓటేశారు. ప్రతిపక్షాలు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయాయి. రాజ్యసభలో ఈ బిల్లును కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశ పెట్టి చర్చ ప్రారంభించారు. కొందరు విపక్ష ఎంపీలు బిల్లుకు నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి సభకు వచ్చారు. అయితే.. వక్ఫ్ చట్ట సవరణ బిల్లు ముస్లింలకు వ్యతిరేకం కాదని, ఏ ఒక్కరి మత విశ్వాసాలను దెబ్బతీసేలా నిబంధనలు ఈ బిల్లులో లేవని కేంద్ర మంత్రి చెప్పారు.సంక్లిష్టతలను తొలగించి, పారదర్శకత తీసుకురావడమే ప్రభుత్వం ఉద్దేశ్యమని అన్నారు. దీంతో పాటు.. వక్ఫ్ ఆస్తులకు సాంకేతికతను ప్రవేశపెట్టి.. బోర్డు పనితీరు మెరుగుపరుస్తామని చెప్పారు. అసలు ఈ బిల్లుకు, మతానికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు కిరణ్ రిజూజు. 2004లో 4.9 లక్షలుగా ఉన్న వక్ఫ్ ఆస్తులు ఇప్పుడు 8.72 లక్షలకు పెరిగాయని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వాలు నెరవేర్చని లక్ష్యాలను తాము నెరవేర్చడానికే ఈ బిల్లు తీసుకొచ్చామన్నారాయన. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ కూర్పుపై వ్యక్తమవుతున్న అనుమానాలకు కూడా ఆయన సమాధానం ఇచ్చారు. ముస్లిమేతరులు ఎక్కువమంది ఉంటారనే భయం అవసరం లేదని చెప్పారు.వక్ఫ్ చట్ట సవరణ బిల్లు రాజ్యాంగానికి వ్యతిరేకమని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ముస్లింలను లక్ష్యంగా చేసుకొని సమాజంలో మతపరమైన ఉద్రిక్తతలు రెచ్చగొట్టడానికి బీజేపీ ఈ బిల్లు తెచ్చిందని ఆరోపించింది. జేపీసీలో ప్రతిపక్షాలు చేసిన ఏ ఒక్క సిఫార్సును ఈ బిల్లులో ఎందుకు పెట్టలేదని నిలదీసింది కాంగ్రెస్ పార్టీ. ముస్లింలను ద్వితీయశ్రేణి పౌరులుగా మార్చడమే ఈ బిల్లు ఉద్దేశ్యమని ఆరోపించింది. వక్ఫ్ బిల్లు ద్వారా ముస్లింలను విభజించడానికి ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ ఆరోపించింది. దేశంలో నెలకొన్న మతసామరస్యాన్ని దెబ్బతీయవద్దని మల్లిఖార్జున్ ఖర్గే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బిల్లును ఉపసంహరించుకోవాలని కోరారు.వక్ఫ్ బిల్లుపై బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. ఆ తర్వాత అక్కడ కూడా ఆమోదం పొందింది. దీంతో పార్లమెంటు ఉభయ సభలు ఈ బిల్లును ఆమోదించినట్టు అయింది. రాష్ట్రపతి సంతకం కోసం ఈ బిల్లులను ప్రభుత్వం పంపించనుంది.వక్ఫ్ సవరణ బిల్లుపై రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. ముస్లింలను అణగదొక్కడం, వారి వ్యక్తిగత చట్టాలు, ఆస్తి హక్కులను ఆక్రమించుకోవడమే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని ఆరోపించారు. ఈ బిల్లు ముస్లింల హక్కులను కాలరాయడానికి వినియోగిస్తున్న ఆయుధంలా ఉందని మండిపడ్డారు. ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ, దాని మిత్రపక్షాలు రాజ్యాంగంపై దాడి చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే.. ఇప్పుడు ముస్లింలపై జరుగుతున్న దాడి భవిష్యత్‌లో ఇతర వర్గాలపై కూడా జరగొచ్చని అన్నారాయన. వక్ఫ్ ట్రిబ్యునళ్ల నుండి ముస్లిం చట్టంలో నిపుణుడిని తొలగించడం వల్ల వక్ఫ్ సంబంధిత వివాదాల పరిష్కారంపై ప్రభావం పడవచ్చనే ఆందోళన కూడా ఉంది. అలాగే, ఈ బిల్లు కనీసం ఐదు సంవత్సరాలు ఇస్లాంను ఆచరించే వ్యక్తులకు మాత్రమే వక్ఫ్ ఇచ్చేవిధంగా పరిమితం చేస్తుంది. అలాంటి నిబంధన ఎందుకనేది మాత్రం అస్పష్టంగా ఉంది. ఈ విధానం వల్ల ఐదు సంవత్సరాల కంటే తక్కువ కాలం ఇస్లాంను ఆచరించే వ్యక్తులకు.. ఐదు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం ఉన్న వారికి మధ్య వ్యత్యాసాన్ని సృష్టిస్తుందని కొందరు అంటున్నారు.ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 చెప్పే సమానత్వ హక్కును ఉల్లంఘించే అవకాశం వక్ఫ్ బోర్డ్ వద్ద మొత్తం 8.7 లక్షల స్థిర, చరాస్తులు ఉన్నాయి. వీటిలో 9.4 లక్షల ఎకరాల భూమి ఉంది. దీని మొత్తం విలువ రూ.1.2 లక్షల కోట్లు. అంత భారీ ఆస్తులున్న వక్ఫ్ బోర్డ్ విషయంలో ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంది. వక్ఫ్ చట్టానికి సవరణ తీసుకొస్తోంది. ఈ సవరణ విషయంలో ఇప్పుడు వివాదం నెలకొంది. సవరణ బిల్లు పార్లమెంట్ లో పాసయితే వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు వస్తాయి.ప్రస్తుతం అమలులో ఉన్న వక్ఫ్ చట్టాన్ని 1995లో రూపొందించారు. ఆ తర్వాత ఇప్పుడు సవరణ చేపట్టారు. వక్ఫ్ సవరణ బిల్లు -2024 పార్లమెంట్ ముందుకొచ్చింది. సవరణ బిల్లు పాసయితే ముస్లిం సమాజానికి నష్టం జరుగుతుందని ఆయా సంఘాలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నాయి. ప్రతిపక్షాలు కూడా ఈ బిల్లుని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.ఇస్లాం సంప్రదాయం ప్రకారం ముస్లిం సమాజ ప్రయోజనం కోసం చేసే దానాన్ని, ఇచ్చే విరాళాన్ని వక్ఫ్ గా పరిగణిస్తారు. వక్ఫ్ ఆస్తులు భగవంతుడికి చెందుతాయని వారు నమ్ముతారు. ఢిల్లీ సుల్తానులనుంచి వక్ఫ్ సంప్రదాయం మొదలైంది. ఆ తర్వాత దాన్ని కొనసాగిస్తున్నారు. వక్ఫ్ భూముల్ని.. మసీదులు, మదర్సాలు, షాదీమంజిల్ లు, అనాథ ఆశ్రమాలు, శ్మశాన వాటికలకోసం వినియోగిస్తున్నారు. అయితే వక్ఫ్ ఆస్తులు చాలా వరకు అన్యాక్రాంతం అయ్యాయనేది ప్రధాన ఆరోపణ. వక్ఫ్ బోర్డ్ సమర్థంగా వాటిని నిర్వహించలేకపోవడం వల్లే అవి అన్యాక్రాంతం అయ్యాయని ప్రభుత్వం భావిస్తోంది. దీనిపై 2006లో అప్పటి యూపీఏ ప్రభుత్వం సచార్ కమిటీ వేసింది. ఆ కమిటీ నివేదిక ప్రకారం సుమారు 58,889 వక్ఫ్ స్థలాలు ప్రస్తుతం అన్యాక్రాంతంలో ఉన్నాయి. 13వేల ఆస్తులపై కోర్టు కేసులున్నాయి. ఇక 4.35 లక్షల ఆస్తుల గురించి తగిన సమాచారమే లేదు. సో.. ఇంత నష్టం జరుగుతున్నా చూస్తూ ఊరుకోవాలా అనేది ఎన్డీఏ ప్రభుత్వం వేస్తున్న ప్రశ్న. వక్ఫ్ ఆస్తుల్ని పరిరక్షించేందుకు కొత్త చట్టం పనికొస్తుందని అంటున్నారు నేతలు.ప్రస్తుతం దేశవ్యాప్తంగా 30 వక్ఫ్ బోర్డ్ లు ఉన్నాయి. ఆయా రాష్ట్రాల్లోని బోర్డులు వక్ఫ్ ఆస్తులని నిర్వహిస్తుంటాయి. అయితే కొత్త చట్టం అమలులోకి వస్తే బోర్డు సభ్యుల నియామకంలో ప్రభుత్వ పాత్ర గణనీయంగా పెరుగుతుంది. ఇప్పటి వరకు సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ సభ్యులందరూ ముస్లింలు ఉండేవారు. ఇకపై ఇద్దరు ముస్లిమేతరులకు సభ్యత్వం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ సభ్యుల్లో ఇద్దరు ముస్లిం మహిళలు కూడా ఉండాలని ప్రభుత్వం బిల్లులో ప్రతిపాదించింది. ఈ సవరణలను ముస్లిం సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.వక్ఫ్ వివాదాలపై ఇప్పటి వరకు వక్ఫ్ ట్రిబ్యునల్ తీర్పు అంతిమం. కానీ ఇకపై ఆ ట్రిబ్యునల్‌లో జిల్లా జడ్జితో పాటు రాష్ట్ర ప్రభుత్వం నియమించే అధికారి కూడా ఉండాలని బిల్లులో ప్రతిపాదించారు. వక్ఫ్ ట్రిబ్యునల్ తీర్పులను హైకోర్టులో సవాలు చేసే అవకాశం కూడా ఇచ్చారు. కొత్త చట్టంగా అమలులోకి వచ్చాక 6 నెలల లోపు దేశంలోని ప్రతి వక్ఫ్ ఆస్తినీ సెంట్రల్ పోర్టల్ లో విధిగా నమోదు చేయించాలి. ఇక వక్ఫ్ ఆస్తుల విషయంలో జిల్లా కలెక్టర్లకు కూడా అధికారాన్నిస్తోంది కొత్త బిల్లు.వక్ఫ్ బోర్డ్ ఆధీనంలో ఉన్న భూములను సరిగా వినియోగించుకుంటే వాటిపై ప్రతి ఏటా 1.2 లక్షల కోట్ల రూపాయల ఆదాయం వస్తుందనేది సచార్ కమిటీ నివేదిక చెబుతోంది. కానీ ప్రస్తుతం కేవలం ఏడాదికి 200 కోట్ల రూపాయలు మాత్రమే ఆదాయం వస్తోందట. తాజా సవరణ వల్ల ముస్లిం సమాజానికి భారీ నష్టం తప్పదని విశ్లేషకులు అంటున్నారు. అందుకే, ప్రతిపక్షలు తమ వాదనను బలంగా వినిపిస్తున్నాయి. జాతీయస్థాయిలో అన్ని పార్టీలకు షాక్ ఇచ్చింది తెలుగుదేశం. వక్ఫ్ బిల్లు సవరణ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా ఓటు వేసింది టిడిపి. మరోవైపు జెడియు సైతం తెలుగుదేశం పార్టీకి జత కలిసింది. కాంగ్రెస్ తో పాటు ఇండియా కూటమి ఆ రెండు పార్టీలపై పెంచిన ఒత్తిడి పనిచేయలేదు. పైగా తాము చేసిన పనికి సమర్థించుకున్నాయి ఆ రెండు పార్టీలు. ఈ బిల్లు సవరణ అనేది ముస్లింలకు ప్రయోజనమే తప్ప.. నష్టం కాదని కూడా వాదించాయి. దీంతో ముస్లిం ల్లో ఈ రెండు పార్టీలను దోషిగా నిలబెట్టాలన్న ప్రయత్నం విఫలమైనట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పైగా తాము ముస్లింలకు ప్రయోజనం చేకూర్చామే తప్ప.. నష్టపరచలేదని వారు రెండు పార్టీల ఎంపీలు లోక్సభ వేదికగా ప్రకటించారు. ఒక విధంగా చెప్పాలంటే ఈ అంశం ద్వారా ఎన్డీఏ కూటమిలో చీలికలు తేవాలన్న ప్రయత్నాలకు బాగానే చెక్ చెప్పాయి తెలుగుదేశం, జెడియు.

# పోలవరంపై కేంద్రంతో రాజీపడ్డ చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి

సామర్థ్యతో ప్రాజెక్ట్ ను వినియోగించుకునే అవకాశం ఉంటుంది. కృష్ణాడెల్టాకు కావాల్సిన 80 టీఎంసీలు, గోదావరి డెల్టా స్థిరీకరణ, విశాఖపట్నంలోని పారిశ్రామిక అవసరాలకు నీటిని, ఉత్తరాంధ్రకు తాగునీటిని అందించాలంటే ఖచ్చితంగా పోలవరం ఎత్తు 45.72 మీటర్లు ఉండాల్సిందే. అప్పుడే రిజర్వాయర్‌లో 194.6 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఏర్పడుతుంది.

**జలశక్తి వార్షిక నివేదికపై స్పందించండి**

తాజాగా 41.15 మీటర్లకే ప్రాజెక్ట్ ఎత్తును పరిమితం చేస్తూ, దానికి మాత్రమే నిధులు ఇస్తామని కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ తన వార్షిక నివేదికలో స్పష్టం చేసింది. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం అంగీకారం తెలిపారు. దీనికి గానూ రూ.12,157.53 కోట్లు ఇచ్చి ప్రాజెక్ట్ బాధ్యత నుంచి తప్పుకుంటున్నామని జలశక్తి శాఖ పేర్కొంది. ఇది తప్పని రాష్ట్రప్రభుత్వం చెప్పగలదా? తెలుగుదేశంకు వంతపాడే ఈనాడు, ఆంధ్రజ్యోతి దీనిని ఖండిస్తూ కథనం రాయగలవా? ప్రాజెక్ట్‌ను 45.72 మీటర్లకు ప్రాజెక్ట్ నిర్మాణం చేయాలంటే దానికి ఇంకా రూ.25వేల కోట్లు కేంద్రం ఇవ్వాల్సి ఉంది. దీనిని ఇవ్వడం కుదరదని కేంద్రప్రభుత్వం చేతులెత్తేస్తే, సీఎం చంద్రబాబు దానికి అంగీకరించారు. పోలవరం పోయినా ఫరవాలేదు, ఆయనకు ఉన్న సొంత ప్రయోజనాలే ముఖ్యం. ఇది ఇలా ఉంటే కొత్తగా బనకచర్ల, గేమ్‌ఛేంజర్ అంటూ మరో కొత్త డ్రామాకు చంద్రబాబు తెరతీశారు. గోదావరిడెల్టా స్థిరీకరణకు కూడా నీరు అందించలేని స్థితికి పోలవరం ప్రాజెక్ట్‌ను తీసుకువస్తున్నారు. దీనిమీద గతంలోనే చాలాసార్లు మా ఆందోళనలను వెల్లడించాం. పోలవరం ఎత్తును తగ్గించేస్తున్నారంటే, లేదు తరువాత దీనిని మేం పూర్తి చేస్తామని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి రామానాయుడు సమర్థించుకుంటున్నారు. రాష్ట్రం కాదు నిధులు ఇచ్చే కేంద్రంతో ఈ మాట చెప్పించాలని డిమాండ్ చేస్తే వారి నుంచి ఎటువంటి సమాధానం లేదు. చాలా దుర్మార్గమైన విధానాలకు పాల్పడుతున్నారు. ముగ్గురు కేంద్రమంత్రులు ఉండి కూడా రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే కనీసం మాట్లాడటం లేదు. పోలవరం ప్రాజెక్ట్‌కు వెన్నుపోటు పొడుస్తున్నారు. పోలవరం అనేది స్వర్గీయ వైయస్ రాజశేఖరరెడ్డి గారి కల. ఈ రాష్ట్ర ప్రజల జీవనాడి. కేవలం 115.44 టీఎంసీలకు పరిమితమయ్యే పరిస్థితిని తీసుకువస్తున్నారు. దీనిపై పవన్ కళ్యాణ్ నోరు విప్పాలి.

**డైవర్షన్ పాలిటిక్స్‌లో షర్మిలమ్మదే సింహభాగం**

చంద్రబాబు ఎప్పుడు ఇబ్బందుల్లో ఉన్నా డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతుంటారు. వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ రాజ్యసభలో వైయస్‌ఆర్‌సీపీ విప్ జారీ చేసింది. ముస్లింలకు అండగా ఉంటామనే మా నిర్ణయాన్ని పార్లమెంట్ సాక్షిగా గట్టిగా వినిపించాం. అదే క్రమంలో తెలుగుదేశం ముస్లింలకు అన్యాయం జరిగేలా రాజ్యాంగ విరుద్దంగా చేసిన వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు పలికి మైనార్టీల ఆగ్రహానికి గురయ్యింది. దీని నుంచి ప్రజల దృష్టిని మళ్ళించడానికి చంద్రబాబు తన రాజకీయ కుతంత్రాన్ని అమలు చేస్తున్నారు. చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్‌లో షర్మిలమ్మ సింహభాగంను పోషిస్తున్నారు. మొన్న వరదల విషయంలో కూడా చంద్రబాబును కాపాడటానికి షర్మిలమ్మను డైవర్షన్ పాలిటిక్స్ కింద ప్రయోగించారు.

**చంద్రబాబు చేతుల్లో కీలుబొమ్మ**

రాజకీయంగా వైయస్ జగన్ గారితో పోటీ పడాల్సిన అవసరం షర్మిలమ్మకు లేదు. వైయస్‌ఆర్ మరణం తరువాత కాంగ్రెస్, చంద్రబాబులు కలిసి చేసిన దుర్మార్గమైన రాజకీయాల వల్ల వైయస్ జగన్ పదహారు నెలల పాటు జైలులో ఉండాల్సి వచ్చింది. అలాంటి కాంగ్రెస్‌తో షర్మిలమ్మ చేతులు కలిపారు. తొలుత తెలంగాణలో సొంత పార్టీ పెట్టి, తరువాత కాంగ్రెస్‌లో చేరి, అక్కడి నుంచి ఏపీకి వచ్చి వైయస్ జగన్ పై యుద్దం ప్రకటిస్తున్నారు. మీకు ఆస్తుల తగాదా ఉందా? రాజకీయ తగాదా ఉందా? లేదా రాజకీయంగా చంద్రబాబుకు సహాయం చేయాలనే కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నారా? చంద్రబాబు చేతుల్లో కీలుబొమ్మలా మారారు. డైవర్షన్ పాలిటిక్స్ చేయాలనుకున్నప్పుడల్లా షర్మిలమ్మ వచ్చి మాట్లాడుతున్నారు. లడ్డూ వ్యవహారం సీరియస్ గా ఉన్నప్పుడు షర్మిలమ్మ వచ్చి వేరే అంశాలతో విషయాన్ని డైవర్ట్ చేశారు. ఆస్తి తగాదాలు ఉంటే కోర్ట్‌లో తేల్చుకోవాలి. ఎప్పుడైనా మీకు కంపెనీలో వాటాలు ఉన్నట్లు మీరు చూశారా? వివాహం జరిగి పాతికేళ్ళ కిందట వెళ్లిపోయిన చెల్లెలుకు వాటాలు ఇస్తారా? చంద్రబాబుకు కూడా ఇద్దరు చెల్లెల్లు ఉన్నారు. హెరిటేజ్‌లో వారికి వాటా ఇస్తారా? వైయస్‌ఆర్ మరణం తరువాత వైయస్ జగన్‌కు చెందిన అన్ని ఆస్తులపైనా కేసులుండి అటాచ్ చేశారు. ఆ కేసులు తేలకుండానే నాకు ఆస్తిలో వాటాలు ఇవ్వాలని ఎలా అడుగుతున్నారు? అన్నకు ఇష్టం అయితే, ప్రేమ ఉంటే వాటా ఇస్తారే తప్ప హక్కుగా మీకు వాటాలు ఎలా ఇస్తారు? ఇప్పటికే కోర్ట్‌కు వెళ్ళారు. అక్కడ తేల్చుకోవాలే తప్ప వ్యక్తిగత కక్షతో చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్‌కు పావుగా ఉపయోగపడటం దురదృష్టకరం. షర్మిలమ్మ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా వ్యవహరించాలే తప్ప, వైయస్ జగన్ గారిని వేధించడమే లక్ష్యంగా పనిచేయడం సరికాదు. ఎన్నికల సమయంలో వైయస్ జగన్ గారికి దెబ్బ తగిలితే దానిపైన కూడా షర్మిలమ్మ చేసిన వ్యాఖ్యానాలు అందరినీ బాధించాయి. షర్మిలమ్మ నైతికతను ప్రశ్ని స్తున్నాం. వైయస్‌ఆర్ మరణం తరువాత కాంగ్రెస్‌పార్టీ వ్యవహరించిన తీరు, వైయస్ జగన్‌ను పదహారు మాసాలు జైలుపాలు చేసిన కక్షసాధింపులు చూసి కూడా ఆ పార్టీలో ఎలా చేరారు? ఇదేనా మీ చిత్తశుద్ధి?

# రాజ్యాంగ విరుద్ధ వక్ఫ్ బిల్లుకు చంద్రబాబు మద్దతిచ్చారు

- మొదటి పేజీ తరువాయి

రాజ్యసభలో వైయస్‌ఆర్‌సీపీ వక్ఫ్ సవరణ బిల్లు సందర్భంగా విప్ జారీ చేయలేదంటూ చంద్రబాబు తన పచ్చమూకతో సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారానికి తెగబడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన నాటి నుంచి నిన్నటి అప్పులు, నేటి వక్ఫ్ సవరణ బిల్లు వరకు చంద్రబాబు అబద్దాలకు అంతు లేకుండా పోతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఆయన ఇంకా ఏమన్నారంటే...**

టీడీపీ అధినేత చంద్రబాబు తాజాగా మరోసారి మైనార్టీలకు వెన్నుపోటు పొడిచారు. ఎన్నికల్లో వారిని ఓటు బ్యాంకుగా వాడుకున్నారు. మైనార్టీలకు నష్టం జరిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించను అని ఎన్నికల సమయంలో ఘంటాపథంగా చెప్పారు. తాజాగా వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు పలకడం ద్వారా తన నిజస్వరూపాన్ని బయటపెట్టుకున్నారు. టీడీపీ చేసిన ద్రోహాన్ని ముస్లిం మైనార్టీలు చర్చించుకుంటున్నారు. ముస్లింలు దీనిపై ప్రశ్నిస్తుండటంతో చంద్రబాబు తనకు అలవాటు అయినా డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడ్డారు. రాజ్యసభలో వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ ఎంపీలకు వైయస్‌ఆర్‌సీపీ విప్ జారీ చేయలేదని, బిల్లుకు అనుకూలంగా ఓటు వేసిందంటూ తప్పుడు వార్తలను సోషల్ మీడియాలోప్రచారం చేయిస్తున్నారు. టీడీపీ అనుకూల జర్నలిస్ట్‌లతో ఈ తప్పుడు వార్తలను పెద్ద ఎత్తున వైరల్ చేయిస్తున్నారు. చాలా స్పష్టంగా వైయస్‌ఆర్‌సీపీ రాజ్యసభలో జారీ చేసిన విప్‌ను కూడా ఈ మీడియా సమావేశంలో ప్రదర్శిస్తున్నాను. గతంలోనే ఈ బిల్లును వైయస్‌ఆర్‌సీపీ పూర్తిగా వ్యతిరేకిస్తోందని పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ చాలా స్పష్టంగా చెప్పారు. రాజ్యాంగ విరుద్దమైన ఈ బిల్లుకు పార్లమెంట్ రెండు సభల్లోనూ వైయస్‌ఆర్‌సీపీ వ్యతిరేకంగా ఓటు వేయడం దేశం మొత్తం చేసింది. మైనార్టీలకు వైయస్‌ఆర్‌సీపీ అండగా ఉంటుందని, వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్దమంటూ పార్టీ ఎంపీ, పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి రాజ్యసభలో మాట్లాడిన మాటలను దేశమంతా టీవీల్లో చూసింది. వాస్తవాలు ఇలా ఉంటే చంద్రబాబు మాత్రం అబద్దాలతో విషం చిమ్మే కార్యక్రమాన్ని తనకు అనుకూల మీడియా ద్వారా ప్రచారం చేస్తున్నారు.

**అబద్దాలతోనే బాబు రాజకీయ జీవితం**

ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడిచిన నాటి నుంచి నిన్నటి అప్పులకు సంబంధించిన అబద్దాల నుంచి నేటి పీ4 కార్యక్రమం వరకు అన్ని చంద్రబాబు చెప్పిన పచ్చి అబద్దాలే. ఎన్నికలకు ముందు ప్రభుత్వ అప్పులు

రూ. 14 లక్షల కోట్లు అంటూ పదేపదే చెప్పాడు. ఇప్పుడు రూ.పది లక్షల కోట్లు అప్పులు ఉన్నాయని అన్నారు. ఆధారాలు చూపమంటే ముఖం చాటేస్తున్నారు. మొత్తం రాష్ట్ర అప్పులు రూ.5.62 లక్షల కోట్లు అని కేంద్రప్రభుత్వం తేల్చి చెప్పింది. పీ4కి సంబంధించి సమాజంలో 20 శాతం పేదలను పదిశాతం సంపన్నుల ద్వారా పేదరికం నుంచి బయటకు తీసుకువస్తానని చంద్రబాబు చెప్పుకుంటున్నారు. రాష్ట్రంలో 1.61 కోట్ల కుటుంబాలు ఉంటే దానిలో 1.41 కోట్ల కుటుంబాలు తెల్లరేషన్ కార్డు అంటే దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారు. అంటే 90 శాతం పేదవారే ఉన్నారు. కేవలం 8.60 లక్షల కుటుంబాలు మాత్రమే ఆదాయపన్ను కడుతున్నాయి. వాస్తవాలు ఇలా ఉంటే చంద్రబాబు దీనికి విరుద్దంగా ఎలా అబద్దాలు చెబుతున్నారు? మొత్తం చంద్రబాబు రాజకీయ జీవితమే అబద్దాలతో నిండిపోయింది. దానికి కొనసాగింపే తాజాగా వక్ఫ్ సవరణ బిల్లుకు వైయస్‌ఆర్‌సీపీ విప్ జారీ చేయలేదని చెప్పడం.

# ఏపీ హైకోర్టులో టీటీడీకి రిలీఫ్

**పెన్ పవర్ డెస్క్:**తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)కి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయ ప్రధాన అర్చక పదవి నుంచి తనను తిరుమల శ్రీవారి ఆలయం ప్రధాన అర్చకుడిగా బదిలీ చేయాలంటూ పెద్దింటి కుటుంబానికి చెందిన శ్రీనివాస దీక్షితులు వేసిన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. శ్రీనివాస దీక్షితులు పిటిషన్ పై ఈరోజు విచారణ జరిపిన హైకోర్టు... టీటీడీ పాలనాపరమైన అంశాల్లో జోక్యం చేసుకోలేమని తెలిపింది. టీటీడీ ఎక్కడ విధులు కేటాయిస్తే అక్కడ ఉద్యోగిగా విధులు నిర్వహించాలని శ్రీనివాస దీక్షితులుకు ఆదేశాలు జారీ చేసింది.

# ఏపీలో 38 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల ప్రకటన

- మొదటి పేజీ తరువాయి

చేశారు. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల గెలుపుల్లో ప్రధాన పాత్ర పోషించారు. అయితే వీరందరినీ దృష్టిలో ఉంచుకున్న చంద్రబాబు, పవన్ ఇప్పటికే కొందరికి మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవులు కట్టబెట్టారు.

ఇప్పుడు మరికొన్ని పదవులకు నేతలను నియమించారు. కూటమి ధర్మాన్ని పాటిస్తూ ఆ లిస్టును విడుదల చేశారు. తాజాగా 38 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను నియమించారు. తెలుగుదేశం పార్టీకి చెందిన నేతలకు 31 పదవులు, జనసేనకు 6, బీజేపీకి ఒక స్థానం కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇంకా కొన్ని మార్కెట్ కమిటీలు మిగిలి ఉండటంతో వాటిని కూడా త్వరలోనే భర్తీ చేయనున్నారు. ఈ మేరకు కసరత్తులు చేయనున్నారు. తాజా జాబితాలో పేర్లు లేని నేతలు మిగిలిన పోస్టుల్లోనూ తమకు అవకాశం దక్కుందనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# ఫైర్ సేఫ్టీ అలారం ఎందుకు పని చేయలేదో దర్యాప్తు చేస్తున్నాం

- మొదటి పేజీ తరువాయి

అగ్నిప్రమాదంపై శాఖాపరమైన విచారణ జరుగుతుందని చెప్పారు. బ్యాటరీ రూమ్ పూర్తిగా కాలిపోయిందని తెలిపారు. ఫైర్ సేఫ్టీ అలారం ఎందుకు పని చేయలేదో దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో విచారణ జరుగుతుందని తెలిపారు. సచివాలయంలోని అన్ని బ్లాక్స్ ను పూర్తిగా తనిఖీ చేసి అగ్నిప్రమాదాల విషయంలో ఏమేరకు సురక్షితంగా ఉన్నాయో రిపోర్టు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. డిప్యూటీ సీఎం, హోం మంత్రి, ఆర్థిక మంత్రి ఉండే కీలక బ్లాకులో ప్రమాదం జరగడం పట్ల ఆమె ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

# నూతన మైనింగ్ పాలసీతో సమస్యల పరిష్కారం

- మొదటి పేజీ తరువాయి

ప్లాంట్లు వస్తున్నాయన్నారు. ప్రాసెసింగ్ రంగంలో విస్తారమైన ఉద్యోగ అవకాశాలున్నాయని చెప్పారు. వివిధ ఖనిజాల ఎగుమతితో ఆదాయం పెంచుకునేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నట్లు తెలిపారు.

# కాంగ్రెస్ నేతకు గుండెపోటు.. సీపీఆర్ చేసి కాపాడిన ఎమ్మెల్యే

**పెన్ పవర్ డెస్క్:**భద్రాచలంలో గుండెపోటుతో అపస్మారక స్థితిలోకి వెళ్లిన కాంగ్రెస్ నేతను స్థానిక ఎమ్మెల్యే, డాక్టర్ తెల్లం వెంకట్రావు సీపీఆర్ చేసి రక్షించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరావు పర్యటన సందర్భంగా పార్టీకి చెందిన నేతలంతా భద్రాచలానికి వచ్చారు. ఈ సమయంలో ఒక కాంగ్రెస్ నేత ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలాడు. దీంతో అక్కడే ఉన్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తక్షణమే స్పందించి సీపీఆర్ చేయడంతో ప్రాణాపాయం తప్పింది. అనంతరం కాంగ్రెస్ నేతను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.

# చైనా కూడా తగ్గేదే లేదు: అమెరికాపై 34శాతం సుంకాలు

- మొదటి పేజీ తరువాయి

నుంచి దిగుమతులపై ఉన్న పన్నులకు అదనంగా ఈ టారిఫ్‌లు కూడా విధించనున్నారు. కానీ, ఇప్పటికే అమల్లో ఉన్న పన్ను, ఇతర మినహాయింపు పాలసీలు కూడా కొనసాగనున్నాయి. మార్గం మధ్యలో ఉన్న సరకులు మే 13లోపు చేరుకొంటే.. వాటికి మాత్రం మినహాయింపు లభించనుంది. నిన్న ట్రంప్ 34శాతం అదనపు సుంకాలను విధించడంపై బీజింగ్ తీవ్రంగా స్పందించింది. తాము తగిన విధంగా ప్రతిస్పందిస్తామని పేర్కొంది. చైనా నుంచి అమెరికాకు ఏటా సుమారు 438 బిలియన్ డాలర్ల వస్తువులు ఎగుమతి అవుతుంటాయి.

ఇక అమెరికాతో వాణిజ్య చర్చలపై చైనా స్పందిస్తూ.. తాము వాణిజ్య ఆందోళనలపై వాషింగ్టన్‌తో టచ్‌లో ఉన్నామని చెప్పారు. సమ హోదాలో చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకొంటామని బీజింగ్ వెల్లడించింది. "చైనా సహా పలు దేశాలపై అమెరికా పరస్పర సుంకాలను విధించింది. ఇది ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు పూర్తిగా విరుద్ధం. అంతేకాదు.. నిబంధనల ఆధారంగా పనిచేసే బహుళపక్ష వాణిజ్య వ్యవస్థను పట్టించుకోలేదు. మా ప్రయోజనాలను రక్షించుకొనేందుకు స్పందించే హక్కు మాకుంది" అని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి పేర్కొన్నారు.ఆసియాన్, ఐరోపా సమాఖ్యల తర్వాత అత్యధికంగా చైనా వస్తువులు అమెరికాకే ఎగుమతి అవుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. 2024లో అమెరికా-చైనాల మొత్తం వాణిజ్యం విలువ 582.4 బిలియన్ డాలర్లు. అమెరికా నుంచి చైనా దిగుమతి చేసుకొనే వస్తువుల విలువ 143.5 బిలియన్ డాలర్లుగా ఉంది.

## ఎమ్మెల్సీగా నాగబాబు తొలి అధికారిక కార్యక్రమం...
# పోటాపోటీగా నినాదాలు చేసిన టీడీపీ, జనసేన కార్యకర్తలు

- మొదటి పేజీ తరువాయి

గొ ల్లప్రోలు మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అన్న క్యాంటీన్ ను నాగబాబు ప్రారంభించారు. అన్న క్యాంటీన్ ప్రారంభం సందర్భంగా అక్కడ కొంత ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. టీడీపీ, జనసేన కార్యకర్తలు పోటీపోటీగా నినాదాలు చేశారు. జై వర్మ అంటూ టీడీపీ శ్రేణులు, జై జనసేన అంటూ జనసేన శ్రేణులు నినదించాయి. అన్న క్యాంటీన్ దగ్గర ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో టీడీపీ నేత వర్మ ఫొటో లేదు. దీంతో ఆయనకు మద్దతుగా టీడీపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఎవరి పార్టీ జెండాలతో ఆ పార్టీ కార్యకర్తలు హడావుడి చేశారు.ద

మరోవైపు ఈ కార్యక్రమానికి వర్మను ఆహ్వానించినప్పటికీ ఆయన దూరంగా ఉన్నారు. వేరే కార్యక్రమాలు ఉండటం వల్ల క్యాంటీన్ కార్యక్రమానికి తాను రావడం లేదని వర్మ తెలిపారు. మరోవైపు కార్యక్రమం ముగిసిన తర్వాత నాగబాబు కారు ఎక్కుతుండగా... జై వర్మ, వర్మ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ టీడీపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. అయితే, నాగబాబు ఇవేమీ పట్టించుకోకుండా వెళ్లిపోయారు.

## సచివాలయంలో అగ్ని ప్రమాదం...
# ప్రమాదస్థలాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి

మీనా, ఫైర్ డీజీ మాదిరెడ్డి ప్రతాప్ వివరించారు. ఈ సందర్భంగా ప్రమాదం ద్వారా జరిగిన ఆస్తి నష్టంపై అధికారుల వద్ద సీఎం ఆరా తీసినట్లు తెలుస్తోంది.

కాగా, సచివాలయంలోని రెండో బ్లాక్‌లోనే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోం మంత్రి వంగలపూడి అనిత, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, టూరిజం మంత్రి కందుల దుర్గేశ్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేషీలు ఉన్న విషయం తెలిసిందే.

పెన్ పవర్
ప్రకాశం



పొగాకు కంపెనీల వల్ల ఆత్మహత్య శరణ్యం అన్న విధంగా రైతులు గగ్గోలు

# రైతులకు పగలు రాత్రి చుక్కలు చూపిస్తున్న పొగాకు కంపెనీలు



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 4**

గిద్దలూరు నియోజకవర్గంలోని రైతులు కొన్ని వేల హెక్టార్లలో కొన్ని ఐటిసి, జిపి ఐ కంపెనీల ద్వార పొగాకు సాగు చేశారు. పొగాకు సాగు చేసే ముందు ఈ కంపెనీలతో ఒప్పందం చేసుకొని వారి ద్వారా నారును తీసుకొని ఒక ఎకరాకు దాదాపు లక్ష రూపాయలు ఖర్చు పెట్టి చుక్క బార్లీ, దొరాకు(బ్యార్ని ఆకు)సాగు చేశారు. రేయనక, పగలనక, యండనక, వాననక, ఆరుగాలం కష్టించి పనిచేసి పంట దిగుబడి తీస్తే పొగాకు కంపెనీలు రైతుకు సహకరించడం లేదని రైతులు వాపోతున్నారు. ఒకవేళ పోగాకును కొనుగోలు చేసినా సరైన గిట్టుబాటు ధర రావటం లేదని ఫలితంగా ఈ ఏడాది రైతులు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారని వాపోతున్నారు. ఒప్పందం మేరకు ఆరుగాలం ఇల్లంతఏకమై, కోతకోసి, ఎండబెట్టి , చెక్కులు చేసి, ఒప్పందం చేసుకున్న పొగాకు కంపెనీగల వారికోసం, కొనుగోలుదారులు కోసం రెండు నెలల నుండి కంటిమీద కునుకు లేక దిగులతో రైతులు ఎదురుచూస్తున్నారు సాగు చేసి పంట చేతికి వచ్చి రెండు నెలలు గడిచిన కంపెనీలో ద్వారా కొనుగోలు లేక, కంపెనీల నుండి సరైన సమాచారం అందక రైతులు చెక్కులు కట్టి ఇళ్లల్లో పెట్టుకున్నారు. కొనుగోలు చేయవలసిన కంపెనీల నుండి సరైన సమాచారం, కొనుగోలు లేక పెట్టుబడి పెట్టిన రైతులను పొగాకు కంపెనీలు రోడ్డుపాలు చేశాయని ఇక తమకు దిక్కెవరని వాపోతున్నారు. కంపెనీలకు సంబంధించిన ఉద్యోగులైన ఎఫ్ టి లు , సూపర్వైజర్లు రైతు ఫోన్లకి వారూ ఎటువంటి సమాచారం ఇవ్వకపోవడంతో రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు , ప్రభుత్వం స్పందించి రైతులకు తగిన న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు . ఈ ఏడాది ఇటు పొగాకు , అటు మిర్చికి సరైన గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోయారు. మిర్చి కి అసలు దారిలేక పెట్టిన పెట్టుబడులు రాక చాలామంది రైతులు అప్పుల తీర్చేందుకు రైతు కూలీలుగా మారారు.

ఆదాయం పెంపుదలకు ఉపాధి అవకాశాల

# కల్పనకు చర్యలు చేపడతాం

– మంత్రి కొల్లు రవీంద్ర



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 04**

ప్రకాశం జిల్లా గొల్లాపల్లిలోని బిల్డింగ్ మెటీరియల్ సెజ్ లో శుక్ర వారం మంత్రి కొల్లు రవీంద్ర పర్యటించారు. గ్రానైట్ స్లాబుల కటింగ్, క్వార్జ్ నుండి బిల్డింగ్ మెటీరియల్ తయారీ యూనిట్లను స్థానిక ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ప్రకాశం జిల్లాలో 1500కి పైగా మైనింగ్ సంస్థలు ఉన్నాయని పేర్కొన్నారు. ఒంగోలు సెజ్ లో 100కి పైగా ప్లాంట్స్ ఏర్పాటు చేయడం ఇక్కడి అవకాశాలకు నిదర్శనమన్నారు. గతంలో జగన్ రెడ్డి మైనింగ్ శాఖ మొత్తాన్ని దోపిడీకి వాడుకున్నారని మైనింగ్ కంపెనీలపై వేలకోట్ల పెనాల్టీలు వేసి మొత్తం కంపెనీలను హస్తగతం చేసుకునేందుకు కుట్రలు చేశారన్నారు.మైనింగ్ రంగంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని రాష్ట్ర ఆదాయం పెంచేందుకు నూతన పాలసీతో మైనింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రాసెసింగ్ రంగంలో విస్తారమైన ఉద్యోగ అవకాశాలు, ఎగుమతితో ఆదాయం పెంచుకునేందుకు అవకాశాలున్నాయని వెల్లడించారు. జగన్ అరాచకాలతో, తప్పుడు కేసులతో, వేధింపులతో మూతబడిన అన్ని యూనిట్లను తెరిపిస్తామని కటింగ్, ప్రాసెసింగ్ రంగంలో అత్యాధునిక టెక్నాలజీ వినియోగం ద్వారా శ్రమ తగ్గించడమే కాకుండా నూతన ఆవిష్కరణలకు అవకాశం దక్కుతుందన్నారు. మైనింగ్ వ్యవస్థను రాష్ట్ర ఆదాయ సముపార్జనతో పాటు, ఉపాధి అవకాశాలు పెంచేలా చర్యలు సుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.





# చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది

- దేశ రాజకీయాలలో చంద్రబాబు పాత్ర కీలకం – రోజుకు 20 గంటలకు పనిచేసే సీఎంబాబు మాత్రమే
- కుప్పం తెలుగుదేశం పార్టీకి కంచుకోట
- సీఎంగా చంద్రబాబును అందించిన ఘనత కుప్పం నేతలదే

కుప్పం నియోజకవర్గ ముఖ్య నేతలతో ఎమ్మెల్యే ఏలూరి





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 04**

ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో నవ్యాంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం మంగళగిరిలో కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముఖ్య కార్యకర్తల సెమినార్ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బలమైన కంచుకోటగా నిలిచిందన్నారు. కార్యకర్తలు, నేతల సమన్వయం కృషి వల్ల పార్టీ విజయపథంలో ముందుకు సాగుతుందన్నారు. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు అందించిన ఘనత కుప్పం నియోజకవర్గ ప్రజలదే అన్నారు. రాష్ట్రానికి రోజుకు 20 గంటలు పని చేసే సత్తా శక్తి ఉన్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమే పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కి కుప్పం నియోజకవర్గంలో కంచుకోటగా ఉందని రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలను కంచుకోటగా తయారు చేస్తామన్నారు. కుప్పం నియోజకవర్గం తిరుగులేని నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు చంద్రబాబు పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

**ఎమ్మెల్యే సాంబశివరావు సూచించిన ప్రధాన అంశాలు....**

చంద్రబాబు నాయుడు అంకితభావం, ప్రజాప్రేమ, కృషి అన్నీ ఈ తొమ్మిది నెలల పాటు జరిగిన మహత్తర పాదయాత్రలో స్పష్టంగా కనిపించాయి. 9 నెలలు 75,000 కిలోమీటర్ల మేర రాష్ట్రమంతా కాలినడకన ప్రయాణం,ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వారికి మార్గదర్శనం ఇవ్వడం. చంద్రబాబు నాయుడు బాగాకష్టపడతారు. మనం రోజుకి 8 గంటలే పని చేస్తాం.వయసు 60 ఏళ్లు దాటినా, రోజుకు 24 గంటల్లో కేవలం 3-4 గంటలే నిద్రించి, మిగిలిన సమయాన్ని ప్రజలతో గడపడం.ఎండ, వానా అన్నదీ పట్టించుకోకుండా నిరంతరాయంగా పాదయాత్ర, భవిష్యత్ తరాలకు మెరుగైన పాలన అందించేందుకు ప్రతి ప్రాంతాన్ని సందర్శించి నేరుగా సమస్యలు వినడం.

**ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించడం...**

చంద్రబాబు నేతృత్వం క్రింద రాష్ట్రాభివృద్ధికి దారి చూపే ఈ పాదయాత్ర, ప్రజలతో ఆయన బంధాన్ని చూపించే చిరస్థాయి గుర్తుగా నిలిచిపోతుంది. పార్టీ పునర్నిర్మాణంలో కార్యకర్తల పాత్ర – జెండా, అభిప్రాయాలను ప్రజల్లో మరింత విస్తృతంగా వ్యాపింపజేయాలని సూచించారు. ప్రజలకు నిజమైన అభివృద్ధి ఎవరు చేయగలరో అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. నూతన వ్యూహాలతో ముందుకు సాగడం, పార్టీ భవిష్యత్తు ప్రణాళికలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రతి కార్యకర్త కూడా కృషి చేయాలని సూచించారు. కుప్పంలో టీడీపీకి తిరుగులేదని ధీమా – స్థానికంగా టీడీపీ బలోపేతానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని హితవు పలికారు.ఈ సమావేశంలో అనేక ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొని అభిప్రాయాలు వ్యక్తం చేశారు. పార్టీ తమ సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# త్రాగునీటి సమస్య ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలి

– అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 04**

ఈ వేసవిలో జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎక్కడైనా త్రాగునీటి సమస్య తలెత్తితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు.

శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశపు హాలులో వేసవిలో త్రాగునీటి సరఫరా పై మరియు వడగాల్పుల పై తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ వేసవిలో జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అందుకనుగుణంగా మునిసిపల్ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ తదితర శాఖల అధికారులు వేసవిలో త్రాగునీటి సరఫరాపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించి పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న వేసవిలో జిల్లాలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎక్కడైనా త్రాగునీటి సమస్య తలెత్తితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని, సమస్యాత్మక గ్రామాలను ముందుగానే గుర్తించి, సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో ఆయా గ్రామాలలో త్రాగునీటి సమస్య రాకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలన్నారు. మండలస్థాయి అధికారులు త్రాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని గ్రామాలలోని త్రాగునీటి వనరులను పూర్తిస్థాయిలో నింపుకోవాలని, బోర్ వెల్స్ పూర్తిస్థాయిలో పనిచేసేలా చూడాలని, అవసరమైన వాటికి మరమ్మత్తులు చేయించాలన్నారు. ప్రజలందరికీ రక్షిత మంచినీరు అందించేందుకు రక్షిత త్రాగునీటి పథకాలలోని ఫిల్టర్ బెడ్స్ కు మరమ్మత్తులు చేయించాలన్నారు. పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడగాల్పులపై మందస్తుగా తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్, అధికారులతో సమీక్షిస్తూ, ఎండ తీవ్రత పెరుగుతున్న తరుణంలో ప్రతి గ్రామ పంచాయతీల్లో, మండల కేంద్రాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో అధికంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. బస్టాండ్, రైల్వే స్టేషన్లు, ఆటో స్టాండ్లు, పబ్లిక్ ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. బస్టాప్, పబ్లిక్ ప్రాంతాలలో నీడ ఉండేలా పందిరి వంటివి ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం పనులు జరిగే ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు, షామ్యానాలు వంటివి ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉదయం 12 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటలలోగా ఎవరు ఎండకు తిరగరాదన్నారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగులు, క్యాప్ లు వినియోగించాలన్నారు. ఒదులుగా ఉండే కాటన్ దుస్తులే ధరించాలన్నారు. వడదెబ్బ తగిలిన వారికి తక్షణమే గ్లూకోజ్ వంటివి ఇవ్వాలని, తడిగుడ్డతో తుడవాలని, తదుపరి మజ్జిగ వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలన్నారు. ఈ విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా ఆస్పత్రిలో, అంగన్వాడీ కేంద్రాల్లో, స్కూల్స్ లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వడదెబ్బ తగిలిన వారికి తక్షణమే వైద్యం అందించేలా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో ద్రవపదార్థాలు అధికంగా తీసుకోవాలనే విషయాలను ఆరోగ్య కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేయాల్సి ఉందని జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ డిపిఎం మాధురి, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిపిఓ వెంకట నాయుడు, ఇరిగేషన్ ఎస్ఈ వరలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకర రావు, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, డిఎం అండ్ హెచ్ఓ డా. వెంకటేశ్వర రావు, డిసిహెచ్ఎస్ డా సూరిబాబు, ఐసిడిఎస్ పిడి హేన సుజన, పబ్లిక్ హెల్త్ ఈఈ శ్రీనివాస సంజయ్, గ్రౌండ్ వాటర్ డిడి విద్యా సాగర్, పశు సంవర్ధక శాఖ జేడి డా. బేబి రాణి తదితర అధికారులు పాల్గొన్నారు.



# పొదిలి నిర్మలా కాన్వెంట్ లో గ్రాడ్యుయేషన్ శర్మని



పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 4

స్థానిక నిర్మల కాన్వెంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం నాడు కిండర్ గార్ టెన్ గ్రాడ్యుయేషన్ శర్మని కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా పాఠశాలలోని ఎల్ కె జి విద్యార్థులకు యు కె జి కి, అలాగే యు కె జి విద్యార్థుల ను ఫస్ట్ క్లాస్ కు ప్రమోట్ చేయడం జరిగింది ఎంతో అట్టహాసంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్ రెడ్డి, సిహెచ్ రాజు, మహిళా నాయకురాలు వి శిరీష లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ సిస్టర్ రూబీ, హెడ్ మిస్ట్రెస్ సిస్టర్ రాణి తోపాటు విద్యార్థులు, తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ గీతను కలసిన మైనారిటీ నాయకులు



పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 4

స్థానిక ప్రముఖ మహిళా డాక్టర్ స్వర్ణ గీతను శుక్రవారం నాడు మైనార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు డాక్టర్ గీత ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యురాలిగా నియమితులయ్యారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పలువురు మైనార్టీ నాయకులు డాక్టర్ గీతను కలసి శుభాకాంక్షలు తెలియజేశారు ముందుగా డాక్టర్ గీత ను శాలువాతో సత్కరించి, తమ అభిమానాన్ని చాటుకున్నారు డాక్టర్ గీతను కలసిన వారిలో మైనార్టీ నాయకులు ముల్లా షరీఫ్, మహమ్మద్ అలీ, అల్లా బకాష్, ముల్లా జిలాని భాష, హేమ రాజు తదితరులు ఉన్నారు.

# కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా పూనూరు భూపాల్ రెడ్డి

## ఎన్నో సంవత్సరాల తర్వాత బేస్తవారిపేట మండలానికి దక్కిన చైర్మన్ పదవి



బేస్తవారిపేట, పెన్ పవర్ ఏప్రిల్ 4:

కంభం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బేస్త వారిపేట మండలానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు, మండల మాజీ పార్టీ అధ్యక్షులు ప్రస్తుత జెపి కిష్టాపురం ఎంపిటిసి సభ్యులు పూనూరు భూపాల్ రెడ్డికి దక్కింది. సుమారు రెండు దశాబ్దాలకు పైగా పార్టీలో ఉన్న భూపాల్ రెడ్డి మండలంలోని ఖాజీపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచి పూనూరు వెంకటసుబ్బారెడ్డి కుమారుడు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి అందులో కొనసాగుతున్న వారి కుటుంబంలో వెంకటసుబ్బారెడ్డి మూడు పర్యాయాలు ఉమ్మడి పంచాయితీలో బసినేపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా కొనసాగారు. పంచాయతీ విభజన అనంతరం కూడా ఖాజీపురం గ్రామ సర్పంచ్ గా ఆయన ఎన్నికయ్యారు. ఆయన రాజకీయ వారసుడిగా ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసిన భూపాల్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో 2009 నుంచి 17 వరకు మండల పార్టీ అధ్యక్షులుగా పనిచేశారు. 2014 నుంచి 19 వరకు సలకలవీడు మండల పరిషత్ ప్రాదేశిక సభ్యులుగా, 2019 నుంచి ప్రస్తుతం జగ్గంబోట్ల కృష్ణాపురం ఎంపీటీసీగా ప్రస్తుతం కొనసాగుతున్నారు. నాలుగు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీ రాజకీయాల్లో కీలకంగా ఉన్న పూనూరు భూపాల్ రెడ్డి కుటుంబం గిద్దలూరు నియోజకవర్గంలో బేస్తవారిపేట మండలం లో టిడిపి అభివృద్ధికి ఎంతో కృషి చేసిన ఘనత ఉంది. భూపాల్ రెడ్డి సేవలను గుర్తించి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కంభం ఏఎంసీ చైర్మన్ గా నియమించడంపై తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. కంభం మార్కెట్ యార్డ్ ఏర్పడిన నాటి నుండి బెస్తవారిపేట మండలానికి చెందిన వ్యక్తులను ఏ పార్టీ ఏఎంసీ చైర్మన్ గా ఎవరిని నియమించలేదు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ కి చెందిన కోనూరు భూపాల్ రెడ్డి ని యమించడంతో కంభం, బేస్తవారిపేట, అర్థవీడు మండలాలకు చెందిన పలువురు కార్యకర్తలు అభిమానులు భూపాల్ రెడ్డికి అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి టిడిపి పార్టీ అభివృద్ధికి చేసిన తనను కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎంపిక చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, విద్యా శాఖ మంత్రి లోకేష్ కు మరియు నియోజకవర్గంలోనే టిడిపి కార్యకర్తలు అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# అరుణోదయ ఐఐటి ఫౌండేషన్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు











గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 4

పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు విద్య తోపాటు వారికి అభిరుచి గల రంగాల్లో రాణించే విధంగా సకల అవకాశాలు కల్పించాలని, అప్పుడే విద్యార్థులు వారు అనుకున్న రంగాల్లో ప్రతిభ కనబర్చి ,పాఠశాలకు తల్లిదండ్రులకు , రాష్ట్రానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొస్తారని, ఎమ్మెల్యే ముత్తుముల సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. నేడు విద్యా మోతబరువులతో తులతూగుతుంది తప్ప వివిధారంగాలో రాణించటం లేదన్నారు, విద్యార్థి వీపు పై మోతబరువు తగ్గించి వారు అనుకున్న రంగంలో ప్రతిభాకనబర్చే చర్యలు చేపట్టాలన్నారు శుక్రవారం నాడు ల గిద్దలూరు లోని అరుణోదయ ఐఐటి ఫౌండేషన్ స్కూల్ 29వ వార్షికోత్సవ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు స్థానిక సీతారామ కళ్యాణ మండపంలో అరుణోదయ స్కూల్ కరస్పాండెంట్ జింక చంద్రశేఖర్ ఘనంగా నిర్వహించారు. టిడిపి నాయకులు, ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి తన ప్రసంగం కొనసాగిస్తూ చిన్న పిల్లలకు విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు లో తోడ్పాటు అందిస్తూ కరాటే లాంటి క్రీడలలో ప్రోత్సహిస్తున్న అరుణోదయ స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. విద్యారంగంలోఎన్డీయే ప్రభుత్వం పెనుమార్పులు తేబోతుందన్నారు. విద్యార్థులకు వీపుమోత బరువులు లేని విద్యకు శ్రీకారం చుట్టనున్నారన్నారు. విద్యార్థి కోరుకున్న రంగంలో వారి ప్రతిభను వెలికితీసే చర్యలు అవసరమన్నారు. ఆపందాలో అరుణోదయ పాఠశాల కృషి అభినందనీయమన్నారు మరో ముఖ్యఅతిథి గిద్దలూరు మండల తహసీల్దార్ ఆంజనేయ రెడ్డి మాట్లాడుతూ అరుణోదయ విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణలో ఉన్నత స్థానంలో ఉన్నారని కొనియాడారు. ఈ పాఠశాల సాధారణ సిలబస్ తో పాటు ఐఐటి లాంటి కోర్సులను ప్రతీ పేద విద్యార్థి అభ్యసించేలా అనుకూలమైన, ఉన్నత ప్రమాణాలు గల విద్య నందిస్తున్నందుకు విద్యాసంస్థ అధినేత చంద్రశేఖర్ ను గిద్దలూరు మండల విద్యాశాఖ అధికారి1 కావడి వెంకటేశ్వర్లు అభినందించారు. గత 29 సంవత్సరాలుగా అరుణోదయ పాఠశాల చదువు తోపాటు క్రమశిక్షణలో ముందంజ లో ఉంటూ తల్లిదండ్రుల ఆదరాభిమానాలు పొందిందని మండల విద్యాశాఖ అధికారి 2 నాగభూషణ్ రెడ్డి పేర్కొన్నారు . ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ యూనివర్సిటీ జి చంద్రశేఖర రావు, రామిరెడ్డి, మాజీ సర్పంచి దప్పిలి విజయభాస్కర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాలుగుల్ల చిన్న శ్రీనివాసరెడ్డి, సాహితీ కొండారెడ్డి, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు స్వరూపారెడ్డి, కౌన్సిలర్లు గడ్డం భాస్కర్ రెడ్డి, లొక్కు రమేష్, చంద్రశేఖర్ యాదవ్, బిల్లా రమేష్ లతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కొమరోలు మండలంలో పిడుగుపాటుకు మూడు గేదెలు మృతి

**ఎడమ కళ్ళు గ్రామంలో ఒకే రైతుకు చెందిన రెండు గేదెలు మృతి.**

**మదవపల్లి గ్రామంలో లక్ష రూపాయలు విలువ చేసే ఒక గేద మృతి.**

**గేదెల మృత దేహాలను పరిశీలించి పోస్టుమార్టం నిర్వహించిన పశువైద్యాధికారి వినోద్ కుమార్.**





కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 4.

కొమరోలు మండలంలో గురువారం రాత్రి పడిన పిడుగుల ప్రభావానికి మూడు గేదెలు మృతి చెందాయి. గురువారం రాత్రి కొమరోలు మండలంలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. దాదాపు రెండు గంటలపాటు పెద్ద పెద్ద శబ్దాలతో ఉరుములు మెరుపులు మెరిసాయి. అందులో భాగంగా పలుచోట్ల పిడుగులు కూడా పడినట్లుగా సమాచారం. కాగా మదవపల్లె గ్రామ సమీపంలో పడిన పిడుగుపాటు ప్రభావానికి ఆ గ్రామానికి చెందిన పాణ్యం పీరయ్య కు చెందిన లక్ష రూపాయల విలువ చేసే గేదె మృతి చెందింది. పీరయ్య రోజు వలె తన గేదెను ఇంటికి సమీపంలోని చెట్టు కింద కట్టివేసి నిద్రించాడు. ఉదయం లేచి చూడగా గేదె మృతి చెంది కనిపించింది .గురువారం రాత్రి పడిన పిడుగుపాటు వల్లనే గేదె మృతి చెందినట్లుగా భావించి సమాచారాన్ని కొమరోలు పశువైద్యాధికారి వినోద్ కుమార్ కు తెలియజేశారు. ఆయన తమ సిబ్బందితో వచ్చి గేదె మృతదేహాన్ని పరిశీలించి పిడుగుపాటు ప్రభావం వల్లనే గేదే మృతి చెందినట్లుగా నిర్ధారించారు. తనకు లక్ష రూపాయలు మేర నష్టం జరిగిందని పీరయ్య వాపోయాడు. తనకు నష్టపరిహాన్ని అందించి తన పేద కుటుంబాన్ని ఆదుకోవాల్సింది గా పీరయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు . ఆ కార్యక్రమంలో పశు వైద్యాధికారి వినోద్ కుమార్ తో పాటు గోపాలమిత్ర రవి, బ్రాహ్మణపల్లి గ్రామ సచివాలయ ఇంచార్జ్ పశు వైద్య సహాయకులు చాణిక్య, బ్రాహ్మణపల్లి విఆర్ఓ నాయబ్ రసూల్ పాల్గొన్నారు. కాగా ఎడమకల్లు గ్రామానికి చెందిన మల్లెపువ్వు ఏసోబు తన రెండు గేదెలను ఇంటి ఆరు బయట కట్టివేసి ఉండగా, గురువారం రాత్రి గ్రామ పొలాల్లో పడిన పిడుగుపాటు ప్రభావానికి రెండు గేదెలు మృతి చెందాయి .ఉదయం లేచి చూడగా ఆ రెండు గేదెలు విగతజీవులుగా పడి ఉన్నాయి .దీనితో నిర్ఘాంత పోయిన ఏసోబు కుటుంబం తల్లడిల్లిపోయింది. సమాచారాన్ని కొమరోలు పశు వైద్యాధికారి వినోద్ కుమార్ కు తెలియజేయగా, ఆయన తన సిబ్బందితో ఎడమకల్లు గ్రామానికి చేరుకుని మృతి చెందిన రెండు గేదెల మృతదేహాలను పరిశీలించి గురువారం రాత్రి పడిన పిడుగుపాటు ప్రభావానికి రెండు గేదెలు మృతి చెందినట్లుగా నిర్ధారించారు .మృతి చెందిన రెండు గేదెల విలువ లక్ష 50 వేల రూపాయలు ఉంటుందని గేదెల యజమాని ఏసోబు తెలిపారు. గేదెలనే జీవనాధారంగా చేసుకొని జీవించే తన పేద కుటుంబానికి నష్టపరిహారం అందజేసి ఆదుకోవాల్సిందిగా యేసు కుటుంబం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. రెండు గేదెల మృతదేహాలకు పశువైద్యాధికారి వినోద్ కుమార్ పోస్టుమార్టం నిర్వహించారు ఆ కార్యక్రమంలో గోపాలమిత్ర రవి, ఎడమ కళ్ళు గ్రామ సచివాలయ పశు వైద్య సహాయకులు చంద్రశేఖర్, వీఆర్వో సిద్దయ్య ,తదితరులు పాల్గొన్నారు. .

# జాతీయ స్థాయి స్పోర్ట్స్ మీట్ కి కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు



చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 4

ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి వ్యవసాయ కళాశాలల క్రీడా పోటీలలో మొదటిస్థానం లో రాణించి జాతీయ స్థాయిలో స్పోర్ట్స్ మీట్ ఎంపికైన సిఎస్ పురం కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం లోని అయోధ్య లో మే నెల రెండో తేదీ నుండి ఐదో తేదీ వరకు జరిగే ఆల్ ఇండియా వ్యవసాయ విశ్వవిద్యాలయ క్రీడా పోటీలలో పాల్గొనేందుకు ఆచార్య ఎన్.జి .రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో కె.యమున రెండో సంవత్సరం ,మునయ్య మూడో సంవత్సరం,యస్ .సుదేవు లను సెక్రటరీ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్, కె వి యన్ ఎల్ ప్లస్ కళాశాల ఛైర్మెన్ ఇరగని చలపతి రావు,అసిస్టెంట్ ప్రొఫెసర్ సుస్మిత,ఫిజికల్ మాస్టర్ బండారు రవీంద్రబాబు, డి.మాలకొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పర్చూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గుంజి వెంకట్రావు

**– శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఏలూరి**

**అన్నదాతలకు బాసటగా నిలవాలని పిలుపు**



స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 04

పర్చూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పావులూరు కు చెందిన ఇంకొల్లు మాజీ జడ్పిటిసి సభ్యులు గుంజి వెంకట్రావు నియమితులయ్యారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, సీఎం చంద్రబాబు నియామక ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి గుంజి వెంకట్రావుకు శుభాకాంక్షలు తెలిపారు. అన్నదాతల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేయాలన్నారు. అన్నదాతల అభ్యున్నతి కి అనునిత్యం బాసటగా నిలవాలని సూచించారు. రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ లక్ష్యాలు రైతుల అవసరాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంట ఉత్పత్తులను మద్దతు ధరకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# కొమరోలు మండలంలో 25.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

**గురువారం రాత్రి 8 గంటల నుంచి అర్ధరాత్రి వరకు కురిసిన అకాల వర్షం.**

**వర్షాభావ పరిస్థితులలో దాహార్తి తీర్చుకునేందుకు ఇబ్బంది పడుతున్న పశుపక్షాదులకు ఊరట.**



కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 4

కొమరోలు మండలంలో గురువారం రాత్రి 25.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని కొమరోలు ఇన్చార్జి ఏఎస్ఓ షేక్ ఫరీదా తెలిపారు. కొమరోలు మండలంలో గురువారం సాయంత్రం నాలుగు గంటల నుంచి గంట పాటు ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి జల్లులు కురిసాయి. ఇక రాత్రి 8 గంటల నుంచి పెద్దపెద్ద శబ్దాలతో ఉరుములు మెరుపులు ప్రారంభమయ్యాయి. దీనితో ప్రజలు తీవ్రభయాందోళన చెందారు. ఉరుములు మెరుపుల శబ్దాలను భరించలేక తలుపులు మూసుకొని ప్రజలు ఇళ్లలో ఉండిపోయారు .ఇక ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలలో ప్రయాణించిన ప్రయాణికులు భయాందోళన మధ్య అతి కష్టంగా ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని ఇళ్లకు చేరుకున్నారు. ఎప్పుడు ఎక్కడ పిడుగులు పడి ఎలాంటి విపత్తు కలుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందారు. ప్రజలు ఊహించినట్లుగానే ఎడమ కళ్ళు మదవపల్లె గ్రామ పొలాల్లో పిడుగులు పడ్డాయి వాటి ప్రభావంతో ఎడమకల్లులు రెండు గేదెలు మాధవపల్లిలో ఒక గేదె పిడుగుపాటు ప్రభావానికి గురై మృతి చెందాయి. కాగా గురువారం రాత్రి 8 గంటల నుంచి అర్ధరాత్రి వరకు ఒక మోస్తరు వర్షం కురిసింది దీనితో కొమరోలు మండలంలో 25.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయిందని ఏ ఎస్ ఓ ఫరీదా తెలిపారు. పొలాల్లో ఉన్న పండ్ల తోటలకు ఇతర పంటలకు గురువారం కురిసిన వర్షం కొంత వరకు మేలు చేస్తుందని ఆమె చెప్పారు .ఇక పొలాల్లో గుక్కెడు నీరు లభించగా దాహార్తితో అల్లాడుతున్న పశుపక్షాదులకు గురువారం రాత్రి కురిసిన ఒక మోస్తరు వర్షం కొంత ఉపశమనం కలిగించిందని ,చిన్నచిన్న గుంటలలోకి నీరు చేరిందని ఆమె చెప్పారు.

# మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఉగ్ర

## పనులు చేపట్టకుండానే బిల్లులు డ్రా -మండల సమావేశంలో సభ్యుల ధ్వజం







**చంద్రశేఖరపురం, పెన్ పవర్, ఏప్రిల్ 4**

గ్రామాల్లో పనులు చేపట్టకుండానే మండల పరిషత్ నిధుల నుండి బిల్లులు ఎలా మార్చుకుంటారని కనీసం యం బుక్ లు గాని మండల తీర్మానాలు గాని లేకుండానే పనులు ఎలా చేపడతారని అరి వేముల ఎంపీటీసీ సభ్యులు డాక్టర్ బొమ్మనుబోయిన వెంకటేశ్వర్లు సభలో ధ్వజమెత్తారు. గ్రామాల్లో రోడ్లు వేయకుండానే రోడ్లు వేసినట్టుగా అనేక పంచాయతీలో నిధులు డ్రా చేశారని దానికి సంబంధించిన ఎం బుక్ లన్ని తమ వద్ద ఉన్నాయని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి స్పందిస్తూ పనులు చేయకుండా తీర్మానాలు లేకుండా ఎలా బిల్లు డ్రా చేశారని ఎంపీపీ మూడ మంచు వెంకటేశ్వర్లు ను ప్రశ్నించారు చంద్రశేఖరపురం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ఇది ప్రజల సొమ్ము దోచుకోవడం సరైన పద్ధతి కాదని దోచుకోవడానికి పదవుల్లోకి వచ్చారా అంటూ ప్రశ్నించారు. ఎవరైనా అధికారులు ప్రజా సమస్యలు పట్టించుకోకుండా రాజకీయ నాయకులకు వత్తాసు పలుకుతూ పనులు చేయకుండానే బిల్లులు డ్రా చేస్తే మాత్రం అటువంటివారు జైలుకు వెళ్లడం ఖాయమని హెచ్చరించారు. కనీసం ఎంపీపీ గ్రామంలో కూడా రోడ్లు వేయకుండా బిల్లులు డ్రా చేశారంటే గత ప్రభుత్వ పాలన ఏవిధంగా ఉందో అర్థమవుతుందని ఆయన అన్నారు గుంత చెన్నంపల్లి గ్రామంలో రెండు సంవత్సరాల క్రితం బోర్లలో ఉన్న పైపులు తీసుకువెళ్లారని ఇంతవరకు ఆ బోర్లలో సామాగ్రి ఎక్కడున్నదో కూడా తెలియడం లేదని కనీసం నీటి సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆయన స్పందిస్తూ సంబంధిత మెకానిక్ ను పిలిపించి మందలించారు. ఆ బోర్ల యొక్క సామాగ్రిఎక్కడుందో తీసుకొచ్చి వెంటనే బోర్లు బిగించాలని ఆదేశించారు రేగులచిలుక చెర్లోపల్లి ప్రాథమిక పాఠశాలలు పూర్తి శిథిలావస్థకు చేరాయని ఎన్నిసార్లు మండల సమావేశాల్లో ప్రశ్నించినప్పటికీ ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వెంగయ్య సభలో ప్రస్తావించారు. ఏ కొత్తపల్లి సచివాలయానికి కరెంటు కోసం సంవత్సరం క్రితం దరఖాస్తు చేసిన ఇంతవరకు కరెంటు బిగించలేదని కరెంటు ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని సర్పంచ్ శ్యామలమ్మ మరికొందరు గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సంబంధిత పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్యను పిలిపించి అడగ్గా జాప్యం జరగడంపై ఎమ్మెల్యే ఆయనపై మండిపడ్డారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు ఆనికాల పల్లెలో అంగన్వాడి బిల్డింగ్ మరమ్మతులు చేసి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు బిల్లులు ఇవ్వలేదని ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి ఆ గ్రామ సర్పంచ్ రాధాకృష్ణారెడ్డి విన్నవించుకున్నారు సిఎస్పురం ఆర్ బి కే నందు మందు పార్టీలు ఎక్కువగా జరుగుతున్నాయని గతంలో ఇక్కడ పనిచేసిపోయిన సిబ్బంది ఇక్కడికి వచ్చి పార్టీలు జరుపుతున్నారని గ్రామానికి చెందిన బొబ్బూరి రమేష్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు దీనిపై విచారణ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఆధారాలు సేకరించి అట్టి వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిజి పేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు స్థల పరిశీలన చేయాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు మండలానికి ఉపాధి హామీ పథకం కింద పశువుల త్రాగునీటి కోసం 501 నీటితొట్లు మంజూరైనట్లు ఏపీవో శ్రీనివాస నాయక్ తెలిపారు ఉప్పలపాడు గ్రామంలో అనేకచోట్ల విద్యుత్ స్తంభాలు లేవని ఎన్నోసార్లు అధికారులకు చెప్పినా కూడా పట్టించుకోవడంలేదని గ్రామానికి చెందిన చెరుకుపల్లి వెంకటరెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు అలాగే ఎస్టీ కాలనీలో 30 కుటుంబాలకు ఒకే ఒక చేతిపంపు ఉన్నది త్రాగునీటి సమస్య తీర్చాలని ఆయన కోరారు స్వచ్ఛభారత్ కింద సిఎస్పురం బస్టాండ్ సెంటర్లో 30 లక్షలతో టాయిలెట్స్ మంజూరయ్యాయని అలాగే భైరవకోనలో 18 లక్షలతో ఆరు టాయిలెట్స్ నిర్మించినట్లు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మోహన్ రావు తెలిపారు జల జీవన్ మిషన్ ద్వారా చాలా గ్రామాల్లో పనులు పూర్తయ్యాయని ఆయన సభలో ప్రస్తావించగా ఆనికాలపల్లి గ్రామంలో ఇంతవరకు పనులు పూర్తికాలేదని సర్పంచ్ రాధాకృష్ణారెడ్డి చెప్పడంతో ఎమ్మెల్యే అధికారి పై మండిపడ్డారు. పనులు పూర్తికాకుండానే పూర్తి చేశారని చెప్పడం సబబు కాదని హెచ్చరించారు మండల పరిషత్ అధ్యక్షులు మూఢమంచు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామాల్లో త్రాగునీటి కోసం విద్యుత్ సమస్యల కోసం ఏవైనా నిధులు అవసరమైనట్లయితే తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే మండల పరిషత్ నిధుల నుంచి కేటాయించడం జరుగుతుందని తెలిపారు అధికారులు పార్టీలకతీతంగా ప్రజలందరికీ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందే విధంగా చూడాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బ్రహ్మయ్య డిప్యూటీ తాసిల్దార్ వెంకటేశ్వర్లు, గొర్రెల సహకార సంఘం జిల్లా అధ్యక్షులు తోడేటి గోపి, డి ఎల్ డి ఓ శ్రీనివాసరెడ్డి, పంచాయతీరాజ్ డిఈ విశ్వనాథ్ రెడ్డి, దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, భూమిరెడ్డి ప్రభంజన రెడ్డి ,అన్ని శాఖల అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ఏపీబిఎస్ఎస్ఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా ముక్తినూతలపాటి వాసు



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 04**

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య నూతన కార్యవర్గం ఎంపికయింది. రాష్ట్ర ప్రచార కమిటీలో కార్యదర్శిగా ఒంగోలు పట్టణానికి చెందిన ముక్తినూతలపాటి శ్రీనివాసరావు (వాసు) ని నియస్తున్నట్టు రాష్ట్ర బాధ్యులు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ నెల 15వ తేదీన కార్యవర్గ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సంఘ సీనియర్ సభ్యులు, మార్కాపురం పట్టణ ప్రముఖ పురోహితులు రెంటచింతల మధుసూదన శర్మ, బ్రాహ్మణ సేవా సమితి కార్యవర్గ సభ్యులు, ఒంగోలు బ్రాహ్మణ ప్రముఖులు వాసుకి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాజీవ్ గాంధీ విగ్రహం తొలగింపు పై దళిత నేత నీలం మండిపాటు

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 04**



ఒంగోలు పట్టణం కబాడీ పాలెం సెంటర్లో 30 ఏళ్ళ క్రితం ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని కూలదోయడం హేయమైన చర్య అని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఒంగోలులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ విగ్రహం కూల్చివేత వెనక అవకాశవాదుల కుట్ర ఉందన్నారు. రహదారులపై అనుమతులు లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేయవద్దని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత కూడా, ఒంగోలులో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలు మొదలు కొణిజేటి రోశయ్య, పొట్టి శ్రీరాములు ఇంకా అనేక దేవుడు విగ్రహాలు అనుమతులు లేకుండా ఏర్పాటు చేశారన్నారు. బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ వద్ద రోడ్డుకు అడ్డంగా పర్మిషన్ లేకుండా ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి రోశయ్య 20 అడుగుల విగ్రహం మునిసిపల్ అధికారులకు కనిపించకపోవడం సిగ్గుచేటన్నారు. రోశయ్య కాంగ్రెస్ పార్టీ నాయకుడే అయినప్పటికీ, రోశయ్య కులానికి ఉన్న విలువ వల్లే, వైసిపి ప్రభుత్వం మారి కూటమి ప్రభుత్వం వచ్చినా రోశయ్య విగ్రహాన్ని కూల్చలేదన్నారు. ప్రజల ఫిర్యాదు మేరకు రోశయ్య విగ్రహం చుట్టూ కట్టిన గ్రైడ్ వాల్ ను మాత్రమే తొలగించారన్నారు. రాజీవ్ గాంధీ కులానికి బెట్టు లేనందున 5 అడుగుల రాజీవ్ గాంధీ విగ్రహాన్ని మునిసిపల్ అధికారులు ముక్కలు ముక్కలు చేశారన్నారు. దళితులు నివసించే కబాడి పాలెంలో 30 ఏళ్ళ క్రితం దళితులు ఏర్పాటు చేసుకున్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగించటం దళితుల భావోద్వేగాలను గాయపరచటమే అన్నారు. ఒంగోలులో సుప్రీంకోర్టు ఆదేశాల కంటే అధికార పార్టీ నాయకుల మాటకే అధికారులు ప్రాధాన్యత ఇస్తున్నారని నీలం నాగేంద్ర మండిపడ్డారు.

## మెగా డిఎస్సీ-2025 పరీక్షల ఉచిత ఆన్ లైన్ శిక్షణ కు దరఖాస్తుల ఆహ్వానం

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 04**

మెగా డిఎస్సీ -2025 పరీక్షల ఉచిత ఆన్ లైన్ శిక్షణకు ప్రకాశం జిల్లాకు చెందిన అర్హులైన బీసీ, ఈడబ్ల్యూఎస్ (ఈబిసి) అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు బి.సి.స్టడీ సర్కిల్, ఒంగోలు సంచాలకులు యం.అంజల, వెల్లడించారు. మెగా డిఎస్సీ -2025 ఉచిత ఆన్ లైన్ శిక్షణకు ధరఖాస్తు చేయు అభ్యర్థులు తప్పని సరిగా టిఈటి లో అర్హత సాధించి ఉండాలన్నారు. అర్హులైన అభ్యర్థులు తమ విద్యార్హత నకళ్లు, టిఈటి మార్కుల నకళ్లు, కులధృవీకరణ పత్రం నకలు, ఆధాయ ధృవీకరణ పత్రం నకలు (సంవత్సరమునకు లక్ష రూపాయలకు మించరాదు). ఆధార్ నకలు, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో జిల్లా కలెక్టరు వారి కార్యాలయము ఎదురుగా ఉన్న గవర్నమెంట్ ఆఫీస్ కాంప్లెక్స్ లోని ఎ.పి.వి.సి.స్టడీ సర్కిల్ లో దరఖాస్తులను అందజేయాలని తెలిపారు. ఇతర వివరములకు ఎ.పి. బి.సి.స్టడీ సర్కిల్, ఒంగోలు, ప్రకాశం జిల్లా ఆఫీసు ఫోన్ నెంబర్-08592-231232. 9989285530, 8985090926 ను సంప్రదించాలని సూచించారు.

## వై.ఎస్ షర్మిల రెడ్డినీ కలిసిన

# కైపు వెంకటకృష్ణారెడ్డి





**దర్శి ఏప్రిల్ 4 పెన్ పవర్**



విజయవాడ సెంట్రల్ పార్టీ కార్యాలయంలో వైఎస్ షర్మిల రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసిన అసంఘటిత కార్మికుల మరియు ఉద్యోగుల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర చైర్మన్ అలాగే దర్శి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కైపు వెంకట కృష్ణారెడ్డి ఈనెల 14వ తారీఖున తాళ్లూరు మండలం గుంటి గంగమ్మ తిరునాళ్లకు ఆహ్వానించడం జరిగింది అందుకుగాను సానుకూలంగా స్పందించారు దర్శి నియోజకవర్గంలో వలస భవన నిర్మాణ కార్మికుల గురించి వివరించడం జరిగింది. అలాగే గత నెల 22వ తారీఖున ఢిల్లీలో జరిగిన కార్యవర్గం సమావేశం గురించి వివరించడం జరిగింది నియోజకవర్గంలో తాగునీటి మరుయు సాగు నీటి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించడం జరిగింది. కూటమి ప్రభుత్వం నియోజకవర్గంలో చేస్తున్న మట్టి ఇసుక దోపిడీ గురించి తెలియజేయడం జరిగింది. దొనకొండ ఇండస్ట్రియల్ కారిడార్ గురించి ఒక కార్య చరణ నిర్వహించాలని తెలియజేయడం జరిగింది. అలాగే దర్శి మండలంలో ఆగిపోయిన ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ విషయము మరియు తాళ్లూరు మండలంలో మొగలిగుండ రిజర్వాయర్ గురించి త్వరలో చేపట్టబోయే కార్యచరణ గురించి వివరించడం జరిగింది. దర్శి నియోజకవర్గం అభివృద్ధిలో కుంటి బడిందని మీ సూచనలతో నియోజకవర్గంలో త్వరలో పెద్ద కార్యచరణ నిర్వహిస్తామని తెలియజేయడం జరిగింది. అలాగే పార్టీ బలోపేతంలో భాగంగా వైసిపి క్రిస్టియన్ సెల్ నాయకుడని పార్టీలో ఆహ్వానించడం జరిగింది.

# కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 04**

ఒంగోలు నగరపాలక సంస్థలో పలు విభాగాల పని చేస్తున్న కార్మికులను 62 సంవత్సరాలు వరకు కొనసాగించాలని, స్థానిక సమస్యలను సిఐటియు ఒంగోలు నగర్ కార్యదర్శి టి. మహేష్ డిమాండ్ చేశారు. స్థానిక ఒంగోలు నగరపాలక సంస్థ నందు పారిశుద్ధ్య 5 మాస్టర్ పాయింట్ల వద్ద కార్మికులతో కలిసి ఉదయం ఐదు గంటలకు నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సిఐటియు ఒంగోలు నగర్ కార్యదర్శి టి. మహేష్ మాట్లాడుతూ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ వివిధ విభాగాల్లో గత 20 సంవత్సరాలు నుండి కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. 16 రోజుల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఆప్కాసులో ఉన్న కార్మికులను కూడా 62 సంవత్సరాలు వయస్సు పరిమితి రిటైర్మెంట్ చేస్తామని, రాతపూర్వక హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అలాగే పది సంవత్సరాల సర్వీస్ ఉన్నవాళ్లకి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకొని పెన్షన్ 4000 రూపాయలు చెల్లిస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రెండు లక్షల రూపాయలు ఇస్తామని రాతపూర్వ హామీలు గత ప్రభుత్వం ఇవ్వటం జరిగిందని అన్నారు. మంచి రోజులు వస్తాయని కార్మికులు సమ్మెకు మద్దతు తెలుపుతూ అధికారంలోకి రావడంతోటే మెరుగైన జీతాలు ఇస్తామని నాడు తెదేపా నాయకత్వం ఉపన్యాసాలు ఇచ్చారని, నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆప్కాస్, ప్రైవేటు ఏజెన్సీ ని రద్దుచేసి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని లేదా మెరుగైన వేతనాలు ఉద్యోగ భద్రతను కల్పించాలని డిమాండ్ చేశారు. గత ఐదు మాసాలు నుండి విధులను ఆపిన మేస్త్రిలను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని మేస్త్రిగా ఉన్న కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని లేని పక్షంలో కార్మికులు అందర్నీ కలుపుకొని పోరాటానికి సిద్ధమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసరావు, యూనియన్ నాయకురాలు కే సామ్రాజ్యం, నగర అధ్యక్ష కార్యదర్శులు జి నరసింహ, టి.విజయమ్మ, నాయకులు రత్నకుమారి, ఎం బాబు,ఆర్ శ్రీనివాసరావు, కె మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా యారవ రమాదేవి

**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్4.**



రాష్ట్రవ్యాప్తంగా రెండవ విడతలో 38 ఏఎంసీ లను భర్తీ చేశారు. ఈ నేపథ్యంలో నేడు ప్రభుత్వం సిద్ధం చేసిన జాబితాలో కనిగిరి ఎయంసీ చైర్మన్ గా యారవ రమాదేవి పేరు వచ్చింది. కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పామూరు మండలం పడమర కట్టకింద పల్లి గ్రామ పంచాయతీ లోని కందులవారి పల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు యారవ శ్రీనివాసులు సతీమణి యారవ రమాదేవి కనిగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నియమించినట్లు రాష్ట్ర పార్టీ నుండి శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ అయ్యాయి. యారవ శ్రీనివాసులు పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీ లో పనిచేస్తూ ఉన్నారు. నిన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో పామూరు మండలంలో తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీ సాధించడంలో యారవ శ్రీనివాసులు కృషి ఎంతో ఉంది. ప్రభుత్వ పెద్దలు కూడా పలు విధాలుగా సమాచారం సేకరించి, పార్టీ కి విధేయులైన వారికి పట్టం కట్టారు అని సమాచారం. కాగా ప్రభుత్వం కొలువు తీరిన గత కొన్ని రోజులుగా కనిగిరి ఎయంసీ చైర్మన్ గా యారవ శ్రీనివాసులు సతీమణి యారవ రమాదేవి పేరు ను ఖరారు చేశారు. కార్యకర్తలకు గుర్తింపు అనేది యారవ శ్రీనివాసులు సతీమణి యారవ రమాదేవి ని కనిగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నియమించడమే నిదర్శనమని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ సందర్భంగా యారవ రమాదేవి మాట్లాడుతూ తనకు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ కు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి మరియు టిడిపి కార్యకర్తలకు జనసేన కార్యకర్తలకు, బీజేపీ కార్యకర్తలకు, కూటమి నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలు కనిగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా యారవ రమాదేవి ని అభినందించారు.

# బొమ్మరిల్లు అనాధ పిల్లలకు మానవతా సంస్థ వితరణ



కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 04

మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం భాగ్యనగర్ నాలుగో లైన్ లో గల బొమ్మరిల్లు అనాధాశ్రమం లో డైరెక్టర్ శిఘాకొల్లి కనకదుర్గ ఆర్థిక సహకారంతో చిన్నారులకు స్కూల్ యూనిఫారం (నూతన వస్త్రాలు) బియ్యం నిత్యవసర వస్తువులు వంట సామాగ్రి ని అందజేశారు.

**సేవా కార్యక్రమాల్లో భాగంగా ...:** కనకదుర్గాదేవి భర్త రామకృష్ణ దాస్ జ్ఞాపకార్థం బొమ్మరిల్లు చిన్నారులకు నూతన వస్త్రాలు నిత్యవసర వస్తువులు వంట సామాగ్రి 35 వేలు విలువ గల సామాగ్రి అందించారు. సేవా కార్యక్రమంలో మారెళ్ళ సుబ్బారావు, మానవతా సేవా సంస్థ ప్రతినిధులు మద్దాల భోజి రెడ్డి, పొదకమూరి శరభలింగాచారి జూలూరి నాగలక్ష్మి, మద్దాల రాధా, టమటం రామిరెడ్డి, ఎం సుధాకర్ రెడ్డి, డి.చంద్రశేఖర్, దన్నారపు మస్తాన్ రావు, చౌదరి కోసూరి శ్రీదేవి, వడ్డెంపూడి సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ ఆవిర్భావ దినోత్సవం

## విజయవంతం చేయండి

## అపి శెట్టి ఉదయ్ శంకర్



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 4**

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవము ఈ నెల 6 తేదీన పార్టీ ఆవిర్భవించి 46 సం రం లో అడుగుడుతున్న సంధర్భంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం లో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని,పార్టీ లో నాయకులు గా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వము లో పనిచేయడం ఎంతో గర్వకారణం,ప్రధాన మంత్రి సారథ్య లో దేశము లో ముఖ్య సంస్కరణల అమలు చేయడం లో భారతీయ జనతా పార్టీ ప్రముఖ పాత్ర పోషిస్తుందని, కాన పార్టీ ఆవిర్భావ దినోత్సవం వాడ, వాడల ఘనంగా నిర్వహించాలని అప్పిశెట్టి కోరారు

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## ఉమ్మడిశెట్టి శ్రీను బిజెపి మండల అధ్యక్షులు



**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్4.**


భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏప్రిల్6 న భారతీయ జనతా పార్టీ నాయకుడు, బూత్ కమిటీ, గ్రామ, మండల స్థాయి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని జయప్రదం చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు ఉమ్మడిశెట్టి శ్రీను పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉమ్మడిశెట్టి శ్రీను మాట్లాడుతూ1980 ఏప్రిల్ 06 న భారతీయ జనతా పార్టీ గా ఆవిర్భవించిందని ఆయన తెలిపారు. పార్టీ పెద్దల ఆదేశాల మేరకు పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో అందరూ కలిసి ఒక పండగలా చేసుకోవాలని ఆయన అన్నారు. ప్రతి కార్యకర్త ఇంటిపై బీజేపీ జెండా ఆవిష్కరణ చేయాలని ఉమ్మడిశెట్టి శ్రీను పిలుపునిచ్చారు.

# జగమెరిగిన జననేత, అణగారిన వర్గాల గొంతుక జగ్జీవన్ రామ్

**దూరదృష్టితో దీర్ఘకాలిక ప్రణాళిక రచనలో తిరుగులేని నాయకుడు.**

**అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు బాబు జగ్జీవన్ రామ్.**

**జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి.స్వరూపరెడ్డి**




**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 4**

దేశంలో బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి మహాత్మా జ్యోతిరావు పూలే,డా. బి. ఆర్. అంబేద్కర్ ఎనలేని కృషి చేశారు. అణగారిన వర్గాల వారికి సరైన న్యాయం జరగాలంటే రాజ్యాధికారం బడుగు బలహీన వర్గాల వారి చేతుల్లో ఉండాలని అంబేద్కర్ బలంగా విశ్వసించారని. ఈ సూత్రాన్ని నమ్మి, ఆచరించిన వారిలో బాబు జగజ్జీవన్ రాం ఒకరని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు ప్ .స్వరూపరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జనవిజ్ఞాన వేదికపై జరిగిన బాబు జగజ్జీవన్ రాం జయంతి వేడుకలో స్వరూపరెడ్డి పాల్గొని ప్రసంగించారు . సాంప్రదాయ రాజకీయ పార్టీలలో పని చేసే టప్పుడు కొన్ని పరిమితులకు లోబడి వ్యవహరించాల్సి ఉంటుందని.ఇందులో ఎవరికీ మినహాయింపు ఉండదన్నారు. జగజ్జీవన్ రాం నాయకత్వం, వ్యక్తిత్వం, సేవ భారతదేశ ప్రజాస్వామిక వ్యవస్థకు, సంస్థకు గొప్ప బలాన్ని చేకూర్చిపెట్టాయన్నారు.భారత రిపబ్లిక్ తొలి లోక్‌సభ (1952)లో ప్రవేశించిన జగ్జీవన్‌రామ్ వరుసగా ఎనిమిదిసార్లు గెలిచారు. ముప్పైమూడు సంవత్సరాలు కేంద్రమంత్రిగా, దేశ ఉప ప్రధానిగా దేశంలో ప్రజారాజ్య నిర్మాణానికి నిరంతరం కృషి సాగించారని ఎర్కొన్నారు. పండిట్ నెహ్రూ నుంచి కార్యదక్షుడిగా మన్ననలను పొంది, అగ్రశ్రేణి నాయకుల్లో ఒకడుగా, భారత స్వాతంత్ర్య ఉద్యమం లోను, నవభారత నిర్మాణంలో ఉదాత్తమైన పాత్ర నిర్వహించిన బాబూ జగ్జీవన్ రామ్, 1908, ఏప్రిల్ 5న బిహార్ రాష్ట్రంలోని షాబాద్ జిల్లా, చాంద్వా గ్రామంలో బసంతీదేవి, శోభిరామ్ దంపతులకు జన్మించారని. అప్పటి సంప్రదాయం ఆచారాల ప్రకారం 8వ ఏటనే బాల్యవివాహం జరిగిందన్నారు. ప్రాథమిక పాఠశాల విద్య ముగిసిన తర్వాత 1928లో ఆయన కాశీని వదలి కలకత్తాకు వెళ్లి అక్కడ 1931లో బిఎస్సీ డిగ్రీని పొందారన్నారు .చదువుకునే రోజుల్లో మదన్ మోహన మాలవ్యా, పండిత గోవింద వల్లభ పంత్‌లతో పరిచయం ఏర్పడిందన్నారు. విద్యాభ్యాసం ముగిసిన తర్వాత బాబూ రాజేంద్ర ప్రసాద్‌తో కలిసి దళితుల సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారన్నారు. 1933లో భార్యా వియోగం జరగడంతో, 1935 జూన్ ఒకటిన కాన్పూర్‌కి చెందిన సంఘసేవకుడు డాక్టర్ బీర్బల్ కుమార్తె ఇంద్రాణిదేవితో జగ్జీవన్‌రామ్ వివాహం జరిగిందని. ఇంద్రాణిదేవి స్వాతంత్ర్య సమరయోధురాలు మాత్రమేగాక, విద్యావేత్తకూడా. స్వాతంత్ర్యోద్యమ కామంతా తోడుగా పోరాడిన వీరిద్దరికీ ఇరువురు సంతానం. కుమారుడు సురేష్. కుమార్తె మీరా. తండ్రి జగ్జీవన్‌రామ్ ఆదర్శాతో కుమార్తె మీరాకుమార్ కేంద్రమంత్రిగా, లోక్‌సభ స్పీకర్‌గా దేశానికి సేవందించారని పేర్కొన్నారు. బీహార్ రాష్ట్ర హరిజన సేవా సంఘ కార్యదర్శిగా పనిచేసారని. బీహార్‌లో భూకంపం సంభవించినప్పుడు మహాత్మాగాంధీతో పాటు జగ్జీవన్ రామ్ సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారన్నారు..డాక్టర్ రాజేంద్రప్రసాద్, టక్కర్ బాబాల ఆశీర్వాదంతో రిజర్వ్‌డ్ నియోజకవర్గం నుంచి నాటి శాసనసభకు ఎన్నికయ్యారన్నారు. 1935 ఇండియా చట్టం కింద రాష్ట్రాల్లో మంత్రివర్గాలు ఏర్పడినప్పుడు బిహార్ రాష్ట్ర మంత్రివర్గంలో ఆయన మొదటిసారి పార్లమెంటరీ కార్యదర్శి అయ్యారని. 1937లో బిహార్ రాష్ట్ర కార్మికశాఖ మంత్రిగా పనిచేశారని. వ్యష్టి సత్యాగ్రహంలో పాల్గొని హజారిబాగ్ జైల్లో ఉన్నప్పుడు ఆయనకు జయప్రకాశ్ నారాయణ్‌తో పరిచయం ఏర్పడిందని. డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, జగ్జీవన్ రామ్, జయప్రకాశ్ నారాయణ్‌లు బిహార్ త్రిమూర్తులుగా పేరు తెచ్చుకున్నారనిపేర్కొన్నారు. 1946లో నెహ్రూ నాయకత్వంలో అవిభక్త భారత్‌లో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వంలో కార్మికశాఖను నిర్వహించారు. 1947లో అంతర్జాతీయ కార్మిక సమావేశంలో పాల్గొని తిరిగివస్తుండగా, బస్రా సమీపంలో ఆయన ప్రయాణం చేస్తున్న విమానం ప్రమాదానికి గురైందని. తీవ్రంగా గాయపడిన ఆయన నెల రోజులపాటు బ్రిటీష్ సైనిక ఆసుపత్రిలో చికిత్స పొందారని తెలిపారు. 1948లో హైదరాబాద్‌లో జరిగిన దళిత వర్గాల మహాసభకు ముదిగొండ లక్ష్మయ్య అధ్యక్షత వహించగా, జగ్జీవన్ రామ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారన్నారు. 1952లో నెహ్రూ మంత్రివర్గంలో తపాలాశాఖను, 1956లో రైల్వేశాఖను నిర్వహించారని. తదనంతరం వ్యవసాయశాఖ మంత్రిగా దేశంలో హరిత విప్లవానికి కారణభూతుడై ఆహార ధాన్యాలను నిల్వ చేయడానికి "భారత ఆహార సంస్థ" (ఎఫ్‌సిఐ), సెంట్రల్ వేర్ హౌజింగ్ కార్పొరేషన్‌లను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు.నెహ్రూ అనంతరం లాల్‌బహదూర్ శాస్త్రీ, ఇందిరాగాంధీ మంత్రివర్గంలో మళ్లీ కార్మిక, ఉపాధి కల్పనాశాఖలు లభించాయని. 1967లో వ్యవసాయశాఖకు మారి వ్యవసాయశాఖను సమర్ధవంతంగా నిర్వహించారన్న పేరు సంపాదించుకున్నారన్నారు.

కాంగ్రెస్ రెండుగా చీలినప్పుడు ఇందిరాగాంధీ పక్షాన ఉంటూ 1969లో బొంబాయిలో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో జగ్జీవన్ రామ్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎంపికయ్యారని. తర్వాతికాలంలో ఆయన రక్షణ మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారన్నారు.1976లో దేశంలో విధించిన అత్యవసర పరిస్థితికి నిరసనగా కాంగ్రెస్ పార్టీకి, మంత్రిపదవికి రాజీనామా చేశారని. తర్వాత కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీ అనే పార్టీని స్థాపించారన్నారు. 1977 లో మొరార్జీదేశాయ్ ప్రధానమంత్రిగా కేంద్రంలో జనతాపార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమయంలో జగ్జీవన్‌రామ్ కేంద్ర రక్షణ శాఖామంత్రిగా విధు నిర్వహించారని తెలిపారు. అంతేగాక, 1979 జనవరి 24న డిప్యూటీ ప్రధానమంత్రిగా జగ్జీవన్‌రామ్ బాధ్యత స్వీకరించారని.



బాబూ జగ్జీవన్ రామ్ ప్రజాభిమానం కలిగిన నాయకులు.సమాజం దళిత జాతుల పట్ల అవలంభించే అంటరానితనం, వారికీ జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటం జరపటానికి దళిత ప్రజలను సంఘటిత పరుస్థూ ఒక కార్యకర్తగా అయన ప్రజా జీవనంలోకి అడుగుపెట్టారన్నారు.

1930 లో గాంధీజీ సత్యాగ్రహోద్యం ఆరంభించినపుడు జగజీవన రామ్ పాల్గొన్నారని. ఎన్నోసార్లు లాఠీ దెబ్బలు తిన్నారని. ఒకవైపు సత్యాగ్రహం, మరోవైపు దళిత సమాజ సంస్కరణ కార్యక్రమం చేపట్టారని పేర్కొన్నారు. 1977 మార్చి 6న గుంటూరులో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగాన్ని వినడానికి గత 38 ఏళ్లలో ఎన్నడూ రానంతమంది జనం వచ్చారని. బాబూజీ గొప్ప వక్త. ఆయనకు ఆంధ్రా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ఇచ్చిసత్కరించిందన్నారు.అలుపెరుగని తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానికి ఇక సెలవంటూ, 1986, జులై 6న తుదిశ్వాస విడిచారని.జీవిత మంతా దేశ సేవకు అంకితం చేసి నవ భారత నిర్మాణంలో నాల్గు దశాబ్దాలు అవిరళ కృషి చేసిన బాబూ జగజ్జీవనరాం పాత్ర చిరస్మరణీయమైనదని స్వరూపరెడ్డి తెలిపారు.

# రీడ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో 15 గ్రామాలలో వయోజన విద్యా కేంద్రాలు ఏర్పాటు

**లిటరసీ ఇండియా ట్రస్ట్ ఆధ్వర్యంలో వయోజన విద్యా కేంద్రాలు ఏర్పాటు.**

**కేంద్రాలకు ప్రారంభోత్సవం చేసిన కొమరోలు యూనియన్ బ్యాంక్ మేనేజర్ షేక్ అబ్దుల్ ఫరూక్.**







**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 4**

కొమరోలు మండలంలోని 15 గ్రామాలలో రీడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం వయోజన విద్య కేంద్రాలను ప్రారంభించారు. యోజన విద్య కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రిడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కొడవటి కంటి బ్లెస్సింగ్ టన్ అధ్యక్షత వహించగా, కొమరోలు యూనియన్ బ్యాంక్ మేనేజర్ షేక్ అబ్దుల్ ఫరూఖ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఆయన వయోజన విద్య కేంద్రాలకు ప్రారంభోత్సవం చేశారు .ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరక్షరాస్యత ను నిర్మూలించి నూరు శాతం అక్షరాస్య సాధించేందుకు నిరక్షరాశ్యులైన వయోజనులను కూడా అక్షరాసులుగా తీర్చిదిద్దవలసిన అవసరం ఉన్నదన్నారు .అందరూ అక్షరాసులైనప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇప్పటికి తమ బ్యాంకు కి వచ్చే ఖాతాదారులలో కొంతమంది సంతకాలు చేయకుండా వేలిముద్రలు వేస్తున్నారని, వారిని చూస్తున్న తనకు ఎంతో బాధ కలుగుతున్నదని తెలిపారు. విజ్ఞాన శాస్త్రం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో సాగుతున్న నేటి సమాజంలో ఇప్పటికీ నిరక్షరాశులు ఉండటం ఎంతో బాధాకరమని తెలిపారు. నిరక్షరాశ్యులయిన వయోజనులందరిని అక్షరాసులుగా తీర్చి దిద్దే ఆశయంతో వయోజన కేంద్రాలు ఏర్పాటు చేయటం అభినందనీయం హర్షనీయమని ఆయన పేర్కొన్నారు .ఆ సందర్భంగా లిటరసీ ఇండియా ట్రస్ట్, రీడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థను ఆయన అభినందించారు . ఆ కార్యక్రమంలో సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన 15 మందికి పలకలు, పుస్తకాలు, లైట్లు, బ్లాక్ బోర్డులు పంపిణీ చేశారు. రీడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బ్లెస్సింగ్ టన్ మాట్లాడుతూ, నిరక్షరాశ్యులయిన వయోజనులకు అనుకూలమైన రాత్రి వేళల్లో కేంద్రాలను నిర్వహిస్తూ వారిని కూడా అక్షరాస్యులను చేసే లక్ష్యంతో వయోజన విద్యా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. అందువ ల్ల నిరక్షరాశ్యులయిన వయోజనులందరూ వయోజన విద్యా కేంద్రాలకు వెళ్లి అక్షరాసులు కావాలని ఆయన కోరారు. ఆ కార్యక్రమంలో వయోజన విద్యా కేంద్రాల కోఆర్డినేటర్లు, టీచర్లు, పాస్టర్ బీజాన్ పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.




# నేడు శీలంవారిపల్లి లో శ్రీరామనవమి వేడుకలు ప్రారంభం

**చంద్రశేఖరపురం, పెన్ పవర్, ఏప్రిల్ 4**

చంద్రశేఖరపురం మండలంలోని శీలంవారిపల్లి గ్రామంలో 40వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీరామనవమి వేడుకలను శ్రీ కోదండరామస్వామి దేవస్థానం లో నిర్వహించుచున్నామని అలాగే శ్రీ శ్రీశ్రీ అంకాలమ్మ పోలేరమ్మ గ్రామ దేవతల ఉత్సవ కార్యక్రమంలను నిర్వహించనున్నట్లు శ్రీ కోదండ రామస్వామి దేవస్థాన కమిటీ నిర్వాహకులు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 5న అంకురార్పణ, సుప్రభాత సేవ, నాదస్వర కచేరి, ఏప్రిల్ 6 న సుప్రభాత సేవ, నాదస్వర కచేరి, ఉదయం 8 గంటలకు పిడుగు బ్రదర్స్ వారి ఆధ్వర్యంలో అల్పాహార విందు మరియు మధ్యాహ్నం అత్యంత వైభవంగా శ్రీ సీతారామస్వామి వారి కళ్యాణ మహోత్సవము అనంతరం కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం, రాత్రి 8 గంటలకు శ్రీ సీతారామ లక్ష్మణస్వామి వారి గ్రామోత్సవం మరియు గ్రామోత్సవంలో భాగంగా కొట్టే నారాయణ బ్రదర్స్ వారి ఆధ్వర్యంలో కోలాటం కార్యక్రమం, ఏప్రిల్ 7న సుప్రభాతం, స్వామి వార్ల వసంత గ్రామోత్సవం అనంతరం వనభోజనాలు, సాయంత్రం లంకా దహనం, రాత్రి 7 గంటలకు స్వామివారి పట్టాభిషేకం అనంతరం కె. వి. నర్సయ్య లక్ష్మమ్మ ప్లస్ జూనియర్ కాలేజీ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇరగని చలపతి రావు మరియు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో హైదరాబాద్ డాన్స్ అకాడమీ వారిచే కూచిపూడి భరతనాట్య కార్యక్రమం. ఏప్రిల్ 8న అంకాలమ్మ పోలేరమ్మ గ్రామ దేవతల పూజలు, రాత్రి 7 గంటలకు అంకాలమ్మ పోలేరమ్మ గ్రామ దేవతల గ్రామోత్సవం, ఏప్రిల్ 9న గ్రామదేవతల నైవేద్యం (పొంగళ్ళు) మొక్కుబడులు సమర్పణ కార్యక్రమంలు నిర్వహించుచున్నామని తెలిపారు. ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కోదండ సీత రామస్వామి వార్లను మరియు శ్రీ అంకాలమ్మ పోలేరమ్మ గ్రామ దేవతలను దర్శించుకుని పూజలు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించగలరని దేవస్థానం నిర్వా హకులు తెలిపారు.

# కురిసిన వర్షం నమోదు చేసే తీరుబాటు లేని తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 4**

గిద్దలూరు తహశీల్దార్ కార్యాలయంలో సిబ్బందికి కురిసిన వర్షం నమోదు చేసే తీరుబాటు లేనట్లు కనిపిస్తుంది. గురువారం నాడు గిద్దలూరులో ఒక మోస్తరు వర్షం కురిసింది. ఎ మోతాదు లో వర్షం కురిసిందో , తహశీల్దార్ కార్యాలయం లో సంబంధిత గుమాస్తా వర్షం యెంత కురిసిందో రీడింగ్ తీసి జిల్లా కార్యాలయానికి సమాచారం ఇస్తూ కార్యాలయంలో ఏర్పాటుచేసిన చార్టులో నమోదు చేసి ఉండాలి కానీ ఆగుమాస్తాకు వర్షం కురిసినట్లు తెలీదేమో వర్షం రీడింగ్ మీ మీ లను చార్టులో నమోదు చేయలేదు. ఇతరత్రా పనిభారం ఉండొఎమోగాని కురిసిన వర్షం నమోదు చేయక పోవటం ఆశ్చర్యం కలిగిస్తుంది.

# అల్లినగరం హైస్కూల్లో ముందస్తు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి ఉపాధ్యాయులు.**

**బాబు జగ్జీవన్ రామ్ దేశానికి, సమాజానికి చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివి.**







**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 4.**

మాజీ ఉప ప్రధాని, భారతరత్న, డాక్టర్ ఆఫ్ సైన్స్ గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ భారత దేశానికి, సమాజానికి ,దళిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని అల్లినగరంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి పేర్కొన్నారు . బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని ఆ పాఠశాలలో శుక్రవారం ముందస్తు జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ నెల ఐదవ తేదీ బాబు జగ్జీవన్ రామ్ జయంతి కాగా, ఆ రోజున ప్రభుత్వము పాఠశాలలకు సెలవు ప్రకటించినందువల్ల శుక్రవారం ఆ పాఠశాలలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి అధ్యక్షత వహించి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప స్వాతంత్ర సమరయోధుడని ,భరతమాత ముద్దుబిడ్డ అని, విద్యార్థి దశలోనే మహాత్మా గాంధీ ఆశయాలకు, ఆయన చేపట్టిన అహింసా మార్గానికి ప్రభావితుడై 1930లో స్వాతంత్ర ఉద్యమం చేపట్టారని అన్నారు. అంటరానితనం నిర్మూలనకు ఎంత గానో కృషి చేశారని, నేడు సమాజం అంటరానితనానికి దూరంగా ఐక్యంగా సమైక్యంగా ప్రజలు జీవిస్తున్నారంటే అందుకు ప్రధాన కారణం బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషి ఫలితమేనని అన్నారు. ఐదు దశాబ్దాల పాటు పార్లమెంట్ సభ్యులుగా, మూడు దశాబ్దాల పాటు కేంద్ర మంత్రిగా, భారతదేశ ఉప ప్రధానిగా పదవులు అలంకరించి ఆ పదవులకు వన్నెతెచ్చారని పేర్కొన్నారు. 1967లో డాక్టర్ ఆఫ్ సైన్స్ గౌరవ డాక్టరేట్ అవార్డు పొందారని, 1968 లో కాన్పూర్ విశ్వవిద్యాలయం ఆయనను డాక్టర్ రేటు తో సత్కరించిందని పేర్కొన్నారు. భరతమాత ముద్దుబిడ్డగా పేరు ప్రఖ్యాతులు పొందిన బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను, ఆయన లక్ష్యాలను భారత ప్రజలు ముఖ్యంగా విద్యార్థులు అమలు చేసి ఆచరించాలని కోరారు .ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఎన్వి నారాయణ, కోటేశ్వరరావు ,చంద్రమోహన్, సుజాత ,ప్రకాశరావు, శివరాం, గురవయ్య, పాఠశాల సిబ్బంది పకీరయ్య, అశ్విని దేవి, ఆ పాఠశాల విద్యార్థులు పాల్గొని జగ్జీవన్ రామ్ కు ఘన నివాళులర్పించారు.

## ర్యాంకర్స్ ను అభినందించిన డైరెక్టర్ షాలినిరెడ్డి



**కందుకూరు పెన్ పవర్,ఏప్రిల్ 4:**

బి. వి. వి. యస్ మెమోరియల్ గ్రాండ్ ఒలింపియాడ్ టెస్ట్ నందు కందుకూరు నాగార్జున ఇంగ్లీష్ మీడియం పబ్లిక్ స్కూలు విద్యార్థులు బి. సుదిక్ష రాష్ట్ర మొదటి ర్యాంకు, యన్. అక్షయ రెండవ ర్యాంకు సాధించడం పట్ల స్కూల్ డైరెక్టర్ వి. షాలిని రెడ్డి అభినందనందించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, బోధించిన అధ్యాపకులకు అభినందనలతో పాటు ధన్యవాదాలు తెలియజేశారు. స్కూల్ ప్రదోనోపాధ్యాయులు డి.బాలబ్రహ్మం, వి.మర్రెడ్డి మాట్లాడుతూ ఐఐటి ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించటం పట్ల ఆనందంగా ఉందని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత ప్రమాణాలు అందుకొనటానికి ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఫలితాలు సాధించిన విద్యార్థులకు, కష్టపడి బోధించిన ఉపాధ్యాయులకు కూడా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతోపాటు, ఐఐటి బోధన సిబ్బంది వై. వెంకటేశ్వర్లు , ఏ.కొండలరావు, పి శ్రీనివాసరావు, సి హెచ్ వి రమేష్, కరణం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ లక్ష్యం ఎమ్మెల్యే ఉగ్ర





**చంద్రశేఖరపురం, పెన్ పవర్, ఏప్రిల్ 3**

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలన్న ఉద్దేశంతోనే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శుక్రవారం నాడు చంద్రశేఖరపురం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో తెలియజేశారు ఈ సందర్భంగా ప్రజా సమస్యలపై మొత్తం 94 అర్జీలు వచ్చాయి అందులో రెవిన్యూ సమస్యలపై 82 అర్జీలు ఇతర ఇతర సమస్యలపై 12 అర్జీలు వచ్చాయి ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ ప్రభుత్వము ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం కోసం ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా ఈరోజు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు కానీ చంద్రశేఖరపురం మండలంలో రెవెన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయని, భూమి లోని ఒకే సర్వే నెంబర్లు జాయింట్ ఎల్పీ నెంబర్లు, పొలం హద్దులు, ఆన్లైన్ మొదలగు సమస్యలు అధికంగా ఉన్నాయని అన్నారు. కుటుంబాలలో కొన్ని సమస్యల వల్ల వారి మధ్య భాగ పంపకాలు జరుగుతాయని వారి పొలమును వారికి ఆన్లైన్ చేయుటకు రెవెన్యూ అధికారులు ఎందుకు ఇబ్బంది పడుతున్నారో అర్థం కావటం లేదని అన్నారు మీరు ఇలాగే చేస్తే తరువాత ఇబ్బంది పడతారని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం 250 మంది నా దగ్గరకు వస్తే రికార్డులు తీసుకొని సెక్రెటరీ కి వెళ్లి ఒకే రోజు 115 మందికి చెక్కులు ఇప్పించడం జరిగిందని అన్నారు. ఇప్పటికైనా రెవిన్యూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ అర్హత ఉన్న ప్రతి రైతు భూమి సమస్యను పరిష్కరించాలని, మీరు పరిష్కరించని ఎడల నేనే వచ్చి ప్రజా సమస్యల పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలను ఎన్ని రోజులలో పరిష్కరిస్తారో తెలియజేయాలని అన్నారు సమస్య పరిష్కారం కానీ ఎడల ప్రజల నుండి నాకు కంప్లేటు రాకుండా చూసుకోవాలని అన్నారు . ఏ కారణం చేత సమస్యను పరిష్కరించలేకపోయామనే విషయాన్ని మరలా జరుగు ప్రజా దర్బార్ కార్యక్రమంలో తెలియపరచాలని రెవెన్యూ అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో డి ఎల్ డి వో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బొమ్మన బోయిన వెంగయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు, రెవిన్యూ అధికారులు, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సంతమాగులూరు ఏఎంసీ ఛైర్మన్ గా తేలప్రోలు రమేష్

## మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు రమేష్ కృతజ్ఞతలు



**రిపోర్టర్ సంతమాగులూరు, పెన్ పవర్ ఏప్రిల్ 04**

సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవికి కుందుర్రు గ్రామానికి చెందిన తేలప్రోలు రమేష్ నియమితులయ్యారు. ఈమేరకు శుక్రవారం ప్రభుత్వం విడుదల చేసిన రెండో జాబితాలో ఆయన పేరు ఖరారు చేశారు. ఇక రమేష్ రాజకీయ ప్రస్థానం విషయానికి వస్తే.. గత ముప్పై ఏళ్లుగా క్రియాశీలక రాజకీయాల్లో ఉన్నారు. దివంగత మంత్రి గొట్టిపాటి హనుమంతరావు నుంచి నేటి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వరకు గొట్టిపాటి కుటుంబానికి విధేయులుగా ఉన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా గొట్టిపాటి వెన్నంటే ఉంటూ వారి అడుగు జాడల్లో నడిచారు. మంత్రితో ఆయన కుటుంబానికి ప్రత్యేక అనుబంధం ఉంది. రమేష్ తొలి నుంచి పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటూ వస్తున్నారు. సంతమాగులూరు మండలంలో పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తున్నారు. పార్టీ అధికారంలో లేని సందర్భాల్లో ఆర్థికంగా చితికిన కార్యకర్తలకు అండగా నిలిచి, నూతనోత్సాహం నింపారు. గొట్టిపాటి ప్రోత్సాహంతో మండలంలోని నేతల మధ్య నెలకొన్న అంతర్గత మనస్పర్థలను తొలగించి, అందరినీ ఒక తాటిపైకి తీసుకువచ్చారు. ఇలా.. అన్ని రకాలుగా ఆయన పనితీరును మెచ్చిన అధినాయకత్వం టీడీపీ బాపట్ల పార్లమెంటు అధికార ప్రతినిధి పదవిని అప్పగించారు. అదే ఉత్సాహంతో 2024లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అద్దంకి నియోజకవర్గ పరిధిలోని సంతమాగులూరు మండలంలో టీడీపీ మెజారిటీ సాధించడంలో తనవంతు పాత్ర పోషించి అధిష్టానం దృష్టిలో మరోసారి పడ్డారు. ఈసారి ఏకంగా ఏఎంసీ ఛైర్మన్ పదవి కట్టబెట్టారు.ఆయన ఆ పదవికి అన్ని విధాలా అర్హులని భావిస్తున్నారు. ఏఎంసీ ఛైర్మన్ గా ఎన్నికైన రమేష్ ను ఫోన్ ద్వారా సంప్రదించగా..తనపై నమ్మకం ఉంచి ఏఎంసీ ఛైర్మన్ గా ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లకు ధన్యవాదాలు చెప్పారు. తనకు పదవి రావడానికి తన పేరు సిఫార్సు చేసిన రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సంతమాగులూరు మండలం కూటమి నేతలు, కార్యకర్తలు, ప్రజలకు రుణపడి ఉంటానని చెప్పారు. రైతులకు అందుబాటులో ఉంటూ, వారికి వ్యవసాయ మార్కెట్ ద్వారా మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



**రమేష్ కు అభినందనలు వెల్లువ**

సంతమాగులూరు ఏఎంసీ ఛైర్మన్ పదవికి తేలప్రోలు రమేష్ ఎంపిక కావడం పట్ల స్వగ్రామం కుందుర్రులో హర్షం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు మిఠాయిలు పంచారు. మండలంలోని కూటమి నేతలు, కార్యకర్తలు, అధికారులు, శ్రేయోభిలాషులు పలు సామాజిక మాధ్యమాలు, ఫోన్ల ద్వారా రమేష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అర్హులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

**సిపిఎం కార్యదర్శి బాబురావు**



**వేటపాలెం, పెన్ పవర్, ఏప్రిల్ 04**

అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ శుక్రవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన వేటపాలెం మండలంలో చాలామంది నిరుపేదలు ఉన్నారన్నారు నివేశ స్థలాలు లేకుండా జీవితాలు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు సర్వోదయ కాలనీ ఇందిరా కాలనీ ప్రాంతాలలో తరతరాలుగా జీడిబట్టి కార్మికులుగా జీవిస్తున్నారన్నారు చిన్నపాటి గుడిసెల్లో రెండు మూడు కాపురాలు చేస్తున్నారని చెప్పారు చాలామందికి ఆధార్ కార్డులు లేవన్నారు వీరందరినీ గుర్తించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాలకు అర్హత సాధించే విధంగా అధికారులే చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంటుందని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మచ్చా అయ్యప్ప రెడ్డి లక్ష్మీ శ్రావణి రవణమ్మ బుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిషేధం దానివల్ల కలిగే సమస్యలపై అవగాహన సదస్సు..!





**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, మచిలీపట్నం, ఏప్రిల్, 04:**

కృష్ణాజిల్లా కలెక్టర్ ఆదేశం ప్రకారం గ్రామస్థాయి పరిధిలో చల్లపల్లి మండలం లక్ష్మీపురం పంచాయతీ ,లక్ష్మీపురం 3 సచివాలయం పరిధిలో గల అంగన్వాడి కేంద్రం నందు లక్ష్మీపురం సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు, పంచాయతీ సెక్రెటరీ అధ్యక్షతన బాల్యవివాహాలు నిషేధం మరియు దానివల్ల ఎదురయ్యే సమస్యల గురించి చర్చించుట ద్వారా మనం కొంత అవగాహన కల్పించగలం. అలాగే బాలల రక్షణ, కౌమార దశలో బాలబాలికలకు అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.. అలాగే గ్రామస్థాయి పర్యవేక్షణ కమిటీ ఏర్పాటుచేసి పిల్లల సంక్షేమం మరియు కౌమార సమస్యలపై పిల్లలు కుటుంబాలకు సలహాలు ఇవ్వడం జరిగినది. అందుకుగాను ప్రతినెలా మొదటి శుక్రవారం మరియు మూడవ శుక్రవారం గ్రామస్థాయిలో గ్రామ పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేసి , సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కమిటీ నందు సచివాలయ సిబ్బంది. అంగన్వాడి కార్యకర్తలు , ఆశా కార్యకర్తలు , గ్రామస్థాయి ప్రజలు పాల్గొనడం జరిగింది మహిళా పోలీస్ దుర్గ భవాని అంగన్వాడి కార్యకర్తలు సరిత సుజాత రోజా రాణి లీలావతి ఆశా కార్యకర్తలు నాగలక్ష్మి లతోపాటు కిషోర్ బాలికలు పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## చీరాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా కౌతరపు జనార్ధన

**శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య**

**చీరాల,పెన్ పవర్,ఏప్రిల్ 04**

చీరాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా వేటపాలెం మండలం కొత్తపేట మాజీ ఉప సర్పంచ్ కౌతరపు జనార్ధన నియమితులయ్యారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, సీఎం చంద్రబాబు నియామక ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరు మాలకొండయ్య కౌతరపు జనార్ధన కు శుభాకాంక్షలు తెలిపారు.



## కందుకూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వలేటి. శ్రీదర్ నాయుడు





**కందుకూరు, పెన్ పవర్ ఏప్రిల్ 4**

కందుకూరు బార్ అసోసిమేషన్ ఎన్నికలు ఎలక్షన్ అధికారి సీనియర్ న్యాయవాది తల్లిపనేని గోపాల కృష్ణ మూర్తి అధ్యక్షతన కందుకూరు బార్ అసోసియేషన్ హల్ నందు నిర్వహించారు. ఈ ఎన్నికల నందు బార్ అసోసియేషన్ ఆధ్యక్షుడిగా వలేటి. శ్రీదర్ నాయుడు , వైస్ ప్రెసిడెంట్ గా శింగరాజు పవన్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. జాయింట్ సెక్రటరీగా సి హెచ్. రవీంద్రనాద్, లైబ్రేరియన్ గా సింహాద్రి జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా షేక్ యాసిన్ బాషాలు ఎన్నిక అవడం జరిగినది. ఈ ఎన్నిక నందు సీనియర్ న్యాయవాదు పై న సన్నెబోయిన శ్రీనివాసులు,బి బాస్కర్ రావు, రాజయ్య, ఎన్నిక కాబడిన అభ్యర్థులకు లక్ష్మీనారాయణ,, బెజవాడ కృష్ణయ్య, మురశి కృష్ణ, హరికృష్ణ, ప్రసాద్ రెడ్డి తిరుమలరావు, హరికోటేశ్వరరావు, తదితరన్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.

## అర్థమయ్యే రీతిలో బోధించాలి: సబ్ కలెక్టర్

**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 4:**

విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేపట్టాలని కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ సూచించారు. పట్టణంలోని అమలనాధుని వారిపాలెం ప్రాధమిక పాఠశాలను సబ్ కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ విద్యార్థులతో మమేకమై వారి సమస్యలు తెలుసుకోవడంతో పాటు చదువు ఎలా సాగుతుందో పరిశీలించారు. ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తెస్తే పరిష్కరిస్తానని, ఉన్నత చదువులు చదివి సమాజ హితానికి దోహదపడాలని విద్యార్థులకు అమె ఉద్బోధించారు. ఈ సందర్భంగా సదరు పాఠశాలలో వివిధ తరగతులు చదువుతున్న 20 మంది విద్యార్థులకు ఆధార్ లేదని ఆమె గుర్తించారు. దానికి సంబంధించి తగు చర్యలు తీసుకోవాలని అక్కడే ఉన్న మున్సిపల్ కమిషనర్ అనూషకు సూచనలు చేశారు. పిల్లలకు పుట్టిన తేదీ ధృవపత్రాల సమస్యకు ప్రత్యామ్నాయం చూడాలని మున్సిపల్ సిబ్బందిని ఆమె ఆదేశించారు. పాఠశాల తరగతి గదులను విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వారి వెంట కందుకూరు మండల విద్యాశాఖ అధికారి కె. సుబ్బారెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.







# అకాల వర్షాలకు నేల కొరిగిన పండ్లతోటలు

ఊహించని నష్టాల ఊబిలో రైతాంగం.
బ్రాహ్మణపల్లి పంచాయతీలో నేలకొరిగిన 12మంది రైతులు 30 ఎకరాల సాగుచేసిన అరటి తోటలు -పంట నష్టాలను అంచనా వేసి ఆదుకోవాలంటూ రైతులు అభ్యర్థన.
అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించి నివేదికను ప్రభుత్వానికి పంపిన ఉద్యానవన శాఖ అధికారిని విష్ణుప్రియ.







**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 4**

కొమరోలు మండలంలో గురువారం రాత్రి కురిసిన అకాల వర్షాలకు రైతులు సాగుచేసిన పండ్ల తోటలు దెబ్బతిని రైతులను నష్టాల ఊబిలో ముంచేశాయి. గురువారం రాత్రి మెరుపులు ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది. అకాల వర్షానికి పండ్ల తోటలు దెబ్బతిన్నాయి .కొమరోలు మండలం బ్రాహ్మణపల్లి పంచాయతీలోని బ్రాహ్మణపల్లి, పామూరు పల్లి ,గోనెపల్లి తదితర గ్రామాలకు చెందిన రైతులు అరటి తోటలను సాగు చేశారు. తోటలు ఏపుగా పెరిగి గెలలు వస్తుండగా గురువారం కురిసిన అకాల వర్షం అరటి తోటలపై కన్నెర్ర చేసి రైతులకు కన్నీళ్లు మిగిల్చింది. భారీ వర్షాలు, గాలులకు అరటి తోటలు ధ్వంసం అయ్యాయి .చెట్లు ఎక్కడికక్కడ విరిగిపడ్డాయి. దీనితో రైతులు తీవ్రంగా నష్టపోయి కష్టాల కడలిలో ఉన్నారు. భారీ అకాల వర్షాల నష్టపోయిన పండ్ల తోటలను గిద్దలూరు ఉద్యానవన శాఖ అధికారిని విష్ణు ప్రియ శుక్రవారం సందర్శించి పరిశీలించారు .ఆ సందర్భంగా దెబ్బతిన్న అరటి తోటల పంటలను ప్రాథమిక అంచనా వేసి 12 మంది రైతులు 30 ఎకరాలలో సాగు చేసిన అరటి తోటలు దెబ్బతిన్నాయని వివరిస్తూ ప్రభుత్వానికి నివేదిక పంపించానని ఆమె తెలిపారు. జరిగిన పండ్ల తోటల నష్టాలను త్వరలో ప్రభుత్వం సూచనల మేరకు ఎన్యుమరేషన్ చేయించి పూర్తి నివేదికను ప్రభుత్వానికి పంపించి, రైతులకు తగు న్యాయం చేసేందుకు కృషి చేస్తానని విష్ణు ప్రియ తెలిపారు. కాగా అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న తమ పంటలకు పూర్తిస్థాయి నష్టపరిహారం కల్పించి తమను ఆదుకోవాలని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## డ్రాపవుట్స్ లేకుండా చూడాలి - జిల్లా కలెక్టర్ ఆదేశం







**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 04**

బడి వయస్సు పిల్లలందరూ బడిలో ఉండేలా, వారిలో రక్తహీనత లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియా అధికారులకు స్పష్టం చేశారు. శుక్రవారం ఆమె అధ్యతన జిల్లా స్థాయి బంగారు బాల్యం కమిటీ సమావేశం జరిగినది. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ నెలలో పాఠశాలలు ముగుస్తున్నందున పిల్లలందరూ వేసవి సెలవుల అనంతరం తిరిగి వచ్చేలా ప్రత్యేకంగా దృష్టి సారించాలని కలెక్టరు దిశా నిర్దేశం చేశారు. డ్రాపవుట్స్ లేకుండా చూడాలని ఆదేశించారు. ఎవరైనా పిల్లలు బడి మానేస్తే అందుకు కారణాలను కూడా నిర్దిష్టంగా పరిశీలించాలన్నారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో అవసరమైన టాయిలెట్లు, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో కల్పించాలని ఆదేశించారు. ఈ నెల 5వ తేదీ నుంచి 25వ తేదీ వరకు 7వ విడత పోషణ్ పక్వాడ కార్యక్రమం ఉన్నందున పిల్లలలో పోషకాహార లోపాన్ని నివారించడం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె చెప్పారు. కిశోరి బాలికల ఆరోగ్యం, ఆహారం, జీవన శైలి వ్యక్తిగత పరిశుభ్రత పైన ప్రత్యేక అవగాహన కల్పించాలని కలెక్టరు ఆదేశించారు. పాఠశాలలో అయితే ఈ దిశగా అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా మహిళా టీచర్లను గుర్తించాలని చెప్పారు. డ్రాపవుట్ పిల్లలు ఉన్నట్లయితే దానికి ఆయా విషయాలలో అవగాహన కల్పించేలా ప్రత్యేక మెంటార్లను గుర్తించాలన్నారు. రక్తహీనత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆధార్ కార్డు లేని చిన్న పిల్లలకు సత్వరమే వాటిని జారీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బంగారు బాల్యం సాధన దిశగా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టరు ఆదేశించారు. బంగారు బాల్యం కార్యక్రమానికి అవార్డు వచ్చినందుకు కమిటీ సభ్యులు ఈ సందర్భంగా కలెక్టరును సన్మానించారు. ఈ సమావేశం లో ఐసిడిఎస్ పిడి హేనా సుజన్, ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, డిఎంహెచ్ఓ వేంకటేశ్వర్లు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, బిసీ సంక్షేమ అధికారి అంజల, గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, మైనారిటీ సంక్షేమ అధికారి పార్ధసారథి, దివ్యాంగ సంక్షేమ సహాయ సంచాలకులు అర్చన, డిఇఓ కిరణ్ కుమార్, డీపీఓ వెంకట నాయుడు, జడ్పీ సిఇఓ చిరంజీవి, కార్మిక శాఖ డిప్యూటి కమిషనర్ గాయత్రి దేవి,డిసిహెచ్ఎస్ సూరిబాబు, స్టెప్ సి.ఈ.ఓ శ్రీమన్నారాయణ, డీఆర్డీఏ పిడి నారాయణ, డిసిపిఓ దినేష్ కుమార్, బిఐడి సైమన్ విక్టర్, బంగారు బాల్యం నోడల్ అధికారి వెంకటేశ్వరరావు, సార్డ్స్ స్వచ్చంద సంస్థ ప్రతినిధి ఆర్. సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# తెలుగు జాతికి ఆయువుపట్టు బాపట్ల








**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 3:**
తెలుగు జాతికి ఆయువుపట్టు లాంటిది బాపట్ల జిల్లా. తెలుగు రాష్ట్ర అవతరణకు ఇక్కడే పునాదులు పడ్డాయి. తెలుగు సాహిత్యం ఇక్కడే ఓనమాలు దిద్దుకుంది. తెలుగు పద్యం బాపట్ల జిల్లాలోనే పుట్టింది. తెలుగు లిపి కూడా బాపట్ల జిల్లాలోనే పురుడు పోసుకుంది. తెలుగు తల్లికి కూడా బాపట్లే పుట్టినిల్లు. ఆంధ్రుల చరిత్ర కూడా బాపట్ల జిల్లాలోనే ప్రారంభమైంది. ఈ విధంగా తెలుగు వారి వైభవానికి బాపట్ల ముత్యాల పందిరి వేసిందనీ ఏపీ మానవ వనరుల అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక డైరెక్టర్ జనరల్ డి.చక్రపాణి చెప్పారు. ఆంధ్ర మహాభారతాన్ని బాపట్ల కు చెందిన ఎర్రాప్రగడ గట్టెక్కించారని అద్దంకి చెందిన పద్య కవి డివిఎం సత్యనారాయణ చెప్పారు. బౌద్ధానికి పెద్దపీట వేసి,ఆచార్య నాగార్జునుడి జన్మస్థలంగా భాసిల్లుతున్నది బాపట్ల జిల్లా అని ఆయన వివరించారు. బాపట్ల జిల్లా తృతీయ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్లో జరిగింది. సభకు ఆర్ట్స్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ డబ్ల్యూ ఏ జి కే మూర్తి అధ్యక్షత వహించారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి, సుశీల కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కరస్పాండెంట్ ప్యార్లీ సునీల్ కుమార్, సెర్చ్ కార్యదర్శి సి హెచ్ పార్థసారథి, ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, ఉపాధ్యాయ నాయకులు గురజాల శ్రీనివాసరావు, తెలుగు పండితులు పరిమి సుబ్రహ్మణ్యం శాస్త్రి,విశ్రాంత రైల్వే ఉద్యోగి మానం అప్పారావు, నాయకులు ఉమా రెడ్డి రామారావు, సీనియర్ సిటిజన్స్ నాయకులు జీవి బ్రహ్మం, శ్రీహరి రావు, బందా బాబు,జన విజ్ఞాన వేదిక కార్యదర్శి యాజలి భాస్కరరావు, మాజీ కౌన్సిలర్ జిట్టా కన్యాకుమారి, యోగా గురువు ధూళిపాళ్ల శైలజ, చిత్రకారుడు జీవి, రావూరి నరసింహ వర్మ, మాజీ సైనికుల సంఘం నాయకులు కృష్ణారావు, విశ్రాంత తాసిల్దారులు సత్యనారాయణ, విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బాపట్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయ భవనాలు నిర్మింపజేసిన చక్రపాణిని పట్టణంలోని పలు సంఘాల వారు ఘనంగా సన్మానించి, ఆయన సేవలను కొనియాడారు.

## ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 3:**
బాపట్ల పట్టణం లోని ఎమ్మెల్యే నివాసంలో కర్లపాలెం మండలంలో అర్హులైన 5 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడ సంక్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు కర్లపాలెం మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన నక్కల గోపిచంద్ కి రూ. 3,24,082/-

కర్లపాలెం మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన మల్లారపు వాసుదేవరావు కి రూ. 1,38,243/-

కర్లపాలెం మండలం పేరలి గ్రామానికి చెందిన దబ్బకూటి నాగయ్య కి రూ. 60,000/-

కర్లపాలెం మండలం గణపవరం గ్రామానికి చెందిన గూడూరి శేషగిరిరావు కి రూ. 50,524/-

కర్లపాలెం మండలం కర్లపాలెం గ్రామానికి చెందిన షేక్ జమిల్లా బేగం గారికి;రూ. 47,567/-అందించారు ఈ కార్యక్రమంలో కర్లపాలెం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు భూపతిరావు బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి నక్కల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉర్దూ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలు







**పెన్ పవర్, ఏప్రిల్ 4,అద్దంకి**
నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామంలోని ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి వేమవరపు కోటేశ్వరరావు, రెండవ విద్యాశాఖ అధికారి దినేష్ కుమార్ లు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో విద్యార్థులకు చక్కని విద్యా బోధనలు అందించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఆయన అభినందించారు దీంతోపాటు వారికి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించటం ఆనందాయకమన్నారు. పిల్లల చదువు మీద ఆసక్తి ఎక్కువగా తల్లి పై ప్రభావం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ శ్రీమతి ష నిషా ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదర్ బేబీ, ఉపాధ్యాయులు ఎం శ్రీనివాసరెడ్డి, కృష్ణమోహన్,ఆంజనేయులు,జిలాని, తదితరులు పాల్గొన్నారు.

## నాగేశ్వరరావు పేటలో ధార్మిక కార్యక్రమాలు పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, ఏప్రిల్,04:**
స్వగ్రామమైన బంటుమిల్లి మండలం నాగేశ్వరరావు పేటలో ఈ నెల 8 వతేదీ నుంచి 11 వతేదీ వరకు 4 రోజుల పాటు ధార్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ తెలిపారు. గురువారం ఉదయం తితిదే ధర్మప్రచార పరిషత్ కరపత్రాలను పెడన దేవాంగుల కళ్యాణ మంటపం లో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. తన తండ్రి కాగిత వెంకట్రావు తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ గా ఉన్న సమయంలో నాగేశ్వరరావు పేటలో తిరుమల తిరుపతి దేవస్థానం పక్షాన పెద్ద ఎత్తున ఆధ్యాత్మిక కార్యక్రమాలుజరిగాయన్నారు. మళ్ళీ చాలా కాలం తర్వాత ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఈ నాలుగు రోజుల పాటు ఆధ్యాత్మిక వేత్తలతో ధార్మిక ఉపన్యాసాలు,భజనలు, కుంకుమ పూజలు జరుగుతాయన్నారు. తితిదే ధర్మప్రచార పరిషత్ ధర్మాచారిణి జొన్నలగడ్డ మాధవి,ఫణి శాస్త్రి ఉపన్యాసాలు ఏర్పాటు చేసారన్నారు. చివరిరోజు 11 వతేదీ ఉదయం 10 గంటలకు వంద మంది ముత్తైదువులతో సామూహిక కుంకుమార్చన నిర్వహిస్తామన్నారు. ఈ కుంకుమార్చన లో పాల్గొన్న మహిళలకు తిరుమల తిరుపతి దేవస్థానం వారు పంపిన అమ్మ వారి రూపు బహూకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎవరైనా పాల్గొనవచ్చన్నారు. సమాజంలో ఆధ్యాత్మిక చింతన పెంపొందించేందుకు, శ్రీరామచంద్రుని దివ్య తత్వం ప్రజలకు మరో సారి తెలిపేందుకు తితిదే ధర్మప్రచార పరిషత్ ఈ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మప్రచార పరిషత్ ప్రతినిధి తురగా ప్రసాద్, తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మాచారిణి జొన్నలగడ్డ మాధవి,పెడన మునిసిపల్ కమిషనర్ గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిపాలెం ధ్వజస్తంభం ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి





**పెన్ పవర్ కారంపూడి ఏప్రిల్ 4వ**
కారంపూడి మండలం పెద్దకొదమగుండ్ల పంచాయతీ పరిధిలో గల రెడ్డిపాలెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమంలో పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురజాల నియోజకవర్గ వైసీపీ నాయకులు యనముల. మురళీధర్ రెడ్డి, మాచర్ల నియోజకవర్గ వైసీపీ నాయకులు బోమ్మిరెడ్డి. సుబ్బారెడ్డి, కారంపూడి మండల మాజీ ఎంపీపి మేకల. శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు మందల. అంజిరెడ్డి, యువజన నాయకులు అల్లు. వెంకటేశ్వరరెడ్డి, సోషల్ మీడియా కన్వినర్ జక్కిరెడ్డి. నాగిరెడ్డి . బొమ్మిన అల్లయ్య.తదితర మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు "శక్తి యాప్" గురించి విస్తృత అవగాహన కల్పిస్తున్న శక్తి బృందాలు





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్3:**
తక్షణ పోలీస్ సహాయం కోసం మహిళలు "శక్తి యాప్" వినియోగించుకునే విధానం గురించి జిల్లాలోని శక్తి బృందాలు విస్తృత అవగాహన కల్పిస్తున్నాయి. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు బాపట్ల పట్టణ ఎస్ఐచంద్రావతి ఆద్వర్యంలోని శక్తి బృందం శుక్రవారం బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాలలోని విద్యార్థినిలకు "శక్తి యాప్" గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సుమారు 200 మంది విద్యార్థినిలు పాల్గొన్నారు. కొందరు విద్యార్థినీలను ఎంపిక చేసి వారితో శక్తి వారియర్ గ్రూప్ లను ఏర్పాటు చేసి గ్రూప్ యొక్క ప్రత్యేకతలను వివరించారు. ఈ సందర్భంగా మహిళా ఎస్ఐ మాట్లాడుతూ "శక్తి యాప్" మహిళల భద్రత కొరకు రూపొందించబడిందన్నారు. అత్యవసర పరిస్థితులలో పోలీస్ తక్షణ సహాయం అవసరమైనప్పుడు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. శక్తి యాప్ లోని ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేస్తే క్షణాల్లో సమీపంలోని పోలీసులకు సమాచారం చేరుతుందన్నారు. ఫోన్ లొకేషన్ ఆధారంగా 10 నిమిషాలలో పోలీసులు బాధితుల వద్దకు చేరుకొని వారికి భద్రత కల్పిస్తారన్నారు. దీనిలోని హ్యాండ్ షేక్ ఆప్షన్ ను ఇనేబుల్ చేసుకుంటే ఆపద సమయంలో ఫోన్ ను షేక్ చేస్తే చాలు దగ్గరలోని పోలీసులకు సమాచారం వెళుతుందన్నారు. మహిళలు ఒంటరిగా ప్రయాణం చేసే సమయంలో యాప్ లోని సేఫ్ ట్రావెల్ అను ఆప్షన్ ఎంచుకొని దానిలో ఎక్కడ నుండి ఎక్కడికి వెళుతున్నారు అను వివరాలు నమోదు చేస్తే వెళుతున్న మార్గాన్ని కంట్రోల్ రూమ్ నుండి ట్రాక్ చెయ్యబడుతుందన్నారు. వెళ్లవలిసిన మార్గంలో కాకుండా వేరే మార్గంలో వాహనం వెళుతుంటే వెంటనే దగ్గరలోని పోలీసులకు సందేశం వెళుతుందని క్షణాల్లో పోలీసులు బాధితురాలు ఉన్న ప్రదేశానికి చేరుకొని రక్షణ కల్పిస్తారని తెలిపారు. ప్రతీ మహిళా "శక్తి యాప్" ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. అత్యవసర సమయంలో మహిళల రక్షణకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందన్నారు. మన భద్రత మన చేతుల్లోనే ఉందిని తెలిపారు.

## చీరాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కి అభినందనలు తెలిపిన జనసేన నాయకులు





**వేటపాలెం, పెన్ పవర్, ఏప్రిల్ 04**
చీరాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నియమితులైనటువంటి తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కౌతారపు జనార్దన్ కి అభినందనలు తెలియజేసిన చీరాల జనసేన నాయకులు ఆర్కే నాయుడు , తోట అశోక చక్రవర్తి మరియు ఉమ్మడి ప్రకాశం జిల్లా చేనేత వికాస విభాగ ప్రధాన కార్యదర్శి దోగుపర్తి లలిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్లలచెరువు లో ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

**పెన్ పవర్ , ఏప్రిల్ 4, అద్దంకి**
నరసరావుపేట పట్టణంలోని మ్యాక్స్ కేర్ నేత్ర వైద్యశాల వారు వైద్యాధికారి రామలింగారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వెల్లలచెరువు గ్రామంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో సుమారుగా 200 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో కొంతమందికి కంటి శుక్లాలు, పొరలు, చూపు మందగించిందని వైద్యులు నిర్ధారణ చేశారు. కొంతమందికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వైద్య శిబిరానికి సహకరించిన గ్రామానికి చెందిన షేక్ బాషా, మాక్స్ కేర్ కంటి వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు



# శిథిలావస్థకు చేరిన ధ్వజస్తంభం

**వందల ఎకరాలు ఉన్న అభివృద్ధి మాత్రం సున్నా**

**బెల్లంకొండ కోదండ రాముల స్వామి వారి దేవాలయంలో వింత పరిస్థితి**



**బెల్లంకొండ ఏప్రిల్ 4 పెన్ పవర్**

బెల్లంకొండ గ్రామ శివారులో వేంచేసి ఉన్న శ్రీ కోదండ రామాలయం దశాబ్దాల క్రితం అప్పటి ధర్మకర్తలు స్వామివారిని ప్రతిష్టించి ధ్వజస్తంభం ఏర్పాటు చేశారు తరువాత దేవాలయాన్ని ఎండోమెంట్ పరిధిలో తీసుకొని స్వామివారిని కొన్ని వందల ఎకరాలు కూడా ఎండోమెంట్ వారు స్వాధీనం చేసుకున్నారు అయినప్పటికీ స్వామివారి ప్రాంగణంలో కానీ ఎటువంటి అభివృద్ధి నోచుకోకుండా అప్పటికి ఇప్పటికీ అదేవిధంగా స్వామి వారి దేవాలయం ఉండడం స్వామివారి ధ్వజస్తంభం కూడా శిథిలా వ్యవస్థకు చేరడం చూసి గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు ఒకవైపు ప్రభుత్వం సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తూ ఆలయాల అభివృద్ధికి ముందడుగు వేస్తుంటే బెల్లంకొండ మండలంలో మాత్రం వింత పరిస్థితి ఏర్పడుతుంది ఆదాయం ఉన్న గుళ్లకు మాత్రమే అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ ఆదాయం లేని గుళ్లను కనుచూపు మేరకుడా చూడటం లేదు దేవాలయం పరిసర ప్రాంతాల్లో మందుబాబులు హంగామా చేస్తున్న నామమాత్రంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు మాత్రం ఆహంగామని చూడలేకపోతున్నాయి అధికారులు ఇప్పటికైనా శిథిలావస్థకు చేరిన జీవదాస్తంభం తీసివేసి నూతన ధ్వజస్తంభం ఏర్పాటు చేయాలని కొన్ని సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన రాములవారి దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



**రానున్న విద్యా సంవత్సరం నుంచే**

# తల్లికి వందనం

**- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**- 309 విద్యార్థినులకు అసిస్ట్ సంస్థ ద్వారా ఉచితంగా సైకిళ్ల పంపిణీ**

**- కోటి 38 లక్ష మేర సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ**








**పెన్ పవర్, ఏప్రిల్ 4 ,అద్దంకి**

వచ్చే విద్యా సంవత్సరం నుండి తల్లికి వందనం పథకాన్ని అమలు చేయనున్నట్లు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఈ పథకం ద్వారా కుటుంబం లో ఎంత మంది చదువుకునే పిల్లలు ఉంటే వారి తల్లులకు ఏడాదికి 15 వేల రూపాయలను ప్రభుత్వం చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. ఏపీలో పాఠశాల విద్యను దేశంలోనే నంబర్ 1 స్థానంలో నిలిపే దిశగా రాష్ట్ర ప్రభుత్వం, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. నియోజకవర్గ కేంద్ర మైన అద్దంకిలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం నాడు 309 మంది విద్యార్థినులకు ఉచితంగా కొత్త సైకిళ్లను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పంపిణీ చేశారు. చిలకలూరిపేటకు చెందిన అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ సాయంతో సైకిళ్లను పంపిణీ చేసినట్లు మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేయడం ద్వారా వారికి చదువుల వైపు ప్రోత్సాహించినట్లవుతుందని అన్నారు. వివిధ కారణాల వల్ల పాఠశాల విద్యకు దూరమయ్యే బాలికల సంఖ్య కూడా తగ్గే అవకాశం ఉందని తెలిపారు. గతంలో ఇదే పాఠశాలలో కొంత మంది విద్యార్థినులకు సైకిళ్లు అందజేశామని చెప్పిన మంత్రి రవికుమార్ విద్యార్థుల కోరిక మేరకు నేడు అందరికీ సైకిళ్ళు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. త్వరలోనే అద్దంకి నియోజకవర్గ పరిధిలోని పాఠశాలల విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే ఒక రోల్ మోడల్ గా నిలిపేందుకు అన్ని చర్యలూ తీసుకుంటుందని ఆయన వెల్లడించారు. విద్యార్థులందరూ కష్టపడి చదివి రాష్ట్రానికి మంచి పేరు తీసుకు రావాలని హితోపదేశం చేశారు. కార్యక్రమంలో అసిస్ట్ సంస్థ ప్రతినిధులతో పాటు విద్యా శాఖకు చెందిన అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**1.38 కోట్ల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.**

అద్దంకి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పరిధిలో శుక్రవారం మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రజా వేదికను నిర్వహించారు. అక్కడికి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 89 మంది లబ్ధిదారులకు 1.38 కోట్ల రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి గొట్టిపాటి రవికుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా, కూటమి ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. అదే విధంగా బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడి కృషి చేస్తున్నారని వెల్లడించారు. సీఎం సహాయ నిధి ద్వారా చంద్రబాబు ఎంతో మందికి అండగా నిలుస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. అదే విధంగా ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ తీరుతో అన్నదాతల్లో ఆందోళన కావూరి రమణారెడ్డి






**చీరాల, పెన్ పవర్, ఏప్రిల్ 04**

చీరాల మండలం ఈపురుపాలెం గ్రామంలోని పొలాల్లో నిలువ ఉంచిన ధాన్యం కల్లాలు వైయస్సార్ రైతు విభాగం అధ్యక్షులు కావూరి రమణారెడ్డి పరిశీలించారు. గురువారం రాత్రి కురిసిన వర్షానికి ధాన్యం తడిసిపోవడంతో గమనించిన ఆయన రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ కల్లాల్లో దాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో వర్షం పడిన ప్రతిసారి అన్నదాతలు ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.

# ప్రజల ఆరోగ్యరక్షణకు కాటూరి వైద్యకళాశాల చేస్తున్న కృషి వెలకట్టలేనిది

**అనారోగ్య సమస్యలతో దూరప్రాంతాలకు వెళ్లి ఇబ్బంది పడకుండా, ఇళ్లవద్దకు వచ్చే కాటూరి వైద్యకళాశాల సిబ్బంది సేవల్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : ప్రత్తిపాటి**





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 4 :**

ప్రజల ఆరోగ్యరక్షణ కోసం కాటూరి వైద్య కళాశాల పనిచేస్తోందని, వైద్యసిబ్బంది నేరుగా మొబైల్ ల్యాబ్ ద్వారా తమ ఇళ్లవద్దకు వచ్చి అందిస్తున్న వైద్యసేవల్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. చిలకలూరిపేట మండలం గోపాలవారిపాలెం గ్రామంలో కాటూరి వైద్య కళాశాలవారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి సహాయసహాకారంతో ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపుని మాజీమంత్రి ప్రత్తిపాటి శుక్రవారం ప్రారంభించారు. తమ అనారోగ్య సమస్యలకోసం, ఎక్కడికో వెళ్లి ఇబ్బందులు పడే అవసరం లేకుండా, గ్రామాల్లో ఇళ్లవద్దనే లభించే వైద్యసేవల్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. గోపాలవారిపాలెం గ్రామస్తుల కోరినంతనే కాటూరి వైద్య కళాశాల వారితో మాట్లాడి గ్రామంలోనే వైద్యశిబిరం ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. కాటూరి వైద్య కళాశాల వారు ఏర్పాటుచేసిన మొబైల్ ల్యాబ్ లో అన్నిరకాల అనారోగ్యసమస్యల కారణాలను వైద్యసిబ్బంది వెంటనే గుర్తించి, అవసరమైన చికిత్సలు చేయడంతో పాటు, మందులు కూడా ఉచితంగానే అందిస్తారని పుల్లారావు చెప్పారు. గుండె, కిడ్నీ, లివర్ సంబంధిత సమస్యల్ని కూడా వైద్యసిబ్బంది వెంటనే గుర్తిస్తారని, ఇంత మంచి అవకాశాన్ని ప్రజలు వెంటనే అందిపుచ్చుకోవాలన్నారు. వైద్యశిబిరం ప్రారంభించిన ప్రత్తిపాటి, స్థానికులతో మాట్లాడి కాటూరి వైద్యసిబ్బంది అందిస్తున్న సేవలు, వారి పనితీరుపై ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజా రమేష్, టీడీపీ నాయకులు జవ్వాజి మధన్ మోహన్, నెల్లూరి సదా శివరావు, కామినేని సాయిబాబు, సాగర్ బాబు, చిన్నం రవి గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సజ్జలకు ఏమైంది...

**నెల్లూరు ఏప్రిల్ 4 పెన్ పవర్:** వైసీపీ కీలక నేత, పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి కొన్నాళ్లుగా తెరపైకి రావడంలేదు. నిన్న జరిగిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల మీటింగ్ లో కూడా సజ్జల లేరు. వైసీపీలో సహజంగా ఇలాంటి మీటింగ్ లను ఏర్పాటు చేసేది, నిర్వహించేది కూడా ఆయనే, కానీ తాడేపల్లిలో జరిగిన ఈ మీటింగ్ కి ఆయన హాజరు కాలేదు. కొన్నాళ్లుగా అస్సలు తాడేపల్లిలో జరిగే సమావేశాల్లో, బయట జగన్ పాల్గొనే కార్యక్రమాల్లో కూడా సజ్జల కనపడ్డం లేదు. అసలు సజ్జల ఎక్కడున్నారు, పార్టీ కార్యక్రమాలకు ఎందుకు హాజరు కావడంలేదు..వైసీపీ ఓడిపోయిన తర్వాత సజ్జలపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఆయన వల్లే పార్టీ ఓడిపోయిందని ఓ వర్గం విమర్శలు చేసింది. అయితే జగన్ ఈ మాటల్ని పట్టించుకోలేదు సరికదా సజ్జల ప్రయారిటీని ఆయన ఏమాత్రం తగ్గించలేదు. పార్టీ ఓడిపోయిన తర్వాత జరిగిన నిరసనలు, పార్టీ మీటింగ్ లలో కూడా సజ్జల కీలకంగా వ్యవహరించారు. దీంతో ఆయనను వేలెత్తి చూపించేవారు తర్వాతి కాలంలో సైలెంట్ అయ్యారు. ఇక సజ్జల తనయుడు భార్గవ్ రెడ్డికి పార్టీ సోషల్ మీడియా వింగ్ ని పూర్తిగా అప్పగించేయడం కూడా చాలామందికి ఇష్టం లేనట్టుగా ఉంది. ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టుగా చూపించి, జగన్ ని భ్రమల్లో పెట్టి వాస్తవాలు తెలియకుండా చేసి పార్టీకి నష్టం జరిగేలా చేశారంటూ సోషల్ మీడియా వింగ్ పై కూడా విమర్శలు వచ్చాయి. కానీ జగన్ పట్టించుకోలేదు. ఆ తర్వాత పోసాని అరెస్ట్, విచారణలో ఆయన చెప్పిన విషయాలు కొన్ని సజ్జలకు వ్యతిరేకంగా ఉన్నాయి. పార్టీ వీడిన సీనియర్ నాయకుడు విజయసాయిరెడ్డి కూడా జగన్ చుట్టూ కోటరీ ఉందని చేసిన ఆరోపణలు కూడా వైరల్ గా మారాయి. ఆ తర్వాతే సజ్జల పార్టీ వ్యవహారాలకు కాస్త దూరం జరిగినట్టు తెలుస్తోంది. పార్టీ తరపున వాయిస్ వినిపించే ఆయన కొన్నాళ్లుగా మీడియా ముందుకు రావడం లేదు. పార్టీ కార్యక్రమాల్లో కూడా కనపడ్డం లేదు. నిజంగానే జగన్ ఆయన్ను దూరం పెట్టారా లేదా అనేది తేలాల్సి ఉంది. ఒకవేళ తనకు తానే సజ్జల, జగన్ కి దూరంగా ఉన్నారా అనేది కూడా తేలాల్సి ఉంది. సహజంగా ఒక పార్టీలో



ఇలాంటి ఆరోపణలు వస్తే.. కొన్నాళ్లు సదరు వ్యక్తి పార్టీకి దూరంగా ఉన్నట్టు సీన్ క్రియేట్ చేస్తారు. ప్రస్తుతం వైసీపీలో కూడా అదే జరుగుతోందా అనేది తేలాల్సి ఉంది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడ జగన్ ని అంటిపెట్టుకుని ఉన్న సజ్జల, 2024 ఓటమి తర్వాత కూడా కొన్నాళ్లు పార్టీ వ్యవహారాల్లో చురుగ్గా ఉన్నారు. సడన్ గా ఇప్పుడు సైలెంట్ అవ్వడం వెనక ఏదో జరుగుతోందనే అనుమానం ఉంది. పరిస్థితులన్నీ చక్కబడిన తర్వాత ఆయన ఎంట్రీ ఇస్తారేమో తెలియాలి.కీలకమైన నేత కొన్నిరోజులుగా కనపడ్డం లేదు. సోషల్ మీడియాలో ఆయనపై వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై పార్టీ నేతలెవరూ స్పందించకపోవడం విశేషం. ఉద్దేశపూర్వకంగానే వారు స్పందించడంలేదా, లేక వారికి కూడా సరైన సమాచారం లేదా అనేది తేలాల్సి ఉంది. గతంలో పార్టీ చేపట్టే కార్యకలాపాలు, నిరసనలు, ప్రెస్ మీట్లలో మాట్లాడాల్సిన అంశాలు.. ఇలాంటివన్నీ సజ్జల నుంచే బయటకు వచ్చేవి. కానీ ఇప్పుడాయన లేకపోయినా నేతలు మీడియా ముందుకొస్తున్నారు. మరి ఈ ఆదేశాలు ఇచ్చేది ఎవరు, ఎవరి డైరక్షన్లో ఇవన్నీ జరుగుతున్నాయి. నేరుగా జగన్ నేతలతో మాట్లాడే అవకాశం లేదు. కార్యక్రమాల గురించి కబురందించడానికి, వాటిని సమన్వయ పరచడానికి కీలక నేత ఒకరు ఉండాలి. సజ్జల లేనప్పుడు ఆ పని ఎవరు చేస్తున్నారు..? ఇవన్నీ ఎలా జరుగుతున్నాయి..? మరికొన్నిరోజులాగితే స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# కొలిక్కి వస్తున్న పాస్టర్ ప్రవీణ్ కేసు

**రాజమండ్రి ఏప్రిల్ 4, పెన్ పవర్:** పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై దర్యాప్తు ఓ కొలిక్కి వచ్చింది కానీ, ఇంకా పూర్తి కాలేదు. అది కేవలం ప్రమాదమా, లేక ఆయన మరణానికి ఇంకేదైనా కారణం ఉందా అనే విషయంలో పోలీసులు ఫైనల్ జడ్జిమెంట్ ఇవ్వలేదు. ఈలోగా రకరకాల వీడియోలు మీడియాలో, సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. సీసీ టీవీ ఫుటేజీలు, ట్రాఫిక్ కానిస్టేబుల్ చెప్పిన మాటలు, టీస్టాల్ ఓనర్ చెబుతున్న మాటలు.. ఇలా ఇవన్నీ క్రోడీకరించి చూస్తే అది కేవలం ప్రమాదమే అనే విధంగా ఈ కేసుకి ఓ ముగింపు వచ్చే అవకాశం ఉంది.సీసీ కెమెరాల ఫుటేజీలను కూడా కొంతమంది నమ్మడం లేదు. అదే సమయంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ చెప్పిన మాటల్ని కూడా కేఏపాల్ వంటి వారు నమ్మడం లేదు. ఒకవేళ ట్రాఫిక్ కానిస్టేబుల్ చెప్పిందే నిజమైతే, పాస్టర్ ప్రవీణ్ మద్యం మత్తులో ఉండి ఉంటే, ఆయన్ను అప్పుడే అరెస్ట్ చేసి ఉండాలి కదా అనేది పాల్ ప్రశ్న. డ్రంక్ అండ్ డ్రైవ్ అనేది నేరం కాబట్టి.. ఆయనను అరెస్ట్ చేసి ఉండాలని, బండి నడిపేందుకు అనుమతించకుడా ఉండాల్సిందని అంటున్నారు పాల్. ఒకవేళ అప్పుడే ప్రవీణ్ ని ట్రాఫిక్ కానిస్టేబుల్ వారించి ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదు కదా అని అంటున్నారు పాల్. అది యాక్సిడెంట్ కాదు, ముమ్మాటికీ హత్యేనంటున్నారు పాల్.ప్రవీణ్ పగడాల మృతి విషయంలో నిజాలన్నీ బయటకు రావాలని డిమాండ్ చేస్తున్నారు కేఏపాల్. తాను సుప్రీంకోర్టులో కేసు వేస్తానంటున్నారాయన. ఏపీ హైకోర్టుకి వెళ్తానని, ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టులో ఈ విషయాన్ని రెయిజ్ చేస్తానని, సీబీఐ నుంచి ఎఫ్బీఐ దాకా విచారణ కోరతానని అంటున్నారు. తాను ఇవన్నీ చేయకముందే ఏపీ పోలీసులు నిజా నిజాలు బయటపెట్టాలంటున్నారు. ప్రవీణ్ సొంత సోదరి చెప్పిన మాటలు కాకుండా, ఎవరో ట్రాఫిక్ ఎస్సై చెబితే అతను ప్రవీణ్ పగడాల అని నమ్మేస్తారా అని ప్రశ్నిస్తున్నారు పాల్.ఎన్ని సీసీ టీవీ ఫుటేజీలు వచ్చినా నమ్మేది లేదని అంటున్నారు మాజీ ఎంపీ హర్షకుమార్. హర్షకుమార్ ఆరోపణలపై ఇప్పటికే ఓసారి ఏపీ పోలీసులు వివరణ కోరారు. ఆయన ఆరోపణలకు ఆధారాలుంటే చూపాలన్నారు. సీసీ టీవీ ఫుటేజీ బయటకు వచ్చాక ఆందోళన చేస్తున్న చాలామంది వెనక్కు తగ్గారు. కానీ హర్ష కుమార్ మాత్రం ఆ సీసీ టీవీ ఫుటేజీలు అన్నీ ఫేక్ అని అన్నారు. కావాలనే ఈ కేసుని తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.అయితే ప్రవీణ్ భార్య, ఆయన సోదరుడు మాత్రం ఈ కేసు విషయంలో బయట వ్యక్తుల ఇన్వెస్టిగేషన్ ఇక ఆపేయాలని సూచించారు. ప్రవీణ్ మరణాన్ని కొందరు తమ సొంత ప్రయోజనాలకోసం ఉపయోగించుకోవాలని చూస్తున్నారని అన్నారు. అలాంటి పనులు ఆపేయాలని కోరారు.ఇప్పటి వరకు విడుదలైన సీసీ టీవీ ఫుటేజీలన్నిటిలో ప్రవీణ్ కుమార్ మాస్క్ తోనే ఉన్నారు. ఆయన్ను చూసిన వారు కూడా మాస్క్ ఉండగా చూశారు కానీ, మాస్క్ లేకుండా ఆయన ముమ్మాటికీ ప్రవీణే అని చెప్పేవారు లేరు. పోనీ వైన్ షాప్ లో ఉన్న వీడియోలు ఫేక్ అనుకుందాం. కానీ ఆయన లారీని ఢీకొని కిందపడిపోయిన వీడియోని ఎవరూ రీక్రియేట్ చేయలేరు కదా. అలా చేస్తే వారి ప్రాణాలకే ముప్పు కదా. సో ఆ వీడియోలను మార్ఫింగ్ అని అంత తేలిగ్గా కొట్టిపారేయలేం. ఈ సంఘటనపై మరోసారి ఏపీ పోలీసులు క్లారిటీ ఇచ్చే వరకు ఈ వాద ప్రతివాదాలు జరుగుతూనే ఉంటాయి.

**కోదాడలో 650, బెజవాడలో 872, ఏలూరులో 350 ఫోన్ పే**

పాస్టర్ ప్రవీణ్ పగడాల కేసులో పోలీసులు చిక్కుముడులు విప్పుతున్నారు. ఈ కేసులో పక్కా సాక్ష్యాలతోనే మీడియా ముందుకు వస్తున్న ఏపీ పోలీసులు.. అతను హైదరాబాద్ నుంచి బయల్దేరిన దగ్గరి నుంచి మరణించే వరకు ఎక్కడెక్కడ



ఆగాడు అనే విషయాలు అన్నిటికి సమాధానాలను సీసీ కెమెరా ఫుటేజ్ తో చెప్పేస్తున్నారు. విజయవాడలో ప్రవీణ్ 4 గంటల సేపు ఆగిన విషయాన్ని బయటపెట్టిన పోలీసులు.. అతను ఎక్కడ ఉన్నాడు అనే విషయాలను ఫోటోలు, వీడియోలతో సహా చూపించారు.రాజమహేంద్రవరం చేరుకోవడానికి ముందు ప్రవీణ్ విజయవాడలో ఆగాడని ఏలూరు రేంజ్ ఐజీ అశోక్‌కుమార్ వెల్లడించిన తర్వాత.. దానిపై పోలీసులు సాంకేతిక ఆధారాలను బయటకు తీసే ప్రయత్నం చేసారు. సీసీ కెమెరాల ఫుటేజీ ద్వారా ప్రవీణ్ ప్రతి కదలికను పోలీసులు బయటపెట్టారు. విజయవాడ, రాజమహేంద్రవరం పోలీసులు మొత్తం 300 కెమెరాల ఫుటేజీలను పరిశీలించారు.అతను విజయవాడలో మద్యం కొన్నాడు అని గుర్తించారు. అంతకంటే ముందే కోదాడలో మద్యం కొన్నట్టు తేల్చేసారు. ఈ నెల 24న ఉదయం 11 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరాడు. అదేరోజు మధ్యాహ్నం సమయంలో కోదాడలోని మద్యం దుకాణంలో రూ.650తో మద్యం సీసా కొనుగోలు చేసి, ఫోన్‌పే ద్వారా చెల్లించాడు అని సాక్ష్యాలను సేకరించారు. ఇక ఏపీలోకి అడుగు పెట్టడానికంటే ముందే అతను మద్యం తాగినట్టు గుర్తించారు. ఆయన ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల-పరిటాల మధ్య అదుపుతప్పి పడిపోవడంతో బుల్లెట్ హెడ్‌లైట్ పగిలింది. అలాగే బండికి ఉన్న బంపర్ కూడా వంగింది. ప్రవీణ్ చేతులకు కూడా గాయాలయ్యాయి.ఆ తర్వాత విజయవాడ రూరల్ గొల్లపూడిలో పెట్రోల్ బంకులో పెట్రోల్ పోయిన్చుకున్నాడు. అప్పటికే అతను మాట్లాడలేని పరిస్థితిలో.. ఉండి అక్కడి సిబ్బందికి సైగలు చేసాడు. ఈ విషయాన్ని బంకు సిబ్బంది పోలీసులకు తెలిపారు. అతను 8 వేళ్ళు చూపించగా? రూ.800కు పోయమంటారా అని సిబ్బంది మళ్లీ అడగగా.. కాదు అని తల ఊపాడు. ఎనిమిది లీటర్లు పోయమంటారా అంటే అడిగితే అవునని సంకేతం ఇస్తూ తల పైకి, కిందకు ఊపారట. దీనికి సంబంధించిన డబ్బులను కూడా అతను రూ.872 ఫోన్ పే చేశాడు.అక్కడికి వచ్చే సమయానికే అతని చేతులకు గాయాలు ఉన్నాయని.. బుల్లెట్ హెడ్‌లైట్ ఊడిపోయి ఉందని బంకు సిబ్బంది పోలీసులకు తెలిపారు. పెట్రోల్ బంకు సీసీ కెమెరాల ఫుటేజీని పెట్రోల్ బంక్ నుంచి పోలీసులు స్వాధీనం చేసుకుని విచారించారు. ఆ తర్వాత ఆయన జాతీయ రహదారిపై దుర్గగుడి ఫ్లై ఓవర్, రాజీవ్‌గాంధీ పార్కు, పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ మీదుగా బెంజిసర్కిల్ రెండో ఫ్లైఓవర్ ఎక్కి మహానాడు జంక్షన్‌కు చేరుకున్నాడు ప్రవీణ్. ఆ మార్గంలోని అన్ని సీసీ కెమెరాల్లో ప్రవీణ్ బుల్లెట్‌పై వెళ్తున్న దృశ్యాలు పోలీసులకు కనిపించాయి. మహానాడు కూడలి దాటాక రామవరప్పాడు రింగ్ వస్తుంది.ఇక్కడ సీసీ కెమెరాలను పరిశీలించిన పోలీసులకు ప్రవీణ్ కనిపించలేదు. దీనితో ఈ సమయంలో ఏదో జరిగిందని అనుమానించిన పోలీసులు.. రామవరప్పాడు రింగ్‌కు పది మీటర్ల దూరంలోనే వోక్స్ వ్యాగన్ షోరూమ్‌కు ఎదురుగా జాతీయ రహదారిపై బుల్లెట్‌పై నుంచి ఆయన పడిపోగా అక్కడ ఉన్న ఆటో డ్రైవర్లు అతడిని గుర్తించి అక్కడ విధుల్లో ఉన్న ట్రాఫిక్ ఎస్ఐ సుబ్బారావుకు విషయం చెప్పగా.. ఆయన అక్కడికి చేరుకొని.. పక్కన ఉన్న రెయిలింగ్ వద్ద కూర్చోబెట్టారు. ఆ తర్వాత పాస్టర్‌ను ఎస్ఐ నెమ్మదిగా నడిపించుకుంటూ వచ్చారు.బుల్లెట్‌ను ఆటోడ్రైవర్లు తోసుకుంటూ రింగ్ వద్ద ఉన్న ట్రాఫిక్ బూత్ దగ్గరకు తీసుకోవచ్చి.. ముఖం కడుక్కోవడానికి ఆయనకు ట్రాఫిక్ ఎస్ఐ నీళ్లు ఇవ్వగా.. ఆ తర్వాత బూత్ ఎదురుగా ఉన్న గడ్డిలో రాత్రి 8.20 గంటల వరకు పాస్టర్ నిద్రపోయాడు. ఆ తర్వాత మద్యం మత్తులో వాహనం నడపడం నేరమని ఎస్ఐ కౌన్సెలింగ్ ఇవ్వగా.. తర్వాత ఇన్నోటెల్ హోటల్ పక్కన ఉన్న టీస్టాల్ వద్దకు తీసుకెళ్లి టీ తాగించారు. టీ తాగిన తర్వాత ప్రవీణ్ బుల్లెట్‌పై ఏలూరు వైపు బయల్దేరి వెళ్ళగా.. ట్రాఫిక్ ఎస్ఐ వద్దని వారించినా ఆయన ఆగలేదు.అతను ట్రాఫిక్ ఎస్ఐతో కలిసి టీ తాగడానికి వెళ్లడం, తిరిగి ట్రాఫిక్ బూత్ వద్దకు వచ్చిన దృశ్యాలు ఇన్నోటెల్ హోటల్ సీసీ కెమెరాల్లో రికార్డు కాగా వాటిని కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇక ఆ తర్వాత టోల్‌గేట్లు దాటుకుని ఏలూరు చేరుకున్నాక అక్కడ టానిక్ వైన్స్‌లో మద్యం కొని, రూ.350 ఫోన్‌పే చేసినట్టు గుర్తించారు. అక్కడి వీడియోలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇక ప్రయాణానికి పక్కా ఏర్పాట్లతోనే అతను బయల్దేరాడు. తలకు జావా కంపెనీ హెల్మెట్, కాళ్లకు తెలుపు రంగు బూట్లు, బుల్లెట్‌కు వెనుక ఒక బ్యాగ్ పెట్టుకుని బయల్దేరాడు.విజయవాడ వచ్చే వరకు చాలా చోట్ల ఆగినా సరే హెల్మెట్ తీయలేదు. రామవరప్పాడు రింగ్ సమీపంలో పడిన సమయంలో.. అతను ఎవరు అనేది ట్రాఫిక్ పోలీసులకు తెలియదు. బుల్లెట్ హెడ్‌లైట్ పగిలిపోయి వైరుతో వేలాడుతూ ఉండడం, సేఫ్టీ రాడ్లు వంగిపోవడం, చేతులకు కొట్టుపోయినట్టుగా గాయాలు ఉండటం, హెల్మెట్‌కు సొట్ట పడటంతో వీడియోలు, ఫోటోలు తీసారు. హెల్మెట్ అవగాహన కోసమే తాను ఫోటోలు తీసాను అని ఎస్సై వివరించారు.

సీసీ కెమెరాలు చూపించిన సమయాలు ఒకసారి చూస్తే..

24వ తేదీ సాయంత్రం 4.45 గంటలకు ప్రవీణ్ గొల్లపూడిలో పెట్రోలు బంక్‌కు చేరుకున్నారు.

5.13 గంటలకు మహానాడు కూడలిలో జాతీయ రహదారిపై సీసీ కెమెరాలో కనిపించారు.

5.30 గంటలకు పోలీసులు రామవరప్పాడు రింగ్ వద్ద ట్రాఫిక్ బూత్ వద్దకు తీసుకొచ్చారు.

5.30- 8.20 గంటల వరకు బూత్ ఎదురుగా గడ్డిలో నిద్రపోయారు.

రాత్రి 8.47 గంటలకు రామవరప్పాడు రింగ్ నుంచి ఏలూరు వైపు వెళ్లారు.

## సొంత టీమ్ ఏర్పాటు చేసే పనిలో లోకేష్

**గుంటూరు, ఏప్రిల్ 4, పెన్ పవర్:** టీడీపీ అధినేత, చంద్రబాబు నాయుడు త్వరలో 75 ఏళ్లు పూర్తి చేసుకుంటున్నారు. వచ్చే ఎన్నికల నాటికి ఆయన వయసు?80 ఏళ్లకు దగ్గర పడుతాయి. 2029 ఎన్నికల్లో ఆయన పోటీ చేస్తారో లేదో తెలియదు. శరీరం సహకరిస్తే పోటీ చేసే ఛాన్స్ లేకపోలేదు. చంద్రబాబు వయసు దృష్ట్యా?తెలుగుదేశం పార్టీ బలోపేతంపై నారా లోకేశ్ ఫోకస్ చేశారు. వచ్చే ఎన్నికల నాటికి పార్టీ మొత్తం లోకేశ్ చేతుల్లోకి వెళ్లిపోతోంది. ఇప్పటికే తెరవెనుక పార్టీకి అన్నీ తానై వ్యవహరిస్తున్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల ఎంపిక? ఆ తర్వాత కేబినెట్ కూర్పులోనూ లోకేశ్ ముద్ర స్పష్టంగా కనిపించింది. ఆ తర్వాత ఎమ్మెల్సీల ఎన్నిక?నామినేటెడ్ పోస్టుల భర్తీలోనూ లోకేశ్ చెప్పిన వారికి పదవులు వరించినట్లు పార్టీలో చర్చ నడుస్తోంది. అటు ప్రభుత్వంలో?ఇటు పార్టీలో లోకేశ్ చెప్పిందే సాగుతోంది. ప్రస్తుతం పార్టీలో లోకేశ్ కు ఎదురు చెప్పే నేతలే లేరు.2029 ఎన్నికల నాటికి పార్టీలోని పలువురు సీనియర్లకు ఉద్వాసన పలకాలని లోకేశ్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. సుదీర్ఘకాలం పార్టీలో ఉండి?అనేక పదవులు అనుభవించిన నేతలను పక్కన పెట్టాలని ఓ అంచనా వచ్చినట్లు పార్టీ వర్గాలు కోడై కూస్తున్నాయి. 2029 అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో వీలయినంత ఎక్కువ మంది యువకులకు టికెట్లు ఇచ్చేందుకు మంత్రి లోకేశ్ మ్యాప్ సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే జిల్లాల వారీగా నేతలను ఎంపిక చేసుకున్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పలువురు కొత్త ముఖాలకు చోటు కల్పించి?తన మార్క్ ను చూపించుకున్నారు. 2029 ఎన్నికల నాటికి పూర్తి తన ప్రభావం ఉండేలా?ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకుంటున్నారు మంత్రి లోకేశ్. గత ఎన్నికల్లో అనేక మంది యువతకు టికెట్లు ఇచ్చారు. అందులో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు. కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం ఎంపీ హరీశ్ మాథుర్, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, బీవీ జయనాగేశ్వర్ రెడ్డి, భూమా అఖిలప్రియ, పుత్తా చైతన్య రెడ్డి, టీడీపీ ఐటీ సెల్ ఇన్ చార్జ్, అయ్యన్నపాత్రుడు తనయుడు విజయ్ పాత్రుడు ఇలా చెప్పుకుంటూ పోతే చాలా మంది నేతలు ఉన్నారు.మంత్రి అచ్చెన్నాయుడు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు. మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, దేవినేని ఉమా లాంటి వారికి?2029లో టికెట్లు ఇచ్చే ఛాన్స్ లేదని సమాచారం. మాజీ మంత్రి యనమలకు?ఆయన కూతురు, అల్లుడి చేసిన ఘనకార్యాలతో చెక్ పెట్టేశారు. దానికి తోడు ఆయన లేఖ రాసి సెల్ఫ్ గోల్ వేసుకున్నారు. ఇదే సమయంలో వయసు మీద పడిన నేతలతో పాటు వరుసగా పదవులు అనుభవించిన నేతలను లోకేశ్ గుర్తించినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా సీనియర్ నేతలను?వచ్చే ఎన్నికల్లో దూరం పెట్టాలని నిర్ణయించినట్లు సమాచారం. పార్టీలో వరుసగా మూడుసార్లు పదవులు అనుభవించిన వారికి?2029 ఎన్నికల్లో టికెట్లు దక్కకపోవచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నారు. సీనియర్ నేతల అవినీతి, అక్రమాలపై నివేదికను తెప్పించుకున్నారట లోకేశ్. సుదీర్ఘ కాలంగా పాటు పార్టీలో ఉన్న వారి స్థానంలో కొత్త నేతలు, యువకులకు టికెట్లు ఇవ్వాలని నారా లోకేశ్ ఓ అంచనా వచ్చేసినట్లు తెలుస్తోంది.



## పార్టీకి తలనొప్పిగా మారిన కొలికపూడి

**విజయవాడ, ఏప్రిల్ 4, పెన్ పవర్: :** టీవీ డిబేట్లు చూసి ఎమ్మెల్యే టికెట్లు ఇస్తే ఇలాగే ఉంటుంది. టీవీల్లో ఊకదంపుడు ప్రసంగాలు, సవాళ్లు చూసి ఇంతకంటే పోటుగాడు దొరకడు అనుకోని కొలికిపూడి శ్రీనివాసరావుకి కృష్ణాజిల్లా తిరువూరు టికెట్ ఇచ్చి గెలిపించుకున్నారు చంద్రబాబు. అదే కొలికపూడి తిరువూరులో అందరినీ కెలికి కెలికి వదిలి పెడుతున్నాడు. కూటమి గెలిచిన 164 నియోజకవర్గాల్లో ఎక్కడ ఇలాంటి తలకుమాసిన వ్యవహారాలు చంద్రబాబుకు ఎదురు కాలేదు. ఒక్క తిరువూరు పేరు చెప్తే మాత్రం పార్టీలో అందరూ అమృతాంజనం బాటిల్స్ అందుకుంటున్నారు. అలా చెలరేగిపోయి సీఎం దగ్గర్నుంచి అందరికీ తలనొప్పిగా మారిపోయాడు తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు.చెప్పింది చేయకపోతే?. రాజీనామా చేసి పారేస్తా ఏదో ఒకటి తేల్చుకొని చెప్పండి అంటూ 40 ఇయర్స్ చంద్రబాబుకే డెడ్ లైన్ ఇచ్చిన ఏకైక ఎమ్మెల్యే కొలిక పూడి. చివరికి విసిగిపోయిఎన్టీఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ వ్యవహారంలో చంద్రబాబు సీరియస్ వార్నింగ్ ఇచ్చినట్టు తెలుస్తోంది ప్రతిసారి తిరువూరులో పార్టీకి సంబంధించి తలెత్తే వివాదానికి ఎమ్మెల్యే ప్రధాన కారణం కావడంతో సీఎం చంద్రబాబు తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్టు పార్టీ వర్గాల సమాచారం. ఇప్పటికే రెండు మూడుసార్లు ఎమ్మెల్యే తీరు మారుతుందని ఎదురుచూసినా ఎమ్మెల్యే తీరు మారకపోగా మరింత వివాదాస్పదంగా వ్యవహరించటంతో చంద్రబాబు సీరియస్ గా తీసుకున్నట్టు తెలుస్తోంది. దీంతో ఇకపై ఆయన విషయంలో వేచి చూసే ధోరణిలో ఉండకూడదనే నిర్ణయానికి అధిష్టానం వచ్చినట్టుగా పార్టీ వర్గాల మాట.తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ విషయంలో పార్టీ అధిష్టానం ఇక ఉపేక్షించకూడదని నిర్ణయానికి వచ్చినట్టుగా తెలుస్తోంది నియోజక వర్గం లో పార్టీ నేత మాజీ ఏఎంసీ చైర్మన్ రమేష్ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేయకపోతే 48 గంటల్లోగా రాజీనామా చేస్తానని కొలికపూడి అల్టిమేటం జారీ చేయడం రాజకీయ చర్చకు దారితీసింది దీనితోపాటు కులానికి ఒక న్యాయం పార్టీ చేయటం ఏంటనీ బహిరంగంగానే కోలిక పూడి చేసిన విమర్శలు పార్టీ అధిష్టానానికి ఆగ్రహం తెప్పించాయి. పార్టీ అంతర్గత వ్యవహారాలను ఎమ్మెల్యే బహిరంగంగా మాట్లాడటం, పార్టీ అధిష్టానానికి డెడ్లైన్ పెట్టడం, పార్టీపై నేరుగా విమర్శలు చేయడం అధిష్టాన సీరియస్ గా తీసుకుంది.ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి కూడా కొలకపూడి శ్రీనివాస్ వల్ల పార్టీ క్యాడర్ ఇబ్బందులు పడటంతో పాటు పార్టీ నాయకత్వం కూడా పలు విధాలుగా ఇబ్బంది పడుతుందని విషయాన్ని చంద్రబాబు దృష్టికి పార్టీ నేతలు తీసుకెళ్లారు ఇప్పటికే పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎమ్మెల్యే వ్యవహరించిన తీరు ఆయన వల్ల జరిగిన వివాదాస్పద ఘటనలు పార్టీకి జరిగిన డ్యామేజ్ అన్ని అంశాల పైన పార్టీ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురాం ఎంపీ కేసీనేని చిన్ని అబ్జర్వర్లతో కూడిన కమిటీ చంద్రబాబుకి పరిస్తితి వివరించింది. పార్టీని గెలిపించిన కార్యకర్తల మనోభావాలకు అనుకూలంగా పనిచేయాల్సి ఉందని సభ్యులతో సీఎం అన్నారు. పార్టీ క్యాడర్, కమిటీ సభ్యుల నుండి వచ్చిన ఫిర్యాదులు అన్నిటిని పరిశీలించి కొలికపూడి విషయంలో ఓ నిర్ణయం తీసుకునే ఆలోచనలో అధినేత చంద్రబాబు ఉన్నట్టుగా పార్టీ వర్గాలు చెబుతున్నాయి.తిరువూరు నియోజకవర్గానికి చెందిన నేతలు పెద్ద ఎత్తున రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావును కలిసి కోలికపూడి శ్రీనివాస్ వల్ల తాము నియోజకవర్గంలో పడుతున్న ఇబ్బందులను వివరించారు ఆయనకి ప్రత్యామ్నాయంగా నియోజకవర్గంలో ఇన్చార్జిని ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యే టిడిపి శ్రేణులను కేడర్ను పట్టించుకోవడంలేదని వైసిపి నాయకులతో కలిసి పని చేస్తున్నారని కులాల వారీగా క్యాడర్ను విభజించి తమ మధ్య వైషమ్యాలు ల్యాలు సృష్టిస్తున్నారని కొలికపూడిపై ఫిర్యాదు చేశారు అధిష్టానం తరపున నియోజకవర్గంలో ఒక సమన్వయ కమిటీని కేడర్ కోసం ఏర్పాటు చేయటం పరిశీలించాలని రాష్ట్ర అధ్యక్షుడు పళ్ళ శ్రీనివాస్ ను కోరారు.

తన దృష్టికి వచ్చిన ఫిర్యాదులు తాను తెప్పించుకున్న నివేదిక అంశాలు అన్నిటిని చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి తదుపరి నిర్ణయం తీసుకుంటామని పల్లా పార్టీ క్యాడర్కు హామీ ఇచ్చారు దీంతో కొలుకుపూడి శ్రీనివాస్ కు గట్టి వార్నింగ్ ఇవ్వటానికి అధిష్టానం సిద్ధమవుతున్నట్టుగా పార్టీ వర్గాల నుంచి ప్రచారం జరుగుతుంది.లేదా కొలికపోటుకు ప్రత్యామ్నాయంగా ఏమన్నా తిరువూరులో పార్టీ క్యాడర్ కోసం చర్యలు చేపట్టే అవకాశాలు ఉంటాయా అనేది కూడా చర్చ జరుగుతుంది.

# విశ్వంభర లో నటుడు ప్రవీణ్ కల నెరవేరింది

తెలుగు సినిమా ఇండస్ట్రీ లొ ఈ తరం నటులు, దర్శకులు, టెక్నీషియన్స్ లొ చాలా శాతం మంది అభిమాన హీరో మెగాస్టార్ చిరంజీవి అనటం లొ అతిశయోక్తి లేదు. దిల్ రాజు నిర్మించిన కొత్తబంగారులోకం చిత్రం నుండి కొత్త టాలెంట్ ఆర్టిస్ట్ గా ప్రవీణ్ తన నట జీవితాన్ని మెదలుపెట్టారు.. ఆ చిత్రం తరువాత చాలా చిత్రాల్లొ గొదారి స్లాంగ్ తొ కామెడి చేసి తెలుగు ప్రేక్షకుల్ని అలరించాడు. దర్శకుడు మారుతి దర్శకత్వం లొ ప్రేమ కథా చిత్రమ్ లొ మరొక్క సారి ప్రేక్షకుల్ని తన నటనతొ తన టైమింగ్ కామెడి తొ నవ్వించాడు. అంతేకాదు దాదాపు ప్రతి చిత్రం విభిన్న పాత్రలు చేసి ప్రేక్షకుల్ని మెప్పించాడు. ప్రవీణ్ స్వతహాగా మెగాస్టార్ అభిమాని, కాని మెగాస్టార్ తో ఖైదీ నెంబర్ 150, వాల్తేరు వీరయ్య లో నటించిన ఆశించినంత స్కీన్ స్పేస్ రాలేదు.. ఎవరు ఊహించని విధంగా విశ్వంభర చిత్రం లో .. దాదాపు మెగాస్టార్ తొ ఎక్కువ స్కీన్ స్పేస్ పంచుకుని అవకాశం దక్కింది. దానికి ప్రవీణ్ ఆనందానికి అవధులు లేవు. అంతేకాదు మెగాస్టార్ తొ తన అభిమాన ముచ్చట్లు షాట్ గ్యాప్ లొ పంచుకున్నాడని ఆయనతొ యాక్ట్ చేయడం అంటే అది తన అదృష్టం గా భావిస్తున్నానని తెలిపాడు. కేవలం నటించే అవకాశమే కాదు ఆయనతొ కామెడి చేసే ఛాన్స్ వచ్చిందని రేపు థియోటర్స్ ఆ కామెడి చూసి ప్రేక్షకులు నవ్వుకుంటారని తెలిపాడు.

# మరో రెండు మ్యాచ్‌లకు దూరం.. బుమ్రా ఐపీఎల్‌లో అడుగు పెట్టేది ఎప్పుడంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ లో ముంబై ఇండియన్స్ జట్టుకు స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా లేని లోటు స్పష్టంగా కనిపిస్తుంది. ఎప్పటిలాగే ఈ సీజన్ కూడా పేలవంగా ప్రారంభించింది. లీగ్ ప్రారంభంలో ఆడిన రెండు మ్యాచుల్లో ఓటమి పాలైంది. కోల్ కతాతో జరిగిన మూడో మ్యాచ్ లో గెలిచి ఆత్మవిశ్వాసంతో కనిపిస్తుంది. బుమ్రా ఉంటే ముంబై మరింత పటిష్టంగా మారడం ఖాయం. ముంబై ఫ్యాన్స్ కూడా ఈ స్టార్ బౌలర్ కోసం ఎదురు చూస్తున్నారు. బుమ్రాపై ఐపీఎల్ 2025 లో ఎప్పుడు బరిలోకి దిగుతాడో ఒక క్లారిటీ వచ్చేసింది.

బుమ్రా గాయం నుంచి కోలుకొని పూర్తి ఫిట్ నెస్ సాధించినట్టు స్పష్టమవుతోంది. రిపోర్ట్స్ ప్రకారం బుమ్రా గాయం నుంచి కోలుకున్నా అతని రాక కొంత ఆలస్యం కానుంది. ముంబై ఇండియన్స్ ఆడబోయే తదుపరి రెండు మ్యాచ్ లకు ఈ ఫాస్ట్ బౌలర్ దూరం కానున్నాడు. ఏప్రిల్ 4న లక్నో సూపర్ జయింట్స్ తో జరగబోయే మ్యాచ్ తో పాటు.. ఏప్రిల్ 7న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో ఆడబోయే మ్యాచ్ కు దూరంగా ఉండనున్నారు. ఏప్రిల్ 13 న ఢిల్లీ క్యాపిటల్స్ తో జరగబోయే మ్యాచ్ కు బుమ్రా అందుబాటులో ఉండనున్నాడు. జూన్ నెలలో ఇంగ్లాండ్ పర్యటనలో టీమిండియా 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఐపీఎల్ తర్వాత రెండు వారాల్లో ఇంగ్లాండ్ కు భారత్ పయనం కావాల్సి ఉంది. టెస్ట్ ఛాంపియన్స్ షిప్ లో కీలకంగా మారిన ఈ సిరీస్ లో బుమ్రా ఆడడం చాలా కీలకం. ఈ సుదీర్ఘ సిరీస్ కు బుమ్రా తాజాగా ఉండాలంటే అతనికి మరింత రెస్ట్ బీసీసీఐ భావిస్తోందట. పైగా ఈ సిరీస్ కు రోహిత్ స్థానంలో టెస్ట్ కెప్టెన్ గా బుమ్రాను ఎంపిక చేయడం దాదాపుగా ఖరారైంది. దీంతో బుమ్రాను బీసీసీఐ ఉన్నపళంగా ఐపీఎల్ ఆడించేందుకు రిస్క్ చేయడం లేదు. గతేడాది భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో బుమ్రా గాయపడ్డాడు. గాయం తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఆటకు దూరమై సర్జరీ చేయించుకుని రెస్ట్ తీసుకున్నాడు. గాయం కారణంగా ప్రతిష్టాత్మక ఛాంపియన్స్ ట్రోఫికీ కూడా బుమ్రా దూరమయ్యాడు. ప్రస్తుతం బెంగుళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్సీఏ) పర్యవేక్షణలో ఉన్నాడు. ఐపీఎల్ 2025 సీజన్ కు ముందు రూ.18 కోట్ల రూపాయలతో ఈ టీమిండియా పేసర్ ను ముంబై ఇండియన్స్ రిటైన్ చేసుకుంది. బుమ్రా లేకపోవడం ముంబైకి అతి పెద్ద మైనస్ కానుంది. బుమ్రా లేకపోయినా ట్రెంట్ బోల్ట్, దీపక్ చాహర్ లతో ముంబై పటిష్టంగానే కనిపిస్తుంది. ఇప్పటివరకు 133 మ్యాచ్ ల్లో 7.3 ఎకనామితో బుమ్రా 165 వికెట్లు పడగొట్టాడు. రెండు సార్లు 5 వికెట్ల ఘనత అందుకున్నాడు.

# యువ క్రికెటర్‌కు బంపర్ ఆఫర్.. ఐపీఎల్ వద్దనుకుంటే ఇంగ్లాండ్ కెప్టెన్‌ను చేశారు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ యువ బ్యాటర్ హ్యారీ బ్రూక్ ఐపీఎల్ నుంచి వైదొలుగుతున్నట్టు అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. 26 ఏళ్ల ఈ యువ క్రికెటర్ ఐపీఎల్ కంటే దేశానికే ఎక్కువగా ప్రాధాన్యమిచ్చాడు. ఇంగ్లాండ్ క్రికెట్ పైనే ఆడడంపై తాను దృష్టి పెట్టినట్టు ఖరాఖండిగా చెప్పేశాడు. దీంతో ఇప్పుడు బ్రూక్ కు ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు కొత్త కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించనుంది. ఇంగ్లాండ్ టీ20 క్రికెట్ జట్టుకు కెప్టెన్ గా బ్రూక్ ను నియమించనుంది. అధికారిక ప్రకటన రాకపోయినా బ్రూక్ ఇంగ్లాండ్ టీ20 కెప్టెన్ కావడం దాదాపుగా ఖరారైనట్టు సమాచారం. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 తర్వాత ఇంగ్లాండ్ వైట్ బాల్ కెప్టెన్ జోస్ బట్లర్ తన కెప్టెన్సీ పదవికి రాజీనామా చేశాడు. శుక్రవారం (ఫిబ్రవరి 28) బట్లర్ తన కెప్టెన్సీ నుంచి తప్పుకుంటున్నాడని అధికారికంగా ప్రకటించాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో వరుసగా పరాజయాలే ఇందుకు కారణమని తెలుస్తుంది. బట్లర్ టీ20, వన్డేల నుంచి నుంచి తప్పుకోవడంతో అతని స్థానంలో హ్యారీ బ్రూక్ ను టీ20 కెప్టెన్ గా ప్రకటించనున్నారు. ఇక వన్డేల్లో బెన్ స్టోక్స్ కు ఆ బాధ్యతలు అప్పజెప్పే అవకాశమున్నట్టు తెలుస్తుంది. స్టోక్స్ వన్డేల నుంచి రిటైర్మెంట్ ప్రకటించినా.. అతన్ని జట్టులోకి తీసుకురావాలను ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు భావిస్తోందట.

ప్రస్తుతం ఇంగ్లాండ్ టెస్ట్ జట్టుకు కెప్టెన్సీ చేస్తున్న స్టోక్స్.. కోచ్ బ్రెండన్ మెకల్లమ్ కోరిక మేరకు ఇంగ్లాండ్ తరపున వన్డే క్రికెట్ ఆడటానికి స్టోక్స్ అంగీకరించినట్టు తెలుస్తుంది. స్టోక్స్ కు వన్డే కెప్టెన్సీ అప్పగించి బ్రూక్ కు వైస్ కెప్టెన్సీ అందించాలని ఈసీబీ భావిస్తున్నారు సమాచారం. ఒకవేళ %జుజదీ% స్టోక్స్‌ను తిరిగి జట్టులోకి తీసుకోకూడదని నిర్ణయించుకుంటే, వన్డే జట్టుకు కూడా బ్రూక్ నాయకత్వం వహించే అవకాశం ఉంది.

# ఒకే జట్టుకు ఆడుతూ 200 వికెట్లు.. కేకేఆర్ మిస్టరీ స్పిన్నర్ అరుదైన ఘనత!



**హైదరాబాద్ పెన్ పవర్:** కోల్‌కతా నైట్‌రైడర్స్ తరపున వెస్టిండీస్ మిస్టరీ స్పిన్నర్ సునీల్ నరైన్ బంధం విడదీయలేనిది. 14 సీజన్ లుగా కేకేఆర్ జట్టు తరపున ఆడుతూ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తూ వచ్చాడు. జట్టులో ఎవరు వచ్చి వెళ్లినా ఈ విండీస్ మిస్టరీ స్పిన్నర్ మాత్రం కామన్ గా ఉంటాడు. ప్రస్తుతం ఐపీఎల్ లో కోల్‌కతా తరపున తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్న నరైన్.. ఐపీఎల్ చరిత్రలో ఒక ఆల్ టైమ్ రికార్డ్ తన ఖాతాలో వేసుకున్నాడు. ఈడెన్ గార్డెన్ వేదికగా గురువారం (ఏప్రిల్ 3) సన్ రైజర్స్ హైదరాబాద్ తో జరిగిన మ్యాచ్ లో కామిందు మెండీస్ వికెట్ తీసుకోవడం ద్వారా ఈ విండీస్ స్పిన్నర్ కోల్‌కతా నైట్‌రైడర్స్ తరపున 200 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. మెండీస్ వికెట్ తో ఐపీఎల్ లో ఒకే జట్టుకు ఆడుతూ 200 వికెట్లు తీసుకున్న బౌలర్ గా నరైన్ తొలి బౌలర్ గా చరిత్ర సృష్టించాడు. ముంబై ఇండియన్స్ తరపున లసిత్ మలింగ 195 వికెట్లతో ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. ఐపీఎల్ లో నరైన్ మొత్తం 182 వికెట్లు పడగొట్టాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో కోల్‌కతా నైట్‌రైడర్స్ తరపున ఆడుతూ 18 వికెట్లు తీసుకున్నాడు. 2012 ఐపీఎల్‌లో కేకేఆర్ తొలిసారి టైటిల్ గెలుచుకున్నప్పుడు నరైన్ 24 వికెట్లు పడగొట్టాడు. 2014లో కేకేఆర్ రెండవ ట్రోఫీ సాధించినప్పుడు 21 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఇక గత సీజన్ లో కోల్ కతా విజేతగా నిలిచినప్పుడు 17 వికెట్లు పడగొట్టాడు. ప్రపంచ క్రికెట్ లో ఓవరాల్ గా ఈ రికార్డ్ సమిత్ పటేల్ పేరిట ఉంది. ఈ ఇంగ్లాండ్ స్పిన్నర్ నాటింగ్‌హామ్‌షైర్ తరపున 208 వికెట్లు తీసి టాప్ లో ఉన్నాడు. నరైన్ ఈ ఐపీఎల్ ముగిసేసరికి సమితి పటేల్ రికార్డ్ బ్రేక్ చేయడం ఖాయంగా కనిపిస్తుంది. కోల్‌కతా నైట్‌రైడర్స్ ఈ సీజన్ లో కనీసం 10 మ్యాచ్ లు ఆడుతుంది. ఈ 10 మ్యాచ్ ల్లో 9 వికెట్లు పడగొడితే ఒకే జట్టు తరపున టీ20 క్రికెట్ లో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్ గా చరిత్ర సృష్టిస్తాడు. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ సీజన్ లో నరైన్ ఇప్పటివరకు 3 మ్యాచ్ లు ఆడి 2 వికెట్లు తీసుకున్నాడు.

# సమస్య ఏదైనా తగ్గేదేలే అంటున్న హీరోయిన్లు



షీ అవార్డ్‌లో వరలక్ష్మి శరత్‌కుమార్ తెల్లటి డ్రెస్‌లో గ్లామరస్ లుక్‌లో నెయిల్స్



ఎలాంటి సమస్యనై నా, ఎన్ని ఇబ్బందులనైనా ధైర్యం, సంకల్పంతో ఎదుర్కోవచ్చని చాటి చెప్తున్నారు సౌత్ హీరోయిన్లు. కేవలం ఆన్ స్క్రీన్ పైనే కాదు, ఆఫ్ స్క్రీన్ లో కూడా తాము స్ట్రాంగే అని నిరూపిస్తున్నారు మన హీరోయిన్లు. వారిలో నభా నటేష్, రకుల్ ప్రీత్ సింగ్, సమంత, రష్మిక ఉన్నారు.ఒక ఆరు నెలల ముందు జిమ్ లో 80 కేజీలు బరువు లిఫ్ట్ చేస్తున్నప్పుడు అనుకోకుండా గాయపడింది రకుల్ ప్రీత్ సింగ్. చిన్న గాయమే కదా తగ్గిపోతుందనుకుని ముందు దాన్ని అశ్రద్ధ చేసిందట రకుల్. కానీ ఉండేకొద్దీ ఆ ప్రాబ్లమ్ చాలా పెద్దదైందని, దాని వల్ల ట్రీట్‌మెంట్ తీసుకోవాల్సి వచ్చిందని, ఆరు నెలలుగా ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్నప్పటికీ ఇంకా పూర్తిగా కోలుకోలేదని చెప్తోంది. అయితే దాని తీవ్రత గతంలో కంటే ఇప్పుడు కాస్త తగ్గిందని, మెల్లిగా ఇప్పుడు తన పనులు తాను చేసుకోగలుగుతున్నానని, అన్నీ సిట్యుయేషన్స్ మనకు అనుకూలంగానే ఉండవని, కొన్నిసార్లు మన మైండ్, బాడీ మనకు ఏవో చెప్పడానికి ట్రై చేస్తాయని వాటిని వింటూ ఆ దారిలో నడవాలని ఏదీ అతిగా చేయకూడదని, అప్పుడే మంచి ఆరోగ్యం దక్కుతుందని రకుల్ ప్రీత్ సింగ్ తెలిపింది.నన్ను దోచుకుందువటే సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన నభా నటేష్ కొన్నాళ్ల కిందట యాక్సిడెంట్ కు గురై తీవ్రంగా గాయపడింది. దీంతో సినిమాలకు దూరమవాల్సి వచ్చింది నభా. ఇప్పుడు ఆ గాయం నుంచి కోలుకున్న నభా, మళ్లీ వరుస సినిమాలతో అలరించడానికి రెడీ అవుతోంది. రెస్ట్ తీసుకున్న టైమ్ లో సమయం విలువ తెలిసిందని, ఆ టైమ్ లో ఎన్నో విషయాలు నేర్చుకున్నానని నభా తెలిపింది.

ఇక సమంత మయోసైటిస్ సమస్యతో ఎంత ఇబ్బంది పడిందో అందరికీ తెలుసు. ఆ వ్యాధికి ట్రీట్‌మెంట్ తీసుకోవడానికే సమంత సినిమాల నుంచి గ్యాప్ కూడా తీసుకుంది. సిటాడెల్ సెట్స్ లో ఆ వ్యాధి వల్ల ఎన్నోసార్లు స్పృహ తప్పి పడిపోయిందట సమంత. ఎలాగైనా ఆ ప్రాజెక్టు పూర్తైతే చాలని ఎన్నో సార్లు అనుకున్నానని చెప్తున్న సమంత ఇప్పుడు ఆ సమస్య నుంచి పూర్తిగా కోలుకుని వరుస ప్రాజెక్టులతో బిజీ అవుతూ నిర్మాతగా కూడా కొత్త వ్యాపారాన్ని మొదలుపెట్టి సత్తా చాటాలని చూస్తుంది.

వీరంతా ఒకెత్తయితే రష్మిక మరింత స్పెషల్. కాలికి గాయమైనా కట్టు కట్టుకుని, నడవలేకపోయినా తన పని తాను చేసుకుంటూ వెళు ్లంది. నడవలేని సిట్యుయేషన్ లో ఉన్నా వీల్ ఛైర్ లో ఉండి కూడా సినిమా ప్రమోషన్స్ కు హాజరై అందరినీ ఆశ్చర్యపరించి. ఆ కాలి గాయం మరో 9 నెలల పాటూ అంతే ఉంటుందని, అందుకే అది తగ్గేవరకు వెయిట్ చేయకుండా కమిట్ అయిన వర్క్ ను పూర్తి చేస్తున్నానని రష్మిక అంటోంది. కాలు బాలేకపోయినా రష్మిక ప్రమోషన్స్ లో పాల్గొంటున్న తీరు అందరినీ ఇన్‌స్పైర్ చేస్తుందని రీసెంట్ గా సల్మాన్ ఖాన్ కూడా ఆమెను పొగిడిన సంగతి తెలిసిందే.



సొగసైన తెల్లని దుస్తులలో సంచనా నటరాజన్ గ్రేస్‌ఫుల్ లుక్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com